Satya Yamini won the best female singer award from IIFA (International Indian Film Awards) and SIIMA (South Indian International Movie Awards for the song 'Mamathala Thalli' of the magnum opus movie 'Bahubali.'

European Union European Social Fund | London Borough of Hounslow | TECHMIX YOUR DIGITAL FUTURE | LONDON COUNCILS

# Hounslow Tech Careers Camp

**Are you interested in working in Technology, Digital Media or Creative industries.**




- ☑ ICT for Employment.
- ☑ English & Math Course.
- ☑ Jobsearch Strategies.
- ☑ Employment Skills.
- ☑ Work Placement / Volunteering.
- ☑ Careers Camp.

We can offer you **FREE** course to support you into a Technical, Digital Media or Creative Career. We will place you in front of employers and give you the chance to showcase the skills that you already have and will develop.

## If you are unemployed and aged over 25, please speak to Sam at:


**New London Educational Trust**

Phone 020 8570 7766 or Email to sam.mcdade@nletrust.org.

You can also ask at reception in our office at

Sceptre House, 75-81 Staines Road, Hounslow Middlesex, TW3 3HW

# తాల్ సర్వసభ్య సమావేశము AGM - 2018

















2-3 Central Parade
Ley Street
Ilford
IG2 7DE

**Sathyam**
SUPERMARKET

020 8518 3355

Fresh Vegetables, Fruits
Asian Groceries - all brands
Butchery, Fresh Fish

Special Discount for TAL members

*Please collect coupons from TAL
*conditions apply

Free Marked Customer Parking
Bays at rear

**Josh**
**Properties**

020 8518 0444
5 Central Parade, Ley street,
Ilford IG2 7DE

Total Property Management
Residential Lettings
Residential Sales
Mortgages & Protection

## తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2018




















## తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2018

















# తాల్ ఉగాది వేడుకలు — TAL Ugadi Celebrations - 2018




















HALAL MONITORING COMMITTEE - UK
HMC
Paradise
BIRYANI POINTE
Indian Cuisine
07894205677
07448077767
We Undertake Catering Services
for all Functions & Events
deliveroo
301 Highstreet North, Eastham, E12 6SL


అచ్చ తెలుగు బ్రాహ్మణ భోజనం, ఫలహారాలు, పిండివంటలకు
లండన్ చిరునామా
స్వగృహ ఫుడ్స్ యూ. కే.
పూజలు మొదలయిన అన్ని శుభకార్యాలకు సంప్రదించండి
Mob: 07795498862

# TAL Diwali Celebrations at Trafalgar Square - 2018



# తాల్ బాలల దినోత్సవం TAL Children's Day - 2018























# తాల్ బాలల దినోత్సవం — TAL Children's Day - 2018






















सिंडिकेटबैंक
SyndicateBank
विश्वसनीय. मैत्रीपूर्ण
Faithful. Friendly
भारत सरकार का उपक्रम A Govt. of India Undertaking
వికారి నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
From: Ashok Reddy N, Chief Executive,
Syndicate Bank. London Branch


www.sdrglass.com
www.sdrglass.com
SDR Glass Limited provides custom-made glass splashbacks, mirror splashbacks and glass balustrades with fitting service.
We provide a wide variety of colour options, UV printed glass and special effects. Call us on 07702268323 for a free quotation.
Visit our website www.sdrlgass.com
SDR GLASS LIMITED
www.sdrglass.com

# తాల్ క్రిస్మస్ వేడుకలు TAL Christmas Celebrations - 2018


















# తాల్ సంక్రాంతి సంబరాలు - 2019



















# తాల్ సంక్రాంతి సంబరాలు - 2019












Decor by Roopa Tedla
Event Planner & Decorator
07894710459
roopatedla@gmail.com


PLATINUM
LOUNGE
Tel/Mob:
0208 111 1119
0743 255 4424
0798 459 7709
463 Aldborough Road South,
Ilford, London, IG3 8JW
Email:
info@platinumloungeuk.com
Website:
www.platinumloungeuk.com
Find us on:
facebook

# తాల్ సాంస్కృతిక కేంద్రం

















# TAL Volleyball Tournament - 2019





















# TAL Volleyball Tournament - 2019



















SARAVANAA BHAVAN
(INDIAN VEGETARIAN RESTAURANT)
Ilford
dosa
flavours
served
East Ham
115 - 127 Cranbrook Road, Ilford IG1 4PU
Tel: 0208 911 8718
300, High Street North, East Ham E12 6SA
Tel: 0208 552 4677
Harrow - 403 Alexandra Avenue, Rayners Lane, Harrow - HA2 9SG. Tel: 0208 869 9966
Wembley - 22& 22A, Ealing Road, Wembley, Middlesex -HA0 4TL. Tel: 0208 900 8526
Southall - 97 South Road, Southall, Middlesex UB1 1SQ. Tel: 0208 843 0088
Tooting - 254 Upper Tooting Road, Tooting Broadway, London - SW17 0DN. Tel: 0208 355 3555
the taste of south india...
Indian Vegetarian Restaurant
a synergy of taste and quality across the globe ... every hour ... every day ...
Website: www.saravanabhavan.co.uk
Email: hsblondon@saravanabhavan.co.uk
Website: www.saravanabhavan.com
INDIA | U.A.E | U.S.A | U.K | CANADA | FRANCE | MALAYSIA | SINGAPORE | BAHRAIN | OMAN | QATAR | KUWAIT | GERMANY




CalSan Builders
We make things possible
07904661598
CalSan Builders
INSPIRATIONS BUILD HIGH LEVELS
At Cal San Builders, we hold ourselves to the highest standards with the services we offer in every aspect of the work we do. Our workforce is highly trained, qualified and experienced to meet all your needs, dedicated to offering diverse and specialized services tailored to our client's unique needs preferences and situation.
www.calsanbuilders.co.uk

# TAL Volleyball Tournament - 2019




















Just Mortgages

**Rahul Menon offers professional, no obligation advice on mortgages and protection.**

Whether you are buying a new property, raising capital or simply looking to remortgage existing borrowing contact Rahul to discuss how he can help make your mortgage work for you.

**Mobile: 07894433425**

Email: rahul.menon@justmortgages.co.uk | Website: www.justmortgages.co.uk

**YOUR HOME MAY BE REPOSSESSED IF YOU DO NOT KEEP UP REPAYMENTS ON YOUR MORTGAGE AND OTHER DEBTS SECURED AGAINST IT.**

Just Mortgages is a trading name of Just Mortgages Direct Ltd, an appointed representative of Openwork Limited, which is authorised and regulated by the Financial Conduct Authority.



PixLLOID

www·pixlloid·com

CINEMATIC VIDEOS
DECORATION
PHOTOGRAPHY
WEDDINGS
EVENTS
PORTFOLIO

pixlloiduk | @pixlloid

0757 22 33 33 0

# TAL Premier League Cricket 2018

## TAL Premier League Cricket 2018

Telugu Association of London (TAL) has successfully conducted its flag ship sporting event the "***TAL Premier League (TPL)***" Cricket Tournament this year. The mega final matches were played on Saturday 18th August 2018 at ***Imperial College London***, ***Heston Sports Ground***, Crane Lodge Road, Cranford, Middlesex, TW5 9PQ. The final match was played between "***Cool Cruisers***" vs "***March Side Kings***" teams and third place match was played between "***Blue Caps***" vs "***United Titans***" teams.

**Championship Winners and other details:-**

| | | |
|---|---|---|
| **TPL 2018 Champions :** | *Captain*: ***Sharath Putta*** | ***Franchise Owner :*** *Suresh Mangalagiri* |
| Runners Up : **March Side Kings** | *Captain:* ***Sunny*** | ***Franchise Owner*** *: Chakri Ediga* |
| 3rd Place : ***United Titans*** | *Captain:* ***Rakesh Patel*** | ***Franchise Owner****: Vijay Bhaskar Pala* |
| Man of the series : **Pavan Kumar CH** | | |
| Best Bowler : **Pavan Kumar CH** | | |
| Best Batsman : **Pavan Kumar CH** | | |

A number of games, fun activities and entertainments were arranged for families and children. Over 400 people including women, children and elderly attended this wonderful event and enjoyed the family fun filled day. The event was started with National Anthems of both **India** and **Britain** and paid homage to all freedom fighters. Local MP Seema Malhotra with her gracious presence gave away awards to the winners.

Speaking at the post match presentation, TAL Sports Trustee Murali Thadiparthi appreciated and thanked TPL Committee Sunil Nagandla, Vamsee Recknor, Shyam Bheemreddy, Sridhar Somisetty and Vamshi Ponnam (logistical support) for their tireless efforts and relentless commitment, saying that it wouldn't have been possible to conduct the TPL – 2018 Championship successfully with such high standards.

Murali Thadiparthi also mentioned that, It's the "6th TAL Premier League T20 Tournament" that TAL has successfully organised. He has mentioned that TAL started organizing T20 cricket from 2008 with just four teams, which has grown over the years and transformed into TAL Premier League in 2012. Murali said that TAL Premier League is the biggest T20 Cricket League that is being organised globally by a community organisation. This year **12 teams** played over **14 weeks** of matches by **240 players** with full of sportsmanship and great quality of the games.

TAL Chairman Sridhar Medichetty also spoke at the ceremony and thanked the TPL Advisors: Ravi Sabba, Sanjay Bhiraju, Sharat Jetty and all the volunteers for their continued support and advises to organise the Championship smoothly. Sridhar Medichetty reminded that TAL was formed in 2005 with a motto "***UNITE CHERISH AND SHARE***" to serve Telugu community in Britain. On this occasion TAL Trustees, Advisors, Founder members and other life members were present in these celebration.

TAL Treasurer/Vice Chairman Sridhar Somisetty and Fund Raising Trustee Srinivas Konreddy praised and thanked all TPL sponsors for their generosity and support of the TPL.

At the beginning of the post-match ceremony on Grand Finale day, TAL Trustees, Executive Members, TPL Committee, and all the 12 cricket team players along with the other members of the Association, paid tribute to our deceased former Prime Minister Sri Atal Bihari Vajpayee by observing one minute silence.

# TAL Premier League 2018



















# TAL Premier League 2018
























# TAL Premier League 2018
























# TAL Premier League 2019 - Kick Off Meeting



















# TAL Badminton Tournament 2019

















Results from tournament are as follows:

| Category | Winners | Runners Up | 2nd Runners Up |
|---|---|---|---|
| MENS DOUBLES | Sriram Chakravarthy & Rakesh Borancha | Razaullah Shaik & Rajendra Babu | Rajesh & Sharma Voleti<br>Vivek & Murali |
| MENS 40+ DOUBLES | Veerendra Ande & Naveen | Rajesh Toleti & Sudhakar Gubbala | Rajesh V & Venu<br>Venu & Srinu |
| WOMENS DOUBLES | Nikitha & Lahari | Harshitha & Sneha | Sarita & Vaishnavi |
| MIXED DOUBLES | Rakesh Borancha & Som | Sarita & Suresh | Rajesh Toleti & Hamsa<br>Praveen & Lahari |
| KIDS UNDER 13'S DOUBLES | Uday Subramanyam & Samhith Madan | Surya Chandakar & Tanish Konda | Shreyas & Shashank<br>Nandu & Likith |

*Painting by*
**Nagajyothi Kurra**





# కొనసాగుతున్న తాల్ సంస్కృతీ, వైభవం

## తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ 2018 విశేషాలు

భారతి కందుకూరి

తెలుగు వారందరికీ వికారినామ ఉగాది శుభాకాంక్షలు. గత నాలుగు సంవత్సరాలుగా తాల్ తెలుగుభాషను, సంస్కృతిని పంచుతూ, పెంచుతూ బ్రిటన్‌లో ఉన్న తెలుగు వారందరితో కలిసి 'Unite, Share and Cherish' అన్న ముఖ్య సిద్ధాంతంతో ముందుకు దూసుకుపోతోంది.



బ్రిటన్‌లో నివసిస్తున్న తెలుగువారందరి జీవన వాహినిలో తాల్ ఒక ముఖ్యభూమికను పోషిస్తోంది అనడం అతిశయోక్తి కాదేమో! తాల్ 2017 సంవత్సరంలో అనేక సాంస్కృతిక కార్య కలాపాలు ఘనంగా జరుపుకుంది.

ఏప్రిల్ 7వ తేదీన నక్షత్ర టౌన్‌హాల్‌లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ నిర్వహించిన విళంబి నామ ఉగాది సంబరాలను తిలకించడానికి బ్రిటన్‌లో నివసిస్తున్న ఎనిమిది వందల మందికి పైగా తెలుగువారు బంధుమిత్రుల సమేతంగా విచ్చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న సినీ గాయకులు అనుదీప్ సాహితీ తమ సినీ సంగీతంతో





ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. తేజస్వినీ, మనోజ్ఞ ముఖ్య అతిథిగా విచ్చేసి తన భరతనాట్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. అవినాష్, రాకెట్ రాఘవ (జబర్దస్త్) తమదైన శైలిలో హాస్య ప్రదర్శన గావించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. తాల్ యూత్ డాన్స్, జుగల్‌బంది క్లాసికల్ డాన్స్, యక్షగానం, తెలుగు జంటల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. తాల్ జీవిత సాఫల్య పురస్కారం డా॥ వ్యాకరణం అచ్యుత రామారావుగారికి ఇచ్చి సత్కరించారు.



### దివాలి ఇన్ లండన్ (DIL)

అక్టోబర్ 28వ తేదీన లండన్ నగరంలో ట్రఫిల్గర్ స్క్వేర్‌లో మేయర్ ఆఫ్ లండన్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మకమైన దీపావళి సంబరాలలో తాల్ యువత భరద్వాజ్ చాడ, పల్లవి బొప్పన వ్యాఖ్యాతలుగా వ్యవహరించి, అందరి మెప్పును పొందారు. ముప్పై




వేలమందికి పైగా లండన్ నగరవాసులు ఈ ప్రదర్శనను తిలకించారు.

## తాల్ యువతీ మరియు బాలల దినోత్సవము

నవంబర్ 24న విహెచ్‌పి హిందూ సెంటర్ 2 ఫోర్డ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సుమారు మూడువందల మంది హాజరయ్యారు.




తాల్ సాంస్కృతిక కేంద్రము పిల్లలు కర్ణాటక వోకల్, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సుమారు మూడు వందల మంది హాజరైన ఈ కార్యక్రమము జయప్రదంగా ముగిసింది. రెడ్ బ్రిడ్జి మేడం మేయర్ డెబ్బీ కౌర్ పిల్లలని అభినందించారు. తాల్ బృందం తెలుగు సంస్కృతిని ముందు తరాలకు అందించడానికి కృషి చేస్తోంది.

## క్రిస్మస్ సంబరాలు



క్రిస్మస్ సంబరాలు పిలిగ్రిమ్స్ చర్చిలో డిసెంబర్ 8న ఘనంగా జరిగాయి. సుమారు మూడువందల మంది హాజరైన ఈ కార్యక్రమంలో లండన్ తూర్పున ఉన్న అనేక తెలుగు చర్చిలు పాల్గొన్నాయి. పిల్లలు ప్రదర్శించిన కేరల్స్ మరియు జీసస్ పుట్టక పై నృత్యనాటికను ప్రేక్షకులు మంత్రముగ్ధులై తిలకించారు. తూర్పు లండన్ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ స్టీవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

## సంక్రాంతి సంబరాలు

జనవరి 19న వెస్ట్ లండన్‌లో క్రాన్‌షర్డ్ కమ్యూనిటీ కాలేజీ ఆడిటోరియంలో తాల్ సంక్రాంతి సంబరాలు జరుపుకున్నాము. సుమారు మూడువందల మంది హాజరైన ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు, వంటల పోటీలలో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతికి సంప్రదాయమైన బొమ్మల కొలువు, చిన్న పిల్లలందరికీ భోగిపళ్లు మరియు గొబ్బెమ్మలు వంటి ఆచార వ్యవహారాలను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో తాల్ ఈ కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సంవత్సరము చిన్నారులను ప్రోత్సహించే దిశగా గాలిపటాల తయారీ పోటీని నిర్వహించి, విజేతల ప్రకటించాము.






జనవరి 21న ఈస్ట్ లండన్‌లో సంక్రాంతి సంబరాలను మరి ఒకసారి నిర్వహించి, అక్కడ ఉన్న తెలుగువారు పాల్గొనే అవకాశం కల్పించింది. ఆ సందర్భంగా జంటల డాన్స్ పోటీలు, అంత్యాక్షరీలలో అందరూ పాల్గొనటం వల్ల సంక్రాంతి ఉత్సవాలు ఎంతో వైభవంగా మరియు సరదాగా సాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశం మహిళలు తమ ఇంటిలో తయారు చేసిన రుచికరమైన వంటలలో అందరికీ విందు భోజనం అందించారు.

# Proud Sponsors of TAL in 2018-19

























**Srinivas Reddy K**

**Trustee - Fundraising**

We would like to thank you all our sponsors who supported TAL activities in the year 2018. We also would like to thank every individual team member or volunteer who supported TAL directly or indirectly. If you would like to donate, or sponsor in part or full for any of our activities across the year, please contact us at accounts@taluk.org



**Sridhar Somisetty**

**Treasurer**

# మాటల కుబేరుడు గొల్లపూడి

డా॥ వ్యాకరణం అచ్యుత రామారావు
MBBS, DPM (London), MRCP Sych (UK), FRCP Sych (UK), FIMSA (Delhi), Consultant Psychiatrist & Medical Director (Retired)



తెలుగువారికి తన సినిమా మాటల రచనల ద్వారా ఆత్మీయు లైన శ్రీ గొల్లపూడి మారుతీరావు గారి 80 సంవత్సరాలు నిండు తున్నాయన్న సంగతి చాలామంది సాహితీప్రియులకు తెలిసే వుంటుందని అనుకుంటాను.

పంధొమ్మిది వందల అరవై దశకంలో నేను విశాఖపట్టణం ఆంధ్రా మెడికల్ కాలేజిలో చదువుకుంటున్నప్పుడు పుస్తకాల ద్వారా పరోక్షంగా పరిచయమైన గొల్లపూడి మారుతీరావుగారు మరో నలభై ఏళ్లు గడిచాక నాకు అత్యంత సన్నిహితులైన మిత్రులు గా మారతారని ఏనాడూ ఊహించలేదు.

గొల్లపూడి వారి గురించి కాలేజి రోజుల్లో నాకు ప్రత్యేక అభిమానం కలగడానికి అసలు సిసలైన కారణం నా అత్మీయ మిత్రుడు, సహాధ్యాయి అయిన స్వర్గీయ డాక్టర్ గొల్లపూడి విశ్వనాధ శాస్త్రి. అతను మారుతీరావుగారి పినతండ్రిగారి కుమారుడు. ఆ రోజుల్లో, మారుతీరావుగారు వ్రాసిన కథో, మరొకటో ఏదో పత్రికలో పడగానే, విశ్వం ఆ పత్రికని నా దగ్గరకు తీసుకురావడం, మేమిద్దరమూ చదివి, ఆయన సృష్టించిన పాత్రల విశిష్టతనీ, ఎన్నుకొన్న సన్నివేశాలనీ, ఆ రచన ద్వారా ఆయన అందిస్తున్న సందేశం, లేకపోతే ఆయన తలబెట్టిన విమర్శనాత్మక కోణం గురించి గంటల బాటు చర్చించుకుంటూ సరదాగా మాట్లాడుకోవడం ఒక ఆనవాయితీగా వుండేది.

ఎంబిబిఎస్ మూడో సంవత్సరం నిండేసరికి క్రమేణా మా సాహిత్యచర్చలకి సమయం దొరకడం తగ్గిపోయింది. ఆ తరువాత మరికొన్నాళ్లకి పట్టాలు చేతికి వచ్చి, డాక్టర్లుగా కొత్త ప్రపంచంలో నిలదొక్కుకునే ప్రయత్నాలలో మునిగిపోయి, సాహితీపరమైన విషయాల గురించి ఆలోచించడానికి కూడా సమయం దొరకని పరిస్థితికి చేరుకున్నాము. నాతోబాటే ఇంగ్లండు వచ్చిన విశ్వం నలభై అయిదేళ్లయినా నిండకుండానే పరలోకాలకి ప్రయాణం కట్టి కనుమరుగై పోయాడు.

తెలుగుభాష మీదా, తెలుగు సాహిత్యం మీదా మమకారం, విడలేని అభిమానంతో ఇంగ్లండులో స్థిరపడిన కొంతమంది డాక్టర్ల మందరం కలిసి మాకోసమని ఏఎమ్‌జీఆర్ అనే సంఘం ఏర్పాటు చేసుకుని, ప్రతి సంవత్సరం ఒక సమావేశాన్ని నడిపిస్తూ, కళాకారు లనీ, రచయతలనీ పిలిచి సన్మానించడం మొదలుపెట్టాము.

2000 వ సంవత్సరంలో జరుగుతున్న మా వార్షిక సమ్మేళ నానికి ఎన్నాళ్లనుండో ఎదురుచూసిన అవకాశం చేతికందింది. మారుతీరావుగారిని ఇంగ్లండు పిలిచి, రెండు రోజులు జరిగే మా సమ్మేళనంలో వారిని సతీసమేతంగా సత్కరించాము. ఆ సంద ర్భంలో, నా కోరికను మన్నించి మారుతీరావుగారు తను రచించిన 'మనిషి గోతిలో పడ్డాడు' నాటికను తీసుకురావడమే కాకుండా, మాతో కలిసి తను గూడా అందులో తాగుబోతుగా నటించి అందరినీ ఆనందపరిచారు. ఆయనతో రెండు రోజులూ ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొని మా



సభ్యులందరూ చాలా సంతోషించారు. ఆ తరువాత ఆయన్ని మళ్లీ మరొక్కసారి మా 2016 సమ్మేళనా నికి పిలిపించుకుని సన్మానించగలిగాము. మారుతీరావుగారు తన అనర్గళమైన ఉ పన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు.

గత అరవై ఏళ్లుగా గొల్లపూడివారు రచయితగా, నాటక కర్తగా, రంగస్థల నటుడిగా, ఆకాశవాణి సంపాదకుడిగా, విలక్షణమైన వెండితెర నటుడిగా, ప్రపంచవ్యాప్తంగా విస్తరిల్లిన తెలుగు ప్రజల మెప్పులనందుకుంటూ రాణిస్తున్నారు. దాదాపు రెండు వందల నలభై సినిమాలలో నటించి వైవిధ్యమైన పాత్రలను పోషించిన మారుతీరావుగారి నటనాప్రతిభ అమోఘం, పరిపక్వమైన నటనాకౌశలానికి నిజమైన నిదర్శనం. 'క్యారెక్టర్ యాక్టర్' అనే మాటలకి అసలైన అర్ధం ఆయన చూపించే హావభావాల ఒరవడి అని నా అభిప్రాయం.

మారుతీరావుగారు మొదట రచయిత, తరువాత నటుడు. ఆయన వ్రాసిన కథలూ, నాటకాలూ, నాటికలూ ఇప్పటికీ లింగ బేధం, వయోబేధం అనే విచక్షణ చూపకుండా, అన్ని వయసుల వారినీ మనోరంజకంగా ఉర్రూతలూగిస్తాయి అన్నమాట అతిశ యోక్తి కాదు,

'గొల్లపూడి జీవన కాలమ్' అనే శీర్షికతో వారు వారం వారం సాక్షి పత్రికలో వ్రాసే వ్యాఖ్యానాలని లక్షలాదిమంది పాఠకులు ఆశక్తితో చదువుతున్నారంటే, వారికీ తెలుగు ప్రజలకీ మధ్య పెన వేసుకుపోయిన సాహితీబంధం ఎంత గట్టిదో మనందరకీ అర్థమవు తుంది.

మారుతీరావుగారు మన తెలుగు రాష్ట్రాలలో పేరెన్నిక గల రచనా కళాకారులందరికన్నా మిన్నగా, ముందు వరసలో ప్రత్యేక స్థానంలో నిలదొక్కుకుని నిలబడగలిగిన ధన్యజీవి. ఆయన విజయాలకి ముఖ్య కారణాలు రెండు: ఆయనకున్న నిశితమైన సామాజికపరమైన పరిశీలనా దృష్టి; ఏ విషయాన్ని అయినా తనదైన శైలిలో అందరికీ అర్థమయ్యేలా చెప్పగలిగే గొప్పదనం.

వారీ విధంగా విజయ సోపానాలు ఎక్కుతూ, ఉన్నత శిఖరాలు చేరుకోడానికి మరికొన్ని కారణాలు కూడా వున్నాయి. అవి ఏమిటంటే ఎంతో శ్రమా, పరిశ్రమా చేయగలిగే మేధోశక్తీ, యువకులు గూడా పోటీపడలేని ఉత్సాహం, తన మస్తిష్కంలో వచ్చిన ఆలోచనాభిప్రాయాలని నలుగురితో పంచుకోవాలనే తపన. ఇటువంటి దేవుడిచ్చిన వరాల మూటలే ఆయనకున్న ధన ధాన్యాల మూటలు. ఆయనకు పుట్టుకతో వచ్చిన చమత్కార ధనం వాటికి తోడై, ఆయన మాటల కుబేరుడుగా తెలుగుజాతికి చేరువయ్యారు.

ఎనభై వసంతాలు పూర్తి చేసుకున్న గొల్లపూడి మారుతీరావు గారికి నేనందిస్తున్న హార్దిక శుభాకాంక్షలకి తోడుగా, 'శతమానం భవతి' అంటూ నాకు తోడుగా 'తాల్' సభ్యులందరూ గొంతు కలిపి ఈ సాహితీ మూర్తిని అభినందిస్తారని నా ఆశంస. ❃

# Forgotten Empire, Unforgettable Relics

*Dr. Bapuji Rao Velagapudi*



"If dreams were made out of stone it would be Hampi" but in reality every stone in that 26 sq.km area, every pillar and the breeze that comes from the river Thungabadra speaks history, culture, dynamism of a dynasty and in fact speaks for the pride of an empire. Telugu speaking people have a share in it as the recent history indicates that the original founders of the Vijayanagara Empire, the chieftains from Anegundi were of Telugu origins. These people and the empire in fact stretched across the current modern states of Andhra, Karnataka and Maharashtra. The rulers from the 14th to the 16th century even spread themselves up to the modern states of Orissa and Tamil Nadu. It was a freedom movement of those centuries. In the Deccan the people never accepted Muslim rule and the liberation movement dates back to 1329 when Muhammad-Bin-Tughlak left to the North. Hence before the seat of empire was laid in 1336 by the two brothers Harihara and Bukka under the blessings of Saint Vidyaranya, the seeds of a future dynasty and a glorious rule, the whole world would envy, were sown.

For me it was a fulfilment of a dream. We read about Vijayanagara at school. My earliest recall was when I was ten I was part of a "squad" (at that time each class' pupils were divided into a certain number of squads each consisting of 10-12 pupils with a leader and each squad would hang a poster with a logo) titled Krishna Devaraya. It would be intellectual snobbery if I were not to accept the role of films and dramas in rekindling my generation's fondness of this empire. B.N. Reddy's Malleeswari was definitely one of them. Andhrabhoja song in the film Manchi Manasulu captured our imagination and it beautifully summarised the glory, prosperity, richness and fall of the empire in a few minutes. Of course the picturisation too was spellbinding. Hampi and the surroundings received the recognition it deserved when it was declared a World Heritage Site.

My journey started in Manipal which is a seat of modern day medical education of international standards. Apart from the hospital, it now has its own university. The buildings and facilities for medical education are state of the art. The library, anatomy theatre, the students' facilities, the university campus are of an extremely high standard. It is not surprising that Manipal has links with various countries across the world for joint medical admission and educational programs. For example in one scheme Malaysian students spent the first three years in Manipal and return to their country to complete their graduation. After attending an international conference by International Medical Sciences Academy at Valley View Hotel opposite Kasturba Medical College Hospital I could not resist travel to the Empire related sites.

The first port of call was Shringeri founded by Aadi Sankaracharya on the banks of the river Thungabhadra where in fact Saint Vidyaranya held high office for a few years. The history tells it was there that Harihara and Bukka met the saint during one Vijayothsva festival. Shringeri Pitham was spread over a large area even though current day pilgrims and travellers focus on Sarada Mata Temple, the riverside and the forest around where Sankara meditated. Contrary to one's expectation there is no Samadhi as when Sankara left this world his body and soul joined the divine forces. But the whole place is serene, peaceful and contemplative in spite of nearby busy modern townships. It could be a place which inspires devotees whatever maybe their aspirations, Mukthi or Sakthi – sakthi to create an empire. My journey took me to nearby Jain temple with the third largest statue of Gomateswara, Dharmastali (it has an exciting collection of twelfth century wooden chariots, some belonging to Hoyasala period.)

After an overnight stay in Manipal I started my taxi journey to Hampi. It was against all well meaning advice not to do so because of shortage of time and extremely bad system of roads, not really fit for a hurried motor car.Due to some reasons Karnataka Govt did not have a good track of road maintenance apart from near metropolis. Rapid road erosion due to heavy rains in the mountainous area is one of the causes. It is not my prejudiced view as the local news papers are full of pictures of neglected state of road surfaces. In fact the same is true of the road from Mangalore air port to Manipal ! Overnight stay at Sai international Hotel in Davanagiri which has a good quality restaurants, Sarees shops & shopping areas.Via Hospet we enter the glorious Hampi with its epic proportions. Hampi is the main hub of the ruins but the whole city (which due to some reason nobody calls it as Vijaya Nagara, as the European chroniclers described it) scattered around more than 26 sq.km area consisting of several villages.These aspects are well narrated by the scholarly journalist Thirumala Ramachandra in his book "From Hampi to Harappa." Kamalapuram is prominent among them where the ruins start in a commanding way.

"A Forgotten Empire" by Robert Sewell, presented to me by an artist friend from Vijayawada (he did some art work for our magazines), is an inspiring book. It provides the evidence with copies of original documents by Nuniz& Paes about the year 1520 AD." These documents possess... unique vale… it gives us a vivid and graphic account of his personal experiencesat the great Hindu capital at the period of its highest grandeur and magnificence." Nuniz's account gives us the definite account of fall of first dynasty (sangama) & the establishment of Narasimha, the second dynasty to which Krishna Devaraya belongs to. Portugese traveller Domingo Paes personally met Krishna Deva Raya on several occasions and gave a personal narrative,it is that authentic.

One thing about Hampi Vijayanagara is that reading history & local geography helps to enjoy the visit



followed by another reading of the site descriptions after returning from your travels. In fact every aspect of Hampi Vijayanagara sojourn, visit, study, reviews & visual documentaries are immensely enjoyable.

The Hampi complex is conveniently divided into Sacred centre, Royal centre & Riverside ruins. I will pickup magnificient locations from each segment with some illustrations.



***Sacred Center;***
***Virupaksha Temple***

As happens mythological connections exist as the surrounding area is linked with Kishkinda of Vanara community of Ramayana. Robert Sewell mentions that a temple existed as early as AD1100.Some local sites are linked to Sugriva, Hanuman & so on.In an ancient country like India which has been a seat of one of the ancient& prosperous civilisations it is not surprising that often the roots of history become coterminous with mythology & epics.

The appearance of Virupaksha Temple is very imposing with a tall gopuram of Dravidian style. You access it through the famous Hampi Bajar.Just before the entrance into the temple complex we see an unusual three headed Nandi statuein a ruinous form.

Apart from the principal deity of Lord Virupaksha (Lord Shiva) & Consorts Pampa & Bhuvaneswari, historically the most visual image is that of Ranga Mandapa of Krishnadeva Raya fame. (1510AD). The row of pillars with the statues of mythical creatures reflect a form of Vijayanagara art.

Behind the main sanctum at the end of flight of steps we see a dark chamber with pinhole camera effect.The sunrays pass through a slit on the wall(with no lense)forming inverted shadow of the main gopura.

Jackie Chan's film The Myth was shot in the temple complex!

***Monolithic Ganesha Temples***

There was fascination in the Empire to build statues from huge boulders either gods or structures of art forms. There are two such Ganesha temples. One in the picture is called Kadalekalu (as the belly has the shape of Bengal Gram, probably kannada origins) Ganesha. Not for worship at present it is 15ft tall, a mega structure. The hall in front is strategically based at the slopes of Hemakuta hill, giving a good view of various sites. The decorative carvings are said to be of noteworthy quality. Thus every corner of Hampi is significant not to be dismissed easily.

***Riverside Ruins***

If you only have a few hours to look around the sprawling Vittala temple complex is the place to hang around.The deity Vittala, Lord Vishnu, is not in action now with inner sanctum being empty but the surrounding architecture is divine & makes up for it. You could spend hours & hours looking around (in fact this is true of many other sites in Hampi for Vijayanagara fans) time & time again, even go into a state of sublime meditation,every pillar and carving mesmerising the dedicated visitor. The pillared halls,musical pillars, stone chariot and the sculptures are all the highlights.

After going through a massive gopura, at the end of massive platforms ,the stone chariot appears in its majestic form.In fact it was a carved temple chariot meant as a shrine.We won't go into its temple function now.Contrary to what we believe it is not a monolithic (single boulder) chariot.Meticulously carved giant granite blocks are jointed together with mathematical precision that the joints are totally hidden giving the illusion of a single stone.Especially the four giant wheels appear to be carrying the chariot with a motion. The wheels are said to be free to move around the axis. Once it was beautifully painted too,though it is difficult to imagine what the purpose of painting would be for a wonderful stone carving like this.The words, grand, majestic, inspiring, marvel etc. become pale & meaningless when you stand infront of this 15th century chariot; a totally humbling experience.



### *Royal centre*

Lotus Mahal, the appearance being similar to the architecture at Chandragiri near Tirupati, is unique in the sense it was the only non-temple building that was not desecrated by the invaders. The exact function is controversial raising doubts whether it really is Harem; It could have been a socialising area for women or even a meetings place. The archways & the domes are said to resemble a half opened lotus bud, eventhough I myself couldn't visualise this comparison.The nearby elephant stables and the mint indicate probably a place of entertainment too.

The curious mix of Hindu and Islamic styles are said to reflect the secular nature of Vijayanagara empire as also reflected by nearby pure Islamic structures.

There are more than 500 structures to visit in and around Hampi, It would be an astonishing journey into a time capsule.

The visitors are not allowed at present to touch the pillared walls obviously for protection from wear and tear. Vittal temple hall stands in front of the chariot. The hall stands on a platform which has very ornate carvings (see below). The pillars are from a single stone. Outermost being called musical pillars even though they won't emanate any standard notes. Even an unsophisticated visitor would be lost in admiring the refined and beautiful nature of these carved pillars.



# అమ్మ

**సుమలత దేశ్‌పాండే**

మనిషికి తప్ప దేవునికి కూడ లేని వరం అమ్మ
దేవుడు విధించిన కమ్మని బంధం అమ్మ
సృష్టిలో తీయని పదం అమ్మ.
ప్రాణం పోయే స్థితిలో మరొక ప్రాణికి జన్మనిచ్చే దేవత అమ్మ
అమ్మ అనే కమ్మని మాటలోనె వుంది అమృతధార
తన రక్తంతో పోషించి గుండెల మీద జోకొట్టి
ఆ రూపాన్ని జీవితాంతం ప్రేమిస్తుంది
ఎక్కడ కందిపోతుందో అని, తన చల్లని ఒడిలో లాలించి
కంటికి రెప్పలా, తన ప్రాణాకి ప్రాణంగా పెంచుతుంది
ఆ పసిప్రాణాన్ని చీకటిలో వెలుగులా నిలిచి కాపాడుతుంది
బోసి నవ్వులకు జతగా నవ్వుతుంది
కాలం ఆగినా తను ఆగదు, తన కర్తవ్యాన్ని చేయక మానదు
అన్ని బాధలను తనలోనే దాచుకుని పిల్లల విజయాన్ని ఆశిస్తుంది
తన పిల్లలు చల్లగా వుండాలని అన్నివేళలా దీవిస్తుంది
ప్రపంచం ఎంత మారినా ఎప్పటికి మారని అమృతమూర్తి అమ్మ
అమ్మ ప్రేమతో ఎవరినైనా మరిపించగలదు, కాని
అమ్మ ప్రేమను ఎవరూ మరిపించలేరు

# అభినేత్రి కాదు అధినేత్రి

ఓలేటి పార్వతీశం



"నవరస భావ పూర్ణమగు నాటక వేదిక మీద నెల్ల మా
నవులును గజ్జెకట్టి నటనం బొనరించెడు వేషధారులే
యవనిక ముందెకాని తెరకావల వేసము విప్పినంత 'రా
జెవండో? భటుండెవండో?' స్ఫురియింపదు; సర్వము నొక్కరూపమై"

అప్పుడెప్పుడో చాలనాళ్ల క్రితం, జీవితానికి, నాటకానికి ముడివేసి కరుణశ్రీ చెప్పిన పద్యం. కనిపించని దర్శకుడు ఆడించే జీవనాటకంలో మనం కూడా నటులమే అంటున్నాడు. అంతేకాదు అసలు నాటకంలో రాజో, భటుడో, ఏ వేషం వేసినా అది కాస్తా విప్పేస్తే, అందరమూ ఒక్కటే నంటున్నాడు. వేషంలో వున్న తేడా, అది విప్పిన తర్వాత లేదంటున్నాడు. జీవిత సత్యాన్ని ఎంత చక్కగా చెప్పాడో కవి, అంటూ ఆ భావనను సమాదరించింది ఈ లోకం. నలుగురితో పాటు, నేనూ దీనిని అంగీకరిస్తున్నా, ఒక్కరికి మినహాయింపు ఇవ్వాలి కదా! అంటూ, నా మనసు నన్ను వెంటాడుతూ ఉంటుంది. అందుకే, ఆ లోక సత్యాన్ని ఎంతగా అంగీకరిస్తానో, ఈ మినహా యింపు వాదాన్ని అంతే సమర్థిస్తాను.



ఇంతకీ ఎవరికా మినహాయింపు? ఆమె ఒక అభినేత్రి. ఆమె పేరు సావిత్రి. ఎందు కంటే ఆమె వేషంలో ఉన్నా ప్రత్యేకమే. వేషం విప్పేసినా ప్రత్యేకమే. పదిమంది నటుల్లో ఆమెను ఒకరిగా చూడలేను. అలాగే పది మంది వ్యక్తుల్లో ఒకరిగానూ ఆమెను చూడ లేను. సావిత్రి విషయంలో మీకూ ఇటువంటి భావనే ఉంటుందని, నాకెందుకో ఒక బల మైన విశ్వాసం.

చలనచిత్రసీమ అంటే, ఎందరెందరో నటులకు, నటీమణులకు చిరునామా. ఆ ఎందరెందరోలో ఆమె వుంటుంది కనుక,

సావిత్రిని 'ఆమె కూడా నటి' అనాలి మామూలుగా. కానీ 'ఆమె నటి' అని వాక్యాన్ని దిద్ది వ్రాయాల్సిన ఘనత సావిత్రికి మాత్రమే సొంతం. అప్పుడెప్పుడో, ఆమె బ్రతికి ఉన్న రోజుల్లోనే, ఒక సన్మానసభలో, మాటల రచయిత శ్రీ మోదుకూరి జాన్సన్ ప్రసంగిస్తూ ఒక మాటన్నారు. "సావిత్రిలాంటి నటీమణులు, మరో ఇద్దరో ముగ్గురో, ఈ పరిశ్రమలో ఉంటే, మా పొట్టలు కొట్టి వుండేవారు" అని. ఇది వినడానికి విచిత్రంగా తోచినా, అక్కడొక మార్మిక సత్యం దాగి ఉంది. సావిత్రి ఎటువంటి భావాన్నైనా కళ్లలో పలికించగల అసాధారణ నటి. ఆమెకు సంభాషణలతో పనిలేదు. అంచేత అలాంటివాళ్లు మరికొందరు సినిమా పరిశ్రమలో ఉంటే, మాటల రచయితలతో పనేముంటుంది? అంటూ నర్మగర్భంగా చెప్పిన మాట, ఆమె నటకౌశలానికి తరాలు మారినా, కాలం చెల్లని కితాబు.

సాధారణంగా సినిమా ప్రపంచంలో నటిని అందంతో కొలుస్తారు. కానీ, ఒక్క సావిత్రిని మాత్రం అభినయంతో కొలుస్తారు. సినిమా ఏదైనా, పాత్ర ఏదైనా, సావిత్రిలో మార్పేమీ ఉండదు. అన్నింటి సావిత్రి ఒక్కలాగే ఉంటారు. గుండమ్మ కథ అయినా, మిస్సమ్మ అయినా, వరకట్నమైనా, కోడలు దిద్దిన కాపురమైనా, అన్నింటా సావిత్రి ఒక్కలాగే ఉంటుంది. సినిమా కొక్క తీరుగా ఆమె కనిపించదు. చీరకట్టులోగానీ, ముస్తాబులో గానీ పెద్ద మార్పేమీ ఉండదు. అలా అని, ఆమె పాత్రలోకి పరకాయ ప్రవేశమూ చెయ్యదు. సావిత్రి తను తనలాగే ఉంటూ, ఆ పాత్ర స్వభావాన్ని తన పైకి ఆవాహన చేసుకుంటుంది. అంటే ఆయా చిత్రాలలోని ప్రతి పాత్ర సావిత్రి చేతనలతో, మన ముందు కదలాడుతుంది. అందుకే పాత్రను కప్పుకున్న సావిత్రి ఇప్పటికీ మనకి చిరంజీవి. సినిమా చూస్తున్నంతసేపు, సావిత్రి లేదన్న స్పృహ కలగదు. ఆమె బతికే వుందనే భ్రమలోనే మనం సినిమా చూస్తాం. ఇది నటనలో అత్యుత్తమ లక్షణం. అది సావిత్రికి మాత్రమే ప్రత్యేకం. కొంతమంది వ్యక్తుల విషయంలో వాళ్లు ప్రదర్శించే ప్రతిభ ముందు, వారి వ్యక్తిగత జీవితాల్లోని మచ్చలు వెలవెలబోతాయి. మనం వాటి గురించి, అప్పుడూ, అప్పుడూ చెప్పుకోవచ్చునేమోగానీ, అస్సలు వాటిని పట్టించు కోము. శ్రీశ్రీ, సావిత్రిలాంటి వాళ్లు ఈ మాటలకు సాక్షి సంతకాలు.

నటిగా పాత్రల విషయంలో వైవిధ్యమనేది సావిత్రికి రెండో పేరు. మహానటులుగా చెలామణీలో ఉన్న కథానాయకుల ప్రక్కన నాయికగా నటిస్తున్న కాలంలోనే, ఆ నాయకులకు సోదరిగా నటించింది (రక్తసంబంధం - యన్.టి.ఆర్., పరివర్తన - ఏయన్నార్). తిరిగి అదే నాయకులతో కథానాయికగా నటించింది. అంతేనా, చంద్రహారం, వదిన, హిందీ బాలనాగమ్మ వంటి చిత్రాలలో ప్రతినాయిక స్వభావాలున్న పాత్రలలో ఆమె కనిపిస్తుంది. కోడలు వేషం వేసినా, వదిన వేషం కట్టినా, ఆమె కథను తన చుట్టూ తిప్పుతుంది. ఈ ప్రతిభ అనన్య సామాన్యం. సాంఘికం, పౌరాణికం, జానపదం, ఏ తరహా చిత్రమైనా, ఆయా పాత్రల పైన సావిత్రి ప్రకటించిన ముద్ర చాలా ప్రచలితంగా మనకి కనిపి స్తుంది. పద్మావతి, ద్రౌపది, సత్యభామ, శశిరేఖ... ఇలా ప్రతి పాత్ర ఆమె కారణంగా మనల్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ రెండు సినిమాల్ని మీ జ్ఞాపకానికి తెస్తాను. ఒకటి నర్తనశాల, రెండు పాండవ వనవాసం. ఈ రెండూ పౌరాణిక చిత్రాల్లోనూ ఆమె నటించిన పాత్ర ఒక్కటే, ద్రౌపది. అంటే నటనాపరమైన వైవిధ్యానికి ఆస్కారం చాలా తక్కువ. ఇటువంటి సందర్భంలో మరో నటి రాణించడం కష్టం. అందుకే నటీమణులు ఎవ్వరూ, ఒకే పాత్రను రెండవసారి నటించడానికి ఆసక్తి చూపరు. కానీ సావిత్రి ఈ మాటకు మినహాయింపు. ఇక్కడ పాత్ర ఒక్కటే కానీ, సావిత్రిగా అవతరించిన ద్రౌపది మాత్రం మనకి రెండుగా కనిపిస్తుంది. ఒక్కసారి మీ జ్ఞాపకాలను తడిమి చూడండి, నేనన్న మాట మీకు నిజమనిపిస్తుంది. పాండవ వనవాసంలో ద్రౌపది, నర్తనశాలలో ద్రౌపది మనకు వేరువేరుగా కనిపిస్తుంది. ఇదెలా సాధ్యం. పాత్ర ఒక్కటే, పోషిస్తున్న నటి ఒక్కరే మరి. వైవిధ్యం ఎందుకు? ఎలా?



ఏ మనిషికైనా, కాలగమనం



లో అనేక సందర్భాలు ఎదురవుతాయి. ద్రౌపదికీ అంతే. ఆమె జీవనంలోనూ అనేక సందర్భాలున్నాయి. ఇక్కడ ప్రధానమైనవి రెండు. ఒకటి వనవాస కాలం, మరొకటి అజ్ఞాతవాస కాలం. మొదటి సందర్భంలో, చక్రవర్తులుగా సమస్త భోగభాగ్యాలు అనుభవించాల్సిన భర్తలు, వాటన్నిటిని పరిత్యజించి, ధర్మానికి కట్టుబడి, అతిసామాన్యులై జీవిస్తున్న కారణంగా ఆమెలో ఆక్రోశం ఉంటుంది. రెండవ సందర్భంలో, విరాటరాజు కొలువులో, భర్తల సమక్షంలోనే కాలం వెళ్లదీస్తున్నా, వాళ్లే భర్తలని చెప్పుకోలేని దుస్థితి. యోధానుయోధులకు భార్య అయినా, చెప్పుకోలేని పరిస్థితి కనుక ఆమెలో ఉక్రోషం ఉంటుంది. సందర్భానుసారంగా ఒకే ద్రౌపదిలో రెండురకాల స్వభావాలు. ఒకటి ఆక్రోశం, రెండు ఉక్రోషం. ఇప్పుడు మీ జ్ఞాపకాల యవనిక పైన, ఆమెను నిలపండి. సావిత్రిగా అవతరించిన ద్రౌపది ఇప్పుడు మీకు రెండుగా కనిపిస్తుంది. అందుకే ప్రతిభకు అద్దమూ, అర్థమూ రెండూ సావిత్రే.

మరొక విషయం కూడా గుర్తుచేసుకుందాం. నాటకంగా అగ్రేసర స్థానాన్ని సొంతం చేసుకున్నది 'కన్యాశుల్కం.' అది సినిమాగా మలిచినప్పుడు, మధురవాణి పాత్రలో సావిత్రి దర్శనమిచ్చింది. ఈ సినిమా కారణంగా మధురవాణికి చిరంజీవత్వాన్నిచ్చింది సావిత్రి. కథాక్రమంలో మనకి ఒక సన్నివేశం తారసపడుతుంది. మధురవాణి ఇంట్లో రామప్పపంతులు, లుబ్ధావధానులు తటస్థపడే సన్నివేశమది. రామప్పపంతుల్ని ఆటపట్టించడం, లుబ్ధావధానుల్ని అనునయించడం వెంటవెంటనే ప్రదర్శించే సన్నివేశమది. అప్పుడు సావిత్రిగా వున్న మధురవాణిని, ఇప్పుడు మీ స్మృతిపథంలో కాసేపు బలంగా నిలపండి. కన్యాశుల్కం ప్రధానంగా నాటకం, అందునా ప్రదర్శిత నాటకం. రామప్పపంతులుగా ఉన్న సి.యస్.ఆర్, లుబ్ధావధాన్లుగా ఉన్న గోవిందరాజుల సుబ్బారావు రంగస్థలం పైన విశేష ప్రాచుర్యం కలిగిన నటులు. రంగస్థలంతో అంతో ఇంతో పరిచయమున్నా, సావిత్రి మాత్రం ప్రధానంగా చలనచిత్ర నటి.

ఇక్కడ జాగ్రత్తగా గమనించవలసిన విషయముంది. రంగస్థల దిగ్గజాల వంటి నటులు... సినిమాగా మలచబడుతున్న ప్రసిద్ధ నాటకం. ఆ ఇద్దరి మధ్యా సినిమా నటిగా ప్రసిద్ధ అయిన సావిత్రి. ఇదీ దృశ్యం. రామప్పపంతులు చుట్ట వెలిగించుకునేందుకు, అగ్గిపెట్టె అందివ్వడం, క్లేశపడి వచ్చిన లుబ్ధావధాన్లకి, తలకి నూనె వ్రాసి. స్వాంతన కలిగించడం, ఇలాంటివి స్వభావసిద్ధంగా జరిగిపోతూ ఉంటాయి. ఈ సన్నివేశంలోనే, లేఖాముఖంగా ఒకమాట ప్రసక్తమౌతుంది. ఆ మాట లొట్టిపిట్టలు. అది మధురవాణి చెవులకి వింతగా ధ్వనిస్తుంది. అంతే ఆమె పగలబడి నవ్వుతుంది. ఆ నవ్వుతో సన్నివేశం పండి దాని స్థాయి నభో మండలానికి చేరుతుంది. సావిత్రిలోని ఆ మధురవాణి నవ్వును, ఇంకా కొంతకాలం గడిచిపోయినా, ఈ తెలుగుజాతి మరచిపో గలదా! ఆ అభినేత్రి నవ్వుకి కాలం, కొలమానాలు అందివ్వగలదా!

ఒకే గ్రంథం, రెండు అర్థాలను ప్రతిపాదించే ద్వర్థికావ్యంలా, ఒకే మాట, నానార్థాలను ప్రకటించే తెలుగుభాషలా, సావిత్రి జీవితంలో ఒక పాత్ర పోషణ మాత్రం ఆమెను రెండు విరుద్ధమైన వేదికల మీద నిలిపింది. ఆ పాత్ర పేరు అర్ధాంగి. వృత్తిగత జీవితంలో అర్ధాంగి పాత్ర పోషణ, ఆమెకు అర్థగౌరవాన్ని ఆపాదించింది. సమున్నత వేదిక మీద నిలిపి నీరాజనాలు అర్పించింది. కానీ వ్యక్తిగత జీవితంలో అదే అర్ధాంగి పాత్ర పోషణ, ఆమెకు అగ్రిహోత్రంలా పరిణమించింది. ఇదొక విచిత్రమైన పరిస్థితి. వ్యక్తిగత జీవితంలోని అర్ధాంగిని కాసేపు ప్రక్కన పెడితే, వృత్తిగత జీవితంలోని అర్ధాంగిగా సావిత్రి నటన చిరస్మరణీయం. ఈ సినిమాలో పల్లెటూరి పిల్ల పద్మావతి, సావిత్రిగా పరిచయమౌతుంది. పరిచయ సన్నివేశంలోనే, కామందు కొడుకును ప్రతిఘటిస్తుంది. కథాక్రమానికి పద్మావతి అలా బీజావాపనం చేస్తుంది. ఎందుకంటే, ముందు జరగబోయే కథలో మరిదిని ప్రతిఘటించడం, అత్తగారిని ఎదిరించడం ఇవే కీలకం.

ఇలా కీలకాన్ని పట్టుకోవడంలో సావిత్రి మొదటి లెక్కలోనే ఉంటుంది. కథ కొంత ముందుకు సాగాక, ఒక దీర్ఘమైన



సన్నివేశం నడుస్తుంది. పద్మావతిగా సావిత్రి ఒక్కతే. ప్రవేశించే పాత్రలు మూడు. మరిదిగా జగ్గయ్య, భర్తగా అక్కినేని, మామ గారిగా గుమ్మడి. ఒకరి తరువాత ఒకరు ప్రవేశిస్తారు. సన్నివేశం ఒక్కటే, ఆమె ముగ్గురితో మూడు విధాలుగా ప్రవర్తించాలి. మరిదితో ఈసడింపు, భర్తతో అనునయం, మామగారితో వినయం-విధేయత. ఒకే సన్నివేశంలో మూడు భావాలను అలవోకగా పలికించిన నటప్రవీణ. సావిత్రి ఒక అసామాన్య, మందబుద్ధిగా మెలిగే భర్తను మతిమంతునిగా దిద్దితీర్చే పాత్ర అర్థాంగిలోని సావిత్రిది. అనేకసార్లు తన గది తలుపులు మూస్తూ కనబడుతుంది ఆమె ఈ సినిమాలో. అయితే సినిమా అర్థభాగం గడిచాక, ఒక ప్రధానమైన మలుపు తిరిగే సన్నివేశంలో ఆమె తన గది తలుపు తీస్తూ కనబడుతుంది. మాలోకంలా కనబడే భర్తను సమర్ధవంతుడిగా మలచి, మన లోకంలోనికి ప్రవేశపెట్టినట్టు ఉంటుందా సన్నివేశం. తలుపు తెరవడం ఒక సంకేతంలా భావిస్తే, గర్వంగా ఆమె ముఖం ఒక దరహాసాన్ని పూయిస్తుంది. సామాన్య అయిన ఒక అర్థాంగి సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించేందుకు ద్వారం తెరచినట్టుంటుంది ఆ సన్నివేశం. ఇటువంటి ఎన్నో సన్నివేశాలు ఆమె అసాధారణ నటనకు ప్రతీకలై సావిత్రి కీర్తి పతాకలై రెపరెప లాడతాయి.

ఒకే కథ అనేక సందర్భాలలో ఆరేడు సార్లకు మించి సినిమాగా రూపొందించిన ఘనత దేవదాసుకు దక్కుతుంది. ప్రసిద్ధులైన కథానాయకులు, ఆయా భాషల్లో అగ్ర కథా నాయకులు, దేవదాసుగా పాత్ర పోషణ చేయడం, వాటన్నింటా, దేవదాసుగా అక్కినేని నటనే అత్యుత్తమం అని అంతా అనుకోవడం, ఇదంతా మనకి తెలిసున్నదే. కానీ దేవదాసు జీవితం పార్వతి చుట్టూ అల్లుకొని ఉంటుంది. దేవదాసు సినిమా ఎన్నిసార్లు వచ్చినా, ఎంతటి అగ్రనటులు అందులో కథానాయకులైనా, పార్వతి అనగానే స్ఫురించే ఏకైక నటి సావిత్రి. మిగిలిన దేవదాసుల్లో పార్వతి పాత్ర పోషించిన నటీమణుల పేర్లు కూడా మనకి గుర్తుకు రావు. నాయక పాత్రతో నడిచే కథను, నాయిక ప్రధానంగా మలచి, ఆ పాత్ర పోషణలో ఇతర నటీ మణుల పేర్లు సహితం స్ఫురణకు రానంతగా పార్వతి ప్రశస్తిని తన పేర దఖలుపరచుకున్న నటీ శిరోమణి సావిత్రి. నటజీవితం లో ఆమెకు కొంత పూర్వరంగం ఉన్నా, దేవదాసు సినిమా సావిత్రిని తిరుగులేని నటిగా చలనచిత్ర సీమలో నిలిపింది.

కనుగవను కదిలించి, కావ్యాలు లిఖించగలిగిన అపురూప నటి సావిత్రి. సర్కారు ముద్ర వల్ల నాణేలు చెలామణికి వచ్చి నట్లు, ఎన్నెన్నో పాత్రలు, సావిత్రి బొమ్మను ముద్రించుకొని రాణింపు కొచ్చాయి. సావిత్రి ఒక అభినేత్రి కాదు నటనకు అధినేత్రి. ఆ కీర్తిమూర్తి కాలంతో కరచాలనం చేస్తూ ముందు కాలాలకు నడుస్తుంది. ❊

*నాలుగు దశాబ్దాల కాలం దృశ్య,శ్రవ్య మాధ్యమాలలో పతాకలెగరేసిన ధీమాన్యులు డా॥ ఓలేటి పార్వతీశం. స్వతహాగా పండితవంశపు వారసత్వం కనుక వారి సాహిత్యాభిమానం గణనీయం. విషయ పరిశీలనలో వారి దృక్పథం అత్యంత రమణీయం. ఈ వ్యాసంలో డా॥ పార్వతీశం వైలక్షణ్యాన్ని మీరు స్పష్టంగా గమనిస్తారు. ఫోన్: +91 94-40-031213*

కథ

# తెల్ల చీకటి

డా॥ కడియాల వివేకానందమూర్తి



విక్రమార్కుడు మళ్లీ బేతాళుడి భారమైన శవాన్ని భారీచిత్ర నిర్మాతలా తన భుజం మీద వేసుకుని నడకసాగించాడు.

"మార్కా, మార్గమధ్యంలో నీకు అలసట అనిపించకుండా మరో కథ చెబుతాను విను," అని బేతాళుడు ప్రారంభించాడు

నయన భోగయ్య అనే తెలుగు చిత్ర ప్రేక్షకుడు రిలీజయిన రోజే ప్రతి సినిమా అతి యిష్టంతో యెప్పటి నుంచో అదే పనిగా చూస్తున్నాడు. అతనికి తెలుగు సినిమాలంటే ప్రేమ. తెలుగు చిత్రాలు వుత్తమంగా వున్నతంగా ఉచ్చస్థితిలో చూడాలనే తన ప్రతి వూపిరి పీలుస్తాడు

నయన భోగయ్యకి చిత్రవేణి అని వొకే వొక కూతురు. భార్య యేళ్ల క్రితమే అనారోగ్యంతో వెళ్లిపోయింది. తండ్రి తలపులన్నీ తనువంతా పోసుకు పెరిగిన చిత్రవేణి వయసులో వుండగా తారగా వెలగాలనుకుంది. తండ్రికి తన కోరిక చెప్పింది..

'అమ్మా! చిత్రవేణీ! ఎవరేనా వంట చేసి పెడితే తినడం యీజీ. తిని బాగుందని బాగాలేదని చెప్పడం యింకా యీజీ, ఎవరో కష్టపడి తీసిన సినిమా హాయిగా థియేటర్లో కూచుని చూసి చప్పరించడం, గొప్పరించడం ప్రేక్షకులకున్న స్వేచ్ఛ. అలాంటి స్వేచ్ఛని కాదని కష్టాల కోసం యిష్టపడతావ్ ఎందుకమ్మా? నా మాట విని నీ ఆలోచన మానుకుని నాతో హాయిగా సినిమాలు చూడు,' అని వారించాడు.

అయినా చిత్రవేణికి తన తండ్రి సలహా పాటించాలనిపించలేదు. ఒకరోజు భోగయ్యకు చెప్పకుండా యిల్లు వదిలి సినిమాదరా బాదుకి చేరుకుంది.

సినిమా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ, తన ఫోటోలు చూపిస్తూ హీరోయిన్ వేషాల కోసం ప్రయత్నించసాగింది.

చిత్రవేణికి యెక్కడా హీరోయిన్ వేషాలు పుట్టడంలేదు. ఆఖరి ప్రయత్నంగా వొకరోజు నిర్మాత భజరంగబాబుని కలిసింది. భజరంగబాబు చిత్రవేణిని చూసి, 'సిత్రా! మా సిత్రానికి నివ్వు బాగా సూటయ్యేలాగున్నావ్. మరయితే నివ్వు బాగా ఆర్డువరకు సెయ్యాల. సీకటడే దాకా సూటింగులుంటాయ్. సీకటయ్యాగ్గూడా వుంటయ్. నివ్వన్నిటికీ యస్సంటే నీకు బాగా సహాయాలిత్తా. నా సహాయాల్లో నివ్వు నిత్తెం సూపర్ తారగా మెర్సిపోతావ్. ఏవంటావ్ మరి?' అన్నాడు

అప్పుడు చిత్రవేణి, 'దేశవంతా మీ బోటివారు యెందరో లేడీస్‌కి సహాయాలు అందిస్తున్నారు అవేంటో నాకు బాగా తెలుసు. నాకు మీ సహాయాలూ వద్దు. మీ వేషమూ వొద్దు,' అని వెనక్కి తిరిగింది.

"అదేటి సిత్రా! అలాగనేసేవ్. సిత్రంగా వుంది,' అన్నాడు భజరంగబాబు.

"అవును, మీకు చిత్రంగానే వుంటుంది. సహాయాలంటే ఎయిడ్స్. మీరిచ్చే ఎయిడ్స్‌తో

తారని అయినా అవకపోయినా ఆకాశంలో తారల దగ్గరికి చేరడం ఖాయం. సెలవ్,' అని ఆ నిర్మాతకు తన ఆఖరిమాట చెప్పి అక్కణ్ణించి బైటకొచ్చేసింది. వచ్చేసి ఆలోచించుకుంది. ఇలాంటి వాళ్లని వేషాలడిగి రిస్కు చైడం కంటే, తనే తన సొంత సినిమా నిర్మాణం చేపట్టి తన చిత్రంలో తనే హీరోయిన్ పాత్ర ధరించి తనెవరో నిరూపించుకోవాలని నిశ్చయించుకుంది. మరిప్పుడు డబ్బు కావాలి పెట్టుబడికి. ఎలా? తండ్రి గొప్ప సంపన్నుడు కాక పోయినా, డబ్బుకి లోటులేదు. ఇంటికి వెళ్లి, యింట్లోంచి వెళ్లి పోయినందుకు క్షమించమని కాళ్ల మీద పడి, ప్రాధేయపడితే కాదనడు. నాన్న మనసు వెన్న. తను వొక్కగానొక్క కూతురు. తనంటే తరగని యిష్టం. ఎంత వీలైతే అంత పెట్టుబడి అడిగి లో బడ్జెట్ సినిమా తియ్యొచ్చు- అని ఆలోచించి తండ్రి నయన భోగయ్య దగ్గరికి బైల్దేరింది చిత్రవేణి.

ఇంటి దగ్గర భోగయ్యకి వయసు మీదపడిపోతోంది. అతనికో ప్రాణ స్నేహితుడున్నాడు. ఆ హితుడి పేరు ఫాలోజాన్. ఫాలోజాన్ సాయంతో భోగయ్య యింకా అదేపనిగా తెలుగు సినిమాలు వుత్తమ చిత్రాలు, చెత్తమ చిత్రాలు అన్నీ అలాగే చూస్తున్నాడు. పెరిగే వయసుతోబాటు నయనభోగయ్య కంటి చూపు కూడా మందగిస్తోంది. ఫాలోజాన్, చిత్రవేణికి బాగా తెలుసు. అతన్ని చిత్రవేణి 'జాన్ బాబయ్యా!' అని పిలుస్తుంది.

ముందుగా ఫాలో జాన్ని కలిసి, తన మనసులో మాట చెప్పి, 'జాన్ బాబయ్యా! నాన్నని నేను అడుగుతాను మీ మాట సాయం కూడా కావాలి,' అంది చిత్రవేణి.

ఆమెను పిల్లల్లేని జాన్ కూడా తన పిల్లలాగే భావిస్తాడు. "అలాగేనమ్మా! తప్పకుండా. మీ డాడీని నేను వొప్పిస్తాను,' అని హామీ యిచ్చాడు.

తండ్రిని కలిసిన కూతురితో - 'నాకు తెలుగు సినిమాలంటే ప్రాణం అని నీకూ తెలుసు నీ మనసూ నాకు తెలుసు. నీ క్షేమం కోరి చెప్పానంతే. చెప్పకుండా వెళ్లిపోతే నువ్ చేరేదెక్కడికో నాకు తెలియదా తల్లీ,' అని పిల్లని వాటేసుకున్నాడా పితృమూర్తి.

చిత్రవేణి భోరుమని ఏడ్చింది. ఫాలోజాన్ సముదాయిం చాడు. ముగ్గురూ మాట్లాడుకున్నారు. కొద్దిరోజుల తర్వాత, తండ్రి దగ్గర డబ్బు తీసుకుని మళ్లీ సినిమాదరాబాద్‌కి బైల్దేరింది చిత్రవేణి.

హైదరాబాద్‌లో తను తీయబోయే సినిమాకి తనే స్క్రిప్టు షాట్ డివిజన్‌తో సహా రాసుకుంది. కథలో తనుగాక మిగతా పాత్ర లను బుక్ చైడం ప్రయాసగానే వుంది. వొత్తులు పలకని హీరోలు కూడా కోట్లడుగుతున్నారు. అయినా తెలుగు వొత్తులు వెలగడం మానేసి యెప్పుడో కొండెక్కి పోయాయని వారికి తెలియదు కదా పాపం. కాలం ఆగట్లేదు. ఆగితే దాన్ని ఆగిన కాలం కదా అని అనుకుంటూ ఉండిపోతారు.

చిత్రవేణి, తండ్రిని వదిలి వచ్చి అప్పుడే ఏడాది గడుస్తోంది. జాన్ బాబాయ్ వుత్తరం రాశాడు- నాన్నకి అసలు కళ్లు కని పించడం మానేశాయని.

తను వూరు వదిలి వచ్చేముందు నాన్న అడిగాడు- 'నీ సినిమా విడుదల, ప్రీవ్యూలకి ముందు మొదటి ప్రింటు నాకు చూపిస్తావు కదూ తల్లీ,' అని. జాన్ బాబాయ్ లెటర్ చదివాక, యీ మాట గుర్తొచ్చి చిత్రవేణి కంటిరెప్పలు, గట్టున పడిన తడి ఆరని చేప పిల్లల్లా, టపటపా కొట్టుకున్నాయి.

నాన్న ఆరోగ్యం యింకా క్షీణించేలోగానే, తన తొలి చిత్రం పూర్తిచేసి నాన్నకి చూపించాలి. ఆయన చూడలేకపోయినా చూపిం చాలి. ఎలా? ఎలా? మిగతా పాత్రలన్నీ బుక్ అయి, షూటింగంతా పూర్తవడానికి యింకా నెలలు పట్టేలా వుంది. ఆదరాబాదరా గా పాటలు రికార్డింగ్ చేయిం చింది. తొందరలోనే తన పద్ధతిలో చిత్రం కాపీ రెడీ చేసుకుని తన వూరికి తండ్రి దగ్గరకు బైల్దేరింది.

★ ★ ★

చిత్రవేణి, ఫాలోజాన్ సాయంతో ఒక లోకల్ థియేటర్ బుక్ చేసి ప్రొజెక్షన్ ఏర్పాట్లు చేసింది. ప్రదర్శనకు ముందు ఫాలోజాన్ని విడిగా కలిసి, 'జాన్ బాబాయ్ నాదో రిక్వెస్టు. ప్రింటు తెచ్చాను, ప్రింటంటే కేవలం సౌండ్ ట్రాక్ - డైలాగ్స్ బి.జి.యమ్,



సాంగ్స్ అన్నీ వున్నాయి కానీ బొమ్మేలేదు. షూటింగ్ చైడం కుదర లేదు. ఈ మాట పైకి అనొద్దు. నా మీదొట్టు. నాన్నకి చూపులేదని మోసం చేస్తున్నాననుకునేవు. నిజంగా షూటింగ్ చైలేకపోయాను. నా బాధను యెలా నీతో చెప్పుకోవాలో తెలియదు.' ఆమెకు మిగతా మాటలు గొంతుకలో యిరుక్కుపోయాయి.

జాన్ బాబాయ్ ఆమె భుజం మీద చెయ్యివేసి ఏదో చెప్ప బోయాడు.

అతను తన మాటలు పేర్చుకునేలోపునే, 'టైమవుతోంది-రండి బాబాయ్,' అని చిత్రవేణి తండ్రి దగ్గరకు వెళ్లి, 'రా! నాన్నా! లోపలికి వెళ్లి కూర్చుందాం,' అని థియేటర్లోకి తీసుకు వెళ్లింది రహస్యంగా. జాన్‌తో మళ్లీ అంది, 'బాబాయ్ షో అవగానే నేను అర్జంటుగా హైదరాబాద్ ట్రైన్ అందుకోవాలి. నాన్నకి తెలుసు. మీరింక వొక్క మాట కూడా నేను వెళ్లేదాకా మాట్లాడొద్దు ప్లీజ్. ఆనర్ మై రిక్వెస్ట్,' అని.

హాల్లో ముగ్గురే ప్రేక్షకులు- ప్రేక్షక చక్రవర్తి నయనభోగయ్య, ఫాలో జాన్, చిత్రవేణి. ఏదో వీరక్లాస్ చిత్రం రిలీజయిన ఫస్ట్ డేలాగా.

సినిమా మొదలైంది. మాటలు, పాటలు, బ్యాగ్రౌండ్ స్కోర్ అనితరంగా వున్నాయి. కానీ తెర వెండితెరలాగే వుంది. కళ్లు మూసుకుంటే కమనీయ చిత్రం తెరిస్తే రేడియో మ్యూజికల్. సినిమా పూర్తయింది. హాలంతా లైట్లు వెలిగాయి

చిత్రవేణి, తండ్రివైపు, ఫాలో జాన్ వైపు చూసింది. వారిద్దరి ముఖాలూ హాల్లో ఎక్స్‌ట్రా లైట్స్‌లా వెలిగిపోతున్నాయి. జాన్ బాబాయి చప్పట్లు కొట్టి చేతికి షేక్ హేండ్ యిస్తూ భోగయ్య ముఖంకేసి బ్లాంక్‌గా చూశాడు. నయన భోగయ్య ముఖంలో ఆనందంతోబాటు అతని కనుకొసల్లో రెండు కన్నీటి బిందువులు హాలు దీపాలకాంతిలో ముత్యాల్లా మెరిసాయి. కూతుర్ని గుండెలకు హత్తుకుని, 'మహత్తరంగా తీశావమ్మా సినిమా. ఆనాడు నిన్ను సినిమాల్లోకి వద్దన్నాను, నా పొరబాటు మర్చిపో. క్షేమంగా వెళ్లి నీ పనులు పూర్తి చేసుకుని మళ్లీ తొందర్లోనే నన్ను చూడ్డానికిరా!' అన్నాడు. చిత్రవేణి గిల్టీగా ఫీలయింది.

బైటికి వచ్చాక తండ్రికీ, జాన్ బాబాయికీ బై చెప్పి కదిలింది. కూతురి ఎక్సిట్ తర్వాత, భోగయ్య మిత్రుడు ఫాలోజాన్ భుజం మీద చెయ్యివేసి ఆసరా తీసుకుంటూ హాయిగా నవ్వి మాట్లాడాడు.

"అదీ విక్రమార్కా! చిత్రవేణి నూతన చిత్రకథ. ఇప్పుడు చెప్పు నయనభోగయ్య అనే తెలుగు సినిమా ప్రేక్షక శిఖామణి హాయిగా నవ్వి, తన ప్రాణమిత్రుడు ఫాలోజాన్‌తో ఏం మాట్లాడాడు. నా యీ ప్రశ్నకు నువ్వు తెలిసీ సమాధానం చెప్పక పోయావో నీ తల వెయ్యి చెక్కలై మళ్లీ అతుక్కోలేక అవస్థ పడుతుంది," అని బేతాళుడు ముగించాడు

వెంటనే విక్రమార్కుడు, "ఓ బేతాళా! తన కుమార్తె సీన్లోంచి వెళ్లి పోయాక, భోగయ్య, తన మిత్రుడు జాన్‌తో, 'వెర్రిపిల్ల నేనింకా చూడలేననే అనుకుంటోంది. నాకీమధ్యనే కళ్లకు ఆపరేషన్ జరిగిందనీ నేనిప్పుడూ బాగా చూడగలుగుతున్నాననీ తనకి తెలీదు. షూటింగ్ పూర్తయి అమ్మాయి సినిమా టోటల్‌గా రెడీ అయాక చెబుదాంలే. నడు," అని మాట్లాడాడు.

**తస్య సమజనయన్ హర్షం**
**కురువృద్ధ పితామహః।**
**సింహనాదం వినద్యోచ్చైః**
**శంఖం దధ్మౌప్రతాపవాన్॥**

కురువృద్ధుడైన భీష్మ పితామహుని వంటి ప్రేక్షక బ్రహ్మ - నయన భోగయ్య. భీష్ముడు తన ముఖ్య సైనికుడికి వుత్సాహ మిచ్చేందుకు సింహగర్జన చేసి శంఖమూదినట్టు, తన పుత్రిక చిత్ర వేణికి తెలుగుచిత్ర నిర్మాణోత్సాహం కలిగించుటకు థియేటర్లో అట్లు ప్రవర్తించెను - అని సంజయుడు ధృతరాష్ట్రునకు చెప్పెనని చెప్పిరోయ్ గీతాచార్యులు శ్రీకృష్ణభగవానుడు" అని బదులు చెప్పగానే రాజుకి మౌనభంగం కలిగి బేతాళుడు యెగిరి వెళ్లి మళ్లీ చెట్టెక్కేసి, తన గుండె తనకంటే బరువెక్కేసి కొన్నాళ్లదాకా చెట్టుమీదే సెటిలైపోదామనుకున్నాడు. ✽



## స్త్రీ

### రాజ్ కోసర

అమ్మతో ప్రాణం మొదలవుతుంది
అక్కతోనో, చెల్లితోనో ప్రయాణం మొదలవుతుంది
మూడుముళ్లతో భార్యగా వచ్చి చేయి కలిపినా
పేగుముడిని విప్పి కూతురై పుట్టినా
స్త్రీ ఉంటేనే పూరిగుడిసెలోనైనా వెలుగుంటుంది
స్త్రీ లేకుంటే అద్దాల మేడలోనైనా చీకటే మిగులుంటుంది

# Fox Capers

*Frances Gordon*



It was late at night and I was alone in the kitchen preparing to make a cup of tea and fill a hot water bottle. Phoebe, the cat, was purring at my feet when suddenly I heard from outside an animal shriek several times, its cries of terror piercing the silence. It was the unmistakable, spine chilling sound of impending death. Phoebe started. Body rigid. Eyes alert. I stood for a few moments looking at her, thinking how she and I had behaved in exactly the same primordial way. My thoughts then wandered to the creature who had met its morbid fate. What was it? How had it died? What or who was the predator? Hopefully the victim was now out of its misery. I continued to make my drink and fill the hot water bottle. I then fed the cat.

Turning to leave the kitchen, I noticed that the security lamp fixed to a shed at the end of the garden had lit up. I went over to the rain spattered window and peered out to see a fox cross the wet lawn and trot along the concrete pathway towards the shed with, what appeared to be, quite a large bird in its mouth. Tufts of feathers were poking out either side.

I pitied the bird. I despised the fox. It was cruel and cunning and evil. Just as the fairy tales had told me as a child. I had seen birds the size of the one in its mouth on the previous day, a pair, looking for worms in the garden with which to feed their young. It was nesting season and I was concerned. Would the chicks now starve or die with only one parent to look after them? How bereft does a bird feel when its mate fails to return to the nest? Then rationalisation prevailed. The fox was, no doubt, killing for food. It was entitled to live. My species, human beings, also kills for food… and sometimes pleasure. At least the fox was killing just for food. I could tell by the way it was going about its business. It had been on the prowl, found what it wanted and was off to have dinner, satisfied with a good night's work.

A couple of days after that, very late at night my son, who lives in the same house, alerted me to a scene taking place at the end of the garden, clearly in view, because the security light on the shed had lit up the patio area. Two adult foxes, presumably male and female, had brought their three cubs out for some fun. The larger of the two adults was keeping watch; even when it sniffed about in the garden or relieved itself on the soil, its eyes were constantly on the others. The vixen stayed close to her young, didn't do much roaming. Two of the cubs were having play fights together, jumping on top of each other. The other cub watched their antics. Thank heavens they looked healthy, their coats gleaming orange in the artificial light.

I was in raptures. They're just like us, I thought. The evidence was in front of me. Mother, father and three cubs. The comparison was poignant, as I have a husband and three sons. The bond so strong, so instinctive, it was endearing to witness. As I watched them, my mind recalled my feelings when I saw the fox carrying off the bird and my disgust at its behaviour.

I'd learnt something very important; to reserve judgement, not to jump to conclusions.

A glimpse. A snapshot… is not enough. Just part of a much bigger picture.



# రామ హృదయప్రియం

డా॥ రూపేష్ ఆదిమూలం

రామ హృదయప్రియం అని సీతమ్మను వర్ణించాడు వాల్మీకి. శ్రీరాముడు ఒక కన్ను అయితే, ఆ కంటికి కన్ను సీతాదేవి అయితే, ఆ సీత కన్ను శ్రీరాముడైతే, సీతాపరిత్యాగం జరిగినప్పుడు ఆ రెండు కళ్లు , ప్రేమికుల్లా తమ బాధను ఎలా పంచుకున్నాయన్నది ఇది మొదటి పద్యం శ్రీరాముడైతే, రెండవది సీతాదేవి. ఆ వరుసలో చదివితే, నా భావం తెలియవచ్చు.

కలలు కనే నా కళ్లే నా కన్నీళ్లకు కారణమైతే,
ఆ కళ్ల కలలే అలలై కన్నీళ్లుగ మారితే,
కనురెప్పలే నా కళ్లను కాయలేక,
నా కళ్ల కన్నీటిని ఆపలేక,
నా కళ్ల కన్నీటిని నా కళ్లకు చూపలేక,
ఆ కన్నీటిని దాచలేక అవి మూతపడితే,
కన్నులుండి తన కళ్లను చూడలేని నా కళ్లు,
తన కళ్లకు బదులేమని ఇస్తాయి.
నా కళ్ల బాధ నా కళ్లకేల తెలుస్తుంది?
నా కళ్ల కలలు నాకళ్లెప్పుడు చూస్తాయి?

రెప్పవై నా కంటిని కాస్తావని

కళ్లు కనురెప్పని నమ్మితే,
దుమ్ముకు భయపడి నా కళ్లను మూస్తే,
నా కంటికి చూపేది? నా బతుకుకు దారేది?
మూతపడిన నా కనులు తెరుచుకునేదెన్నడో!
నా కనులతో కళ్లారా నిను చూసేదెన్నడో!
నీ కళ్లు నా కళ్లకు కళతెచ్చే దెన్నడో!

మూసిన నా కనురెప్పలు నా కన్నీటిని దాచినా,
నా కళ్ల మంటను లేశమైనా ఆర్పునా?
కళ్ల చాటున దాగిన నా కన్నీటిని ఈ లోకం కాచునా?
కళ్లులేని కబోదినని నన్ను గేలి సేతునా?
కళ్లు తెరిచినా కారే ఈ కన్నీరే
నా కంట మంటను మండించినా,
తెరచిన నా రెప్పలే నా కళ్లను కాచునా?
మూసిఉన్న రెప్పల మాటున నా కళ్లే పదిలమా?
నను చూచుట నీకిష్టం, నిను కాచుట నా ధర్మం.
కనురెప్పల గుండెకోత కన్నులకే తెలియును.
కంటిపాప కష్టం కనురెప్పకె తెలియును.

మూసిన ఈ కనుల లోన రగిలే మంట, కనురెప్పలు ఆర్పునా?
కళ్లు తెరిచి నాకంట్లో నలుసును అవి తీయునా?
రెప్పలు విచ్చినా నీ కన్నీటి మాటున దాగిన నా కళ్లు నే కనగలనా?

కనులు మూసినా, కనులు తెరిచినా నిన్నిక నే కానలేను.
కనులు తెరిచినా కళ్లు మూసినా కలలో నిను నేను కననా?
మూసిన రెప్పల చాటున ఈ కళ్లు పదిలమే.
నిన్ను చూడలేని ఈ కళ్లు నాకు ఉండీ ఇక వ్యర్థమే.
కళ్లు తెరిచినా కళ్లు మూసినా కనులకు తన రెప్పలు కనపడునా?
నీ కంట నేను కన్నీటిని కనుట కన్న, నా కళ్లలో దాగిన
నా కంటిని కనుట మిన్న.
నీ కళ్ల కలలు నా కలలో ఇక నేను చూడనా?
మూసిన నాకనులకు నీ కలలే దారిచూపవా!

పది తలల కళ్లు నా కళ్లపై పడినప్పుడు కళ్లెర్రజేశాను.
పదుగురికీ నా కళ్లతో కనువిప్పు కలిగించాను.
ఆ పదిమందికీ నా కళ్లపై కన్నుకుడితే
కంటిలోని నలతకు కళ్లుమూసుకున్నాను.
మూసిన ఈ కళ్లే నా కలలకు సంకెళ్లు.
ఇక కనులు మూసి నా కళ్లలో నా కళ్లను చూడాలి.
కన్నిటిని నా రెప్పతో నాకళ్లలో దాచాలి.
నా కళ్లలో నాకళ్లను కలలో నువు దాచుకో.
కనుమూసి నిన్ను నేను నా కలలో కలుస్తాను.

నిన్ను దాటి నిన్ను నేను చూడలేను.
కళ్లు తెరిచినా నలుసు నన్ను వదలబోదు.
మన కలలో కలనై నిన్ను నేను చూస్తాను.
మూసిన నాకనులు కడసారి కనుమూసి,
మన కలలో నీకై నే వేచిచూస్తుంటాను.

నా దేహం , నా ఆత్మ అన్నీ నీవే కాదా!
మనమిద్దరం ధర్మదేవత ప్రతిరూపం కాదా!
నిన్నుకానలేని నా కళ్లు మూసుకోనీ.
నీ రూపే నా కలో నన్ను పొదువుకోనీ.
కలలో మన కలయిక ఇక కలే ఇక.
గుడ్డిప్రేమకు మనమిద్దరం చిరునామా ఇక.
రెప్పచాటు కన్నువై, కంటిపాప కనురెప్పలై
సీతారామతత్వం పొందును ఇక అమరత్వం

కథ

# మంచి మనసు

కౌండిన్య (రమేష్ కలవల)



ఆకు పచ్చని లుంగీ మీద మల్లెపువ్వు లాంటి తెల్లటి లాల్చీలోంచి బనియను కనపడుతోంది. మెడలో నల్లటి తాయత్తు, కళ్లకు సుర్మా, ఎర్రగా పండిన నోరు, భుజం మీద వేసుకున్న సంచిలో నెమలి ఈకలతో పాటు సాంబ్రాణికి కావలసిన సామగ్రితో ప్రతి రోజూ ఆ వీధిలో దట్టమైన పొగలలో కనిపించే మస్తాన్ వలి అంటే అందరికీ పరిచయమే. మస్తాన్ వలి కంటే కూడా సాంబ్రాణి వలి గానే అతను అందరికీ తెలుసు. డబ్బులు రోజూ ఇచ్చినా ఇవ్వక పోయినా తను మాత్రం అడిగి, సాంబ్రాణి వేసి ఒక్కొక్క దుకాణాం నుండి ఇంకో దానికి హడావుడిగా వెడుతూ ఉంటాడు, పొగలు ఆయన వెనుక పరిగెడుతుంటాయి.

ఆ వీధిలో అన్ని దుకాణాలకు వెడుతూ ఆ కిళ్లీకొట్టు దగ్గరకు ఆగాడు. "సిద్దయ్యా.. సాంబ్రాణి?" అంటూ నములుతున్న కిళ్లీ నిండిన నోటితో ముద్ద ముద్దగా పలికాడు వలి.

"ఊ...." కానివ్వు అన్నట్లుగా సైగలు చేసాడు తను లోపల సర్దుకుంటూ కిళ్లీకొట్టు యజమాని సిద్దయ్య. ఇద్దరికీ చనువు కూడా ఎక్కువే.

తను వేసిన సాంబ్రాణికి ఆ బడ్డీ కొట్టు మొత్తం పొగలతో నిండి బయట సిగరెట్లకోసం వచ్చినవారికి లోపల ఎవరైనా ఉన్నారో లేదో తెలియటానికి కొంతసేపు పట్టింది.

కొంతసేపటికి ఆయన కనపడడంతో, "ఈయన లోపలే ఉన్నాడ్రా," అంటూ ఒక కుర్రాడు నవ్వి డబ్బులు చేతిలో పెట్టి సిగిరెట్టు తీసుకొని, అక్కడ వేలాడుతున్న తాడు కొస నిప్పుతో వెలిగించుకొని దాన్ని తాగుతూ, ఆ సామ్రాణి సువాసనలను కొంత కలుషితం చేస్తూ వెళ్లిపోయాడు.

ఇంక సిద్దయ్య కిళ్లీకొట్టు గురించి చెప్పాలంటే అక్కడ ఓ ముప్పై ఏళ్లుగా ఆ చుట్టు పక్కల వారికి సుపరిచయమే. కిళ్లీలతో పాటు ధూమపానానికి కావలసిన పాన్ మసాలాలు, చిన్న పుస్తకాలు, పేపర్లు, చక్ర కేళీలు అన్నీ వేలాడుతుంటాయి. లోపల ఒక్క మనిషికంటే ఎక్కువ పట్టరు, అన్నీ చేతికి అందేలా ఉండి ఎదురుగా కావలసినంత ప్రదేశం ఉంటుంది.

సిద్దయ్యకు పిల్లాజల్లా ఎవరూ లేరు. రోజూ వచ్చిన సంపా దనంతా ఆ వీధిలో ఓ నాలుగు కొట్ల అవతల ఉన్న బంగారం కొట్టు మార్వాడీ సేటు చేతిలో పెడతాడు. 'లెక్క చూసుకోని డబ్బులు తీసుకెల్లు" అంటున్నా వినకుండా "తీసుకుంటాలే సేటు" అంటూ మాట నమ్మకం మీద అప్పచెప్పి వెడతాడు.

వలి అక్కడే బడ్డీ కొట్టు పక్కన నించోని ఉన్నాడు. ఆ ఒక్క చోట మాత్రం ఎంతసేపైనా నించుంటాడు, కొంచెం ఆలస్యమైన అక్కడనుండి కదలడు. ఎందుకంటే సిద్దయ్య పనిలో ఉండి మిగతావారికి కావలసినది ఇచ్చిన తరువాత, తనచేత ఓ నాలుగు కిళ్లీలు కట్టించుకుంటే గానీ సంతృప్తి చెందడు. ఆ నోట్లో కిళ్లీ, ఆ సాంబ్రాణిలో బొగ్గులు రోజు చివర్లో ఒకేసారి ఆగాల్సిందే.

కిళ్లీకొట్టు ముందున్న చిన్న స్థలంలో ఓ రెండు కుర్చీలు వేయించే జాగా ఉన్నా వేయించడు.

ఎందుకంటే కుర్రకారు అక్కడే తిష్టవేసి, మళ్లీ కదలరని అనుభవంతో తెలుసుకున్నాడు.

సిద్దయ్యకు కిళ్లీలు కట్టేటప్పుడు పని చేస్తున్నప్పుడు ఎదుటి వారితో మాటలాడుతూ, సలహాలిస్తూ అలసట తెలియకుండా పని చేయడం అలవాటు. తన మాటలతో ఎదుటి వారి బాధలను సగం నయం చేయడం తన ప్రత్యేకత.

ఆ కొట్టుకు వచ్చే కుర్రకారుతో పాటు సగటు కష్టాలు పంచుకునే వయసు పైబడిన మనుషులు కూడా ఎంతోమంది రావడం షరా మామూలే. అలాంటి వాళ్లల్లో శంకర్రావు ఒకడు.

శంకర్రావుకు సిద్దయ్య ఇరవై ఏళ్ల పైచిలుకు పరిచయం. రోజూ ఓసారి కిళ్లీకొట్టుకు రాకుండా ఇంటికి వెళ్లడు. సొంత విషయాలు ఇంట్లో కంటే సిద్దయ్యకు చెప్పుకోవడం అలవాటు.

అక్కడ శంకర్రావు లాంటి వాళ్లు ఓ పక్క కాళ్లు లాగుతున్నా లెక్కచేయకుండా బాతాఖానీ కొడుతూ కాలక్షేపం చేస్తుంటారు. తన చెప్పిందంతా చెప్పి, "నాకు తోచింది ఏదో చెబుతాను .. మీకు తోచిందే మీరు చేయండి,'' అంటాడు మళ్లీ తన అభిప్రాయం ఎదుటి వారి మీద రుద్దే ఉద్దేశ్యం లేక.

శంకర్రావు మునిసిపల్ స్కూలులో టీచర్. అత్తెసర జీతంలో భార్యా, ఓ కూతురిని పోషిస్తూ తమ స్తోమతకు తగ్గిన చదువులు కూతుర్ని చదివించాడు. ఇంకా రిటైర్మెంట్‌కు కొన్ని సంవత్సరాలు ఉంది. కాస్తో కూస్తో కూతురి పెళ్లి కోసం దాచిపెట్టాడు. ఆ పెళ్లి కూడా ఓ రెండు వారాల్లో పడింది.

ఎప్పటి నుండో పెళ్లి విషయాలు గంటలు తరబడి ముచ్చటి స్తూనే ఉన్నాడు సిద్దయ్యతో. అలాగే సాంబ్రాణి వలి కూడా శంకర్రావు కనిపించినప్పుడు పెళ్లి పనులు ఎలా సాగుతున్నాయో అడిగి తెలుసుకుంటుంటాడు.

ఆ రోజు శంకర్రావు పెళ్లి భోజనాల విషయాలు చాలాసేపు మాట్లాడి కిళ్లీల ప్రస్తావన వచ్చి, "సిద్దయ్యా.. పెళ్లికి కిళ్లీలు కట్టాలి, తిన్నవాళ్లు జన్మలో మర్చిపోకుండా కూడదు.'' అంటూ, "ఏది ఓ కిళ్లి ఇవ్వు,'' అని అడిగాడు శంకర్రావు జేబులోంచి డబ్బులు తీసి.

"చేతిలో పనేగా.. అలాగే కడతాగా,'' అంటూ, "కిళ్లీ బదులు ఇందా ఓ చక్రకేళి తిను, చాలాసేపటి నుండి నించొని ఉన్నావు, డబ్బులు వొద్దులే,'' అంటూ కొట్టు లోంచి వొంగి మరీ అక్కడ వేలాడుతున్న గెలలోంచి ఓ మంచి పండు తీసి అందించాడు. శంకర్రావు ఎలాగూ తీశాడు కదా అని డబ్బులు అందించాడు.

దాన్ని తిని, "ఇదిగో నీలానే తియ్యగా ఉంది సిద్దయ్యా,'' అంటూ పెళ్లి పనులున్నాయి, మళ్లీ కలుస్తానంటూ బయలు దేరాడు శంకర్రావు.

తరువాత రోజు పొద్దున్న శంకర్రావు కూతురి పెళ్లి కోసం దాచి పెట్టిన డబ్బులు బ్యాంక్‌లో తీసుకొని దారిలో కిళ్లీకొట్టు దగ్గర ఓసారి పలకరించి వెడదామని ఆ కొట్టు వైపుకు నడవబోతుంటే ఎదురుగా మోటర్‌సైకిల్ రావడం, తనకు బలంగా తగిలి కింద పడడం, అక్కడే నించున్న సాంబ్రాణి వలి తనవైపు పరిగెడుతూ రావడం వరకూ గుర్తుంది.

కుప్పకూలుతున్న శంకర్రావును సమయానికి పట్టుకున్నాడు సాంబ్రాణి వలి. శంకర్రావు జేబులోంచి ఎగిరి పడిన డబ్బులను హడావుడిగా ఏరి మళ్లీ జేబులో కూరాడు.

సిద్దయ్యకు అసలు ఏం జరిగిందో తెలుసుకొని బయటకు వచ్చేలోగా అటు వెడుతున్న రిక్షాని ఆపి శంకర్రావును తీసుకొని ఆసుపత్రికి హడావుడిగా బయలుదేరాడు సాంబ్రాణి వలి. సిద్దయ్య కూడా ఉన్న పళంగా కొట్టు మూసి బయలుదేరాడు. ఇద్దరూ ఆసుపత్రిలో చేర్పించారు.

శంకర్రావు భార్యా, కూతురికి కబురు ఎలా పంపాలో ఆలోచించారు. ఇంకో రెండు వారాలలో పెళ్లి దగ్గర పడింది ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంటి విషయాలు శంకర్రావుకు ఎంత తెలుసో సిద్దయ్యకు కూడా అంత తెలుసు. ఒక్కగానొక్క శుభకార్యాన్ని ఆపదలుచుకోలేదు.

సాంబ్రాణి వలిని ఆసుపత్రిలో ఉంచి సిద్దయ్య శంకర్రావు ఇంటికి బయలుదేరాడు. ఇంట్లోంచి భార్య బయటకు వచ్చింది. సిద్దయ్య రావడం చూసి,

"ఆయన ఇంట్లో లేరు,'' అంది భార్య

"ఆయన పని మీదే వచ్చాను,'' అన్నాడు.

"ఇందాకనగా బయటకు వెళ్లారు,'' అంది ఆవిడ

''అమ్మాయి...'' అంటూ కొంచెం బెరుకుగా అడిగాడు.

"బయటకు వెళ్లింది,'' అనగానే ఊపిరి పీల్చుకొని,

"మీకో విషయం చెప్పాలి,'' అంటూ అతను అనుకుంటున్న దంతా వివరించాడు. తనతో ఆసుపత్రికి తీసుకొని వెళ్లాడు. ఉన్న పరిస్థితులలో శంకర్రావు కూతురిని ఇబ్బంది పెట్టకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసాడు.

పెళ్లి పనులకు తను దగ్గరుండి సహాయం సహాయం చేస్తానని సాంబ్రాణి వలి మాటిచ్చాడు. శంకర్రావు కూతురి కోసం తీసుకున్న డబ్బులు భార్య చేతిలో పెట్టాడు. ఇంటికి చేరిన తరువాత కూతురికి తండ్రి గురించి సర్ది చెప్పింది శంకర్రావు భార్య.

ఆ తరువాత రోజు సాయంత్రం సిద్దయ్య మార్వాడీ సేటు దగ్గరకు వెళ్లాడు.

"సేటు నాకోసం ఓ హారం చేసి పెట్టు. అదీకాక, కొంత డబులు కావా,''లంటూ, ఎంత కావాలో చెప్పాడు.

"ఇంత డబ్బు కావాలంటున్నావు. పెళ్లిగానీ చేసుకుంటు న్నావా?'' అన్నాడు మార్వాడీ సేటు నవ్వుతూ. అవునన్నట్లు తల ఊపాడు.

వారం రోజులో పెళ్లి పడింది. శంకర్రావు కళ్లు తెరిచాడు. కానీ నోట మాట లేదు. చుట్టూరా చూసుకున్నాడు. మొదటి ఆలోచన ఆసుపత్రికి అయ్యే ఖర్చు, తరువాత కూతురు పెళ్లి ఖర్చు రెండూ జ్ఞాపకం వచ్చాయి. సిద్దయ్య దగ్గరకు వచ్చి ఓదార్చాడు, పెళ్లి పనులంతా సక్రమంగా జరుగుతున్నాయంటూ చెప్పి సాంబ్రాణి వలిని దగ్గరకు రమ్మని పిలిచాడు. శంకర్రావు ఏదో చెప్పాలని ప్రయత్నించాడు. విశ్రాంతి తీసుకోమని చెబుతూ తను దర్గా నుంచి తెచ్చి మెడలో కట్టిన తాయత్తు చూపిస్తూ శంకర్రావుకు అంతా మంచే జరుగుతుందన్నట్లుగా సైగలు చేసాడు.

పెళ్లికి మూడు రోజుల ముందు శంకర్రావుని ఇంటికి తీసుకొచ్చారు. కూతురికి నచ్చచెప్పారు. పెళ్లి అనుకున్న దానికంటే అద్భుతంగా జరిగింది. అందరూ విందు ముగించుకొని, కిళ్లీ పండిన నోరుతో అంత బాగా చేసినందుకు శంకర్రావుని పలక రించి, మెచ్చుకొని వెడుతున్నారు. ఇదంతా చూడటం తప్ప శంకర్రావు ఏమి మాట్లాడలేదు.

శంకర్రావుకు ఓ రెండు నెలలు పట్టింది కోలుకోవటానికి. రెండు నెలలు నోట్లో మాట లేదు. అంతా శంకర్రావుకు నోటి మాట పోయిందనుకున్నారు.

ఆరోజు పొద్దున్నే తయారై కిళ్లీకొట్టు దగ్గరకు బయలు దేరబోయాడు. బయట పొగమంచు దట్టంగా కమ్ముకుని ఉంది. ధైర్యం చేసి బయలుదేరి అక్కడకు చేరుకున్నాడు.

సిద్దయ్య కొట్టు దగ్గరకు చేరగానే ఆ పొగమంచు లోంచి మంచి సువాసనలు రావడంతో శంకర్రావు మనసు ఉప్పొంగింది. కావలసిన ఇద్దరూ అక్కడే ఉన్నారని గ్రహించి అటు నడిచాడు.

ఆ పొగమంచులో ముగ్గురి మాటలు వినిపించడం తప్ప ఏమీ కనపడటం లేదు.

"రా శంకర్రావ్ రా... కొట్టు బోసి పోయింది నువ్వు లేకపోతే... ఎన్ని రోజులనుండో నీ గురించి ఎదురుచూడటం..." అని పలకరించాడు సిద్దయ్య.

"ఇదిగో మన సాంబ్రాణి వలి దర్గాలో తాయత్తు తీసుకొచ్చి కట్టాడు చూడు ఆ రోజు తరువాత సరిగ్గా ఓ వారంలో తేరు కున్నావు..." అన్నాడు సిద్దయ్య.

"నాదేముంది సిద్దయ్యా... అమ్మాయి పెళ్లి ఆగకుండా దగ్గరుండి చేసి శంకర్రావుని మళ్లీ మనిషిని చేసింది నువ్వేగా," అన్నాడు సాంబ్రాణి వలి ముద్దు మాటలతో.

"సైగలు చేయిలే చాలు..." అన్నాడు.

వద్దన్నా కళ్లలో నీళ్లు ధారలా కారాయి. "మీ ఇద్దరి ఋణం ఎలా తీర్చుకోవాలో..." అని మొదటి సారి చాలా రోజుల తరువాత మాట్లాడాడు శంకర్రావు.

"చూసావా కొట్టు దగ్గరకు రాగానే మళ్లీ మాటలు వచ్చాయి," అన్నాడు సిద్దయ్య.

"నేనే గమ్మున ఉండదలుచుకున్నా సిద్దయ్యా... మీ మాటే నా మాట... ఇద్దరూ దగ్గరుండి అన్నీ అంతలా చేస్తుంటే నే మాట్లాడి ఏం ప్రయోజనం అని ఇన్నాళ్లూ మాట్లాడలేదు," అన్నాడు శంకర్రావు.

"మనకు అంతా తెలుసుగా.జ. ఒక్కో సారి ఇలా వస్తుంటా యిలే మనం లేము..." అన్నాడు సాంబ్రాణి వలిను చూస్తూ.

"ఇంత ఖర్చు నీకెలా చెల్లించాలో తెలీదు.. ." అని శంకర్రావు అనే లోగా,

"ఛ ఊరుకో... నాకు మాత్రం పిల్లానా జల్లానా... నేనేం చేసుకుంటా ... ఇంకా సంపాదిస్తావుగా ఇద్దువులే. వాటి గురించి మరిచిపో... ముందు పూర్తిగా కోలుకో," అంటూ ఆ మాటలలో తను కట్టిన కిళ్లీలు సాంబ్రాణి వలికి అందిస్తూ,

"ఇదిగో నీ కిళ్లీలు," అని వినిపించింది.

అవి అందుకొని, "వస్తా శంకర్రావు... మళ్లీ కలుస్తా..." అంటూ సాంబ్రాణి వలి బయలుదేరాడు.

"ఇదిగో శంకర్రావ్ ... నువ్వు కూడా ఓ చక్రకేళి తీసుకో రా," అన్నాడు.

నిశ్శబ్దం. ఎంతకీ పలుకక పోయేసరికి,

"ఓయ్ శంకర్రావు... ఇంకా ఉన్నావా?" అని అడిగాడు శంకర్రావు.

"ఆ... ఆ" అని దూరమవుతున్న సాంబ్రాణి పరిమళం దగ్గరవుతుందేమోనని గట్టిగా ఊపిరి గుండె లోతులోంచి పీల్చాడు శంకర్రావు.

ఆ చక్రకేళీ అందుకొని దానంత తీయటి మిత్రుల ఋణం ఈ జన్మలో తీర్చుకోగలనా అని అక్కడే నించొని ఆలోచనలో పడ్డాడు శంకర్రావు.



# రైతే రాజు

వంశీ మునిగంటి

బీడులు వారిన భూములు
బీటలు వారిన బ్రతుకులు
కలత పడుతున్న భూమిపుత్రులు
కన్నీళ్ల సేద్యం చేస్తున్న కర్షకులు

మట్టిని నమ్ముకున్న అమాయకులు
ప్రభుత్వాలను నిలబెట్టే ఓటు రూపాలు

స్వార్థం లేని ప్రాణులు, పుడమి తల్లి బిడ్డలు
అందరి కడుపు నింపే అన్నదాతలు

పంచభూతాలు వారిని పరీక్ష పెట్టినా
నమ్ముకున్న నాయకులూ నయవంచన చేసినా
మన నాలుగు వేళ్ళ నోటిలోకి పంపే
శ్రమజీవులకు కష్టకాలంలో చేయూతనిద్దాం
కొంతైనా వారి ఋణం తీరుద్దాం
ప్రకృతి పుత్రులను కాపాడుకుందాం

ఆసరా లేని వారి యుద్ధానికి తోడు సైనికులవుదాం
రైతే రాజు అనే నానుడిని నిజం చేద్దాం!
జై జవాన్! జై కిసాన్!!

# సంగీతం నేర్పే 'శ్రీ సరస్వతి మ్యూజిక్ చక్రం'

స్వరాలు ఏడే అయినా సంగీతం ఒక సముద్రం. అందులోనూ కర్ణాటక సంగీతమయితే మహా సముద్రమే. కర్ణాటక సంగీతంలో నైపుణ్యం సాధిస్తే ప్రపంచంలో ఏ సంగీతన్నాయినా అవలీలగా నేర్చుకోవచ్చు. ఇందులో '72 మేళకర్త (జనక) రాగాలు' వాటి నుండి పుట్టిన అనేక జన్య రాగాలున్నాయి. ప్రతిష్టాత్మకమైన దక్షిణాది సంగీతంలోని ప్రధాన రాగాలయిన మేళకర్త రాగాలను ఎంతో సులువుగా అందరికి అర్థమయ్యే రీతిలో క్రోడీకరించి 'శ్రీ సరస్వతి 72 మేళకర్త చక్రం' అనే సంగీత చక్రాన్ని ఎంతో సృజనాత్మకంగా రూపొందించారు. చెన్నైకి చెందిన లేళ్లపల్లి శేషాచల రమేష్. భారతీయ శాస్త్రీయ సంగీత చరిత్రలో 'వేంకట మఖీ' ఒక శక కర్త. అయన కర్ణాటక సంగీతంలో మేళకర్త రాగాల సంఖ్యను 72గా గుర్తించి, ఆ 72 రాగాలను 12 చక్రాల పేర్లతో పొందుపరిచి శాస్త్రీయ సంగీతానికి గట్టి పునాది ఏర్పరిచిన మేధావి, సంగీత శాస్త్రజ్ఞుడు.

ఆ 72 మేళకర్త రాగాలను ఎలాంటి వారికైనా ఎంతో సులువుగా అర్థమవాలనే ఉద్దేశంతో ఈ చక్రాన్ని చెన్నై ఐ.ఐ.టి.లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన రమేశ్ రూపొందించారు. సంగీతమంటే





చాలా కష్టమని పిల్లలు నేర్చుకోవటానికి కొంచెం సంశయిస్తారు. సంగీతంలోని రాగాలను నిశితంగా పరిశీలించి, ఎవరికైనా సులువుగా అర్థమవాలని పరిష్కారం ఆలోచించి కొన్ని సంవత్సరాలు కృషి చేశారు. దాని ఫలితమే ఈ మేళకర్త చక్రం.

ఈ చక్రం ద్వారా సంగీతం మొదలుపెట్టాలనుకునే వారికే కాక, సుశిక్షితులకు ఎంతో ఉపయోగకరం. ఈ చక్రాన్ని చూసి పిల్లలు మొదలు పెద్దల దాకా రాగాలను కీబోర్డ్ సహాయంతో సులువుగా వాయించగలుగుతారు . కొత్తగా పాటలకు సంగీతం సమకూర్చ గలుగుతారు దీని సహాయంతో.

72 మేళకర్త రాగాలను తేలికగా నేర్చుకోవటానికి వీలుగా ఈ చక్ర నిర్మాణం జరిగింది. ఈ చక్రాన్ని రెండు భాగాలుగా విభజించారు. ఒక్కోవైపు ఆరు చక్రాలుంటాయి. తిరిగి ఒక్కో చక్రంలో 6 రాగాలుంటాయి. ఆ రాగాల మూర్చన, వాటి స్వర స్థానాలు కీబోర్డ్ మీద చుక్కల (డాట్స్) రూపంలో సూచించి వుంటాయి. దీనిని చూడవచ్చు, స్పృజించవచ్చు, అనుభూతి పొందవచ్చు, దృశ్యీకరణ చేయవచ్చు, సులువుగా గుర్తుపెట్టుకోవచ్చు.

సంగీతం గురించి ఏ మాత్రం తెలియని వారు కూడా ఈ చక్రాన్ని చూసి అందులో రాగా లను చుక్కల ఆధారంతో కీబోర్డ్ పైన వాయిస్తూ ఎంతో తేలికగా నేర్చుకోవచ్చు. ఈ చక్రంలో 'కర్నాటక' రాగలే కాకుండా, 'హిందుస్తానీ' రాగాలు, 'వెస్టర్న్ స్కేల్స్' కూడా ఉంటాయి. ఈ వెస్టర్న్ స్కేల్స్‌తో, కర్నాటక రాగాలను అనుసంధానం చేస్తే తేలికగా నేర్చుకోవచ్చని భావించి ప్రాక్పశ్చిమ సంగీతాలను అనుసంధానం చేస్తూ ఈ సంగీత చక్రాన్ని రూపొందించారు.

ఈ చక్రాన్ని కర్నాటక సంగీత విద్వాంసులైన డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారికి అంకితం ఇచ్చారు రమేష్. ఈ చక్రాన్ని 'ప్రిన్స్ రామవర్మ' వారి శిష్యులకు పరిచయం చేసి వారిని ప్రోత్సహించారు. డా. ఎస్.పి. బాలసుబ్రమణ్యంగారు, శ్రీ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌గారు, శ్రీ ఇళయరాజాగారు, ఎస్.పి. శైలజగారు, ఎం.ఎస్. విశ్వనాథన్‌గారు, శ్రీ వీణాపాణిగారు, డా॥ అబ్దుల్ కలాంగారు ఈ చక్రం రూపొందించినందుకు రమేష్‌ని ఎంతో ప్రశంసించారు.

ఈ చక్రానికిగాను రమేష్‌కి 'బెస్ట్ ఇన్నోవేటివ్ ఎక్సెలెన్స్ టీచింగ్' అవార్డ్ పద్మభూషన్ డా॥ యష్‌పాల్‌గారు ఢిల్లీలో ఇచ్చారు. మైసూర్ దత్తపీఠం 'శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ' ఈ చక్రాన్ని చూసి రమేష్‌ని ఎంతో అభినందించి వారి ఆశీర్వచనాలు అందించారు.

ఈ చక్రాన్ని తయారుచేయటానికి ఇంకో ముఖ్య కారణం రమేష్ వారి శ్రీమతితో కలిసి 'ఫేసెస్' ( ఫుడ్, ఎయిడ్, క్లోథింగ్, ఎడ్యుకేషన్, షెల్టర్) అనే సంస్థ పెట్టి కొన్ని సంవత్సరాలుగా అనాథ పిల్లలకు సహాయం చేస్తున్నారు. ఈ చక్రం ద్వారా వచ్చిన డబ్బుని వారు అనాథ పిల్లల అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ✽

## బుద్ధి పరిధి

శ్రీదేవి సురేష్ కుసుమంచి

అతను పట్టిన కుందేటికి
మూడే కాళ్లంటూ
లక్ష్మణ రేఖ గీసుకుని
ఒంటి కాళ్లపై నిలబడితే
అధరములపై చిరునవ్వు
నృత్యము చేస్తుందా...
సూర్యకిరణానికి ముందే
శృతి చేసుకున్న కోడి కూతని
మన శ్రవణేంద్రియాలు ఆస్వాదించగలవా..

అహాన్ని అధఃపాతాళానికి
వివేకముతో తొక్కి పాతరేస్తే
మీ సొమ్మేమి పోదు...

ఎదుటి వారి మాటలో
వికసించే భావాన్ని
నిలకడగా అర్థం చేసుకునే
రాజీ అనే అద్భుతమైన
పరిమళం వెదజల్లే
ఓ సున్నితమైన పుష్పం మనసున వికసించి...
పలువురిలో నిన్ను ఉన్నత స్థానములో నిలబెడుతుంది.

రాజీ పడటమంటే
తల తాకట్టు పెట్టడమో!
ఒకరికి పాదాక్రాంతమవ్వడమో కాదు!
నీ హృదయాన్ని ఆవరించే
బుద్ధి వికాస పరిధి పెరిగిందని అర్థం.



# అమ్మా! అమ్మా!

కె. శివారెడ్డి

కళ్ల కింద బావులేర్పడతాయి
మొగ్గల్లా ముఖం మీదకి పొడుచుకొచ్చి విప్పారిన కళ్ళు
ఇప్పుడు బావిలో పడిపోయిన మట్టిముంతలు
సూర్యోదయం మీద లేత తమలపాకులా నవనవలాడిన
ముఖం నేడు అనూహ్య అకాల జీర్ణపత్రం
ఒకప్పుడు అన్ని కాలాలూ మిళితమై
ఆమె ముఖంలో లాస్యం చేసేవి
అప్పుడామెకి చిగిరించటమొక్కటే తెలుసు
సారవంతభూమిలా పరిమళించేది, విత్తనమే కాదు
వేలుబెట్టినా మొలకెత్తుతుందేమోనని భయం వేసేది
ఉదయంపూట అలా కొండలమీంచి ఉద్యానవనాల మీంచి
కదిలొచ్చే నీలిమేఘాల గుంపును చూస్తే తెలిసేది ఆమెంటే ఏమిటో–
కాలికింద కదిలిపోయే రోడ్డు కానీ
చేయి కింద జారిపోయే నీళ్ళు కానీ
ఒక ఉన్మత్త ఆనందపారవశ్యంతో స్వర్గారోహణ కన్నట్టు
కదను తొక్కేవి–
ప్రపంచం ఒక అద్భుతపక్షై తన చుట్టూ తిరిగేది
పగటి ఎండలూ వెన్నెల రాత్రిళ్ళూ కలగలిసి ఒక వినూత్న కాంతిగా
మారి ఆమె అనే లోయంతా పర్చుకునేవి
వేనవేలుగా చిన్నపిల్లలనే తోటలన్నీ ఆమె నిండా దరహసించేవి
ఏ గుడి వద్దో, మజీదు వద్దో ఒక్కసారిగా లేచిన పావురాల
గుంపులన్నీ ఆమె కళ్ళల్లో కదలాడేవి–
తెల్లవారుఝామున నాలుగ్గంటల మహానగరంలా ఉండేది
కాలువకట్ట మీదుగా పరుగెత్తే టెలిఫోను తీగలా నిత్యం
విచిత్రనాదం చేసేది–
అన్ని పొద్దుటిపూటల అన్ని సాయంకాలాల నిర్మలానందోత్సాహాల
జలతరంగిణి ఆమె–
ఇప్పుడేముంది
మధ్యబిందువు నుంచి అన్నివైపులకి అనేక ముఖాలుగా
చీలిపోయి వాసనా, రుచీ లేని ఒకానొక విచిత్ర ముకురపుష్పం
ఎన్నాళ్ళ కిందో గోడమీద రాయబడి లీలగా ఛాయ మాత్రమే
మిగిలిపోయిన ఉద్రేకపూరిత గొప్ప పోరాట నినాదం–
పోయే రైలు అద్దంలోంచి చూస్తే వెనక్కి మరీ మరీ వెనక్కి
జరిగిపోయే అనేక గ్రామాల అస్పష్ట అమాయకపు రూపురేఖ
ఎప్పుడో ఏ నక్షత్రం నుంచో బయల్దేరిన కిరణం భూమిని చేరక
అలానే మార్గమధ్యంలో నిలిచిపోయినట్లు–
ఇప్పుడు ఖాళీకుండీలు మాత్రమే మిగిలిన ఒకప్పటి అద్భుతమైన
మృదులాంకుర తరళ సౌందర్యరాశి గొప్ప నర్సరీ–
చల్లని నీటిగాలిలా ప్రసరించిన తల్లి, పరవశింపజేసిన తల్లి,
నేడు విస్తీర్ణ యిసుక సముద్రాల సామ్రాజ్యం– పైకప్పు కూల్తుంటే–
వాకిళ్లూ, కిటికీలూ పీక్కెళ్లిన శూన్యనేత్రాల గృహం
ఆపక్కా ఈపక్కా తెగ్గొట్టబడి, విసర్జించబడిన రోడ్డు–
ఆమెకందరూ ఉన్నారు, తల్లిదండ్రులూ, బంధుకోటి, భర్తాపిల్లలూ–
ఎందరున్నా ఏకాకిగా మిగిలిపోతున్న ఈ దేశం ఆడది ఆమె
అందరి జన్మలకూ అభివృద్ధికీ కారణభూతమైన ఆమె ఆమెగానే
మిగిలిపోతుంది.
అందరి అవసరాలు తీర్చుతూ ఎవ్వరికీ చెందని ఆదిమతల్లి
యుగయుగాల పవిత్ర దాసి–
లోతు తెలియని శారీరక శ్రమల మానసిక సంక్షోభాల సంకీర్ణ
మహాటవీ!
నా మొత్తం శరీరాన్ని రెండు చేతులుగా మార్చి నమస్కరిస్తున్నాను
తల్లీ!
సమస్త ప్రపంచాన్నీ నీ అరచేతుల్లోకి తీసుకుని చాచి ఒక్క
లెంపకాయ కొట్టు తల్లీ
అఖిల పురుష ప్రపంచాన్ని నీలో తన వికృతపుటాకారాన్ని
దర్శించనీ– దర్శించనీ

*మోహనా! ఓ మోహనా!*
*22 నవంబర్ 1987*

# సమాజం - సంసారం - ఓ స్త్రీ

ఉండవిల్లి సుజాతా మూర్తి



'స్త్రీ' పాత్ర గురించి సమాజంలో భిన్నాభిప్రాయాలున్నాయి. సొసైటీలో ఆడవాళ్లు స్వేచ్ఛగా తిరగడం, లేదా మసలడంపై పూర్వంరోజుల్లో తప్పు భావన ఉండేది. కానీ నేడు 'తరాలు-అంతరాలు' తద్వారా 'అంతరంగాలు' మారి విధినిర్వహణ నిమిత్తమైన, లేక జీవితంలో విభిన్న రంగాలలో అభివృద్ధి పొంద డానికీ, రాణించడానికీ 'స్త్రీ' ఇంటినించీ బయటకు రావడం జరుగుతోంది. ఒకసారి ఇంటి నాలుగుగోడలు దాటి బయట వ్యక్తులు, వాతావరణంలో కొంతకాలం గడపడం దినవారీ చర్యలో భాగమైపోయింది నేటి తరం ఆడవాళ్లకు. కాలు బయటపెట్టేవరకు పనీ పాట చూసుకుని, బయట నుండి కూడా కుటుంబసభ్యులకు తరుచుగా ఫోన్లు చేసి గైడ్ చేస్తూ, తిరిగి వెళ్లిన దగ్గర నుండి మరల రంగంలో దిగి... సతమతమవడాన్ని సంతోషంగా స్వీకరించేదే సహజ స్త్రీ.

'స్త్రీ' పాత్రను మరోకోణంలో నుండి ఆలోచించి చూస్తే పాతతరం కంటే నవతరం వారే ఇంటాబయటా శాండ్విచ్‌లు అయిపో తున్నారు. కారణం ఇంటి భాద్యతలు నిర్వర్తిస్తూ బయట వివిధ రకాల మనస్తత్వాల మనుషుల మధ్య ఆచితూచి వ్యవహారిస్తూ ఏదో ప్రగతి, పురోభివృద్ధి సాధించాలనే తపనతో మానసికంగా, శారీరకంగా అలిసిపోతోంది. కారణం జగద్వితం-పోటీతత్వం పెరగడం. ఒకరిని మించి ఒకరు విద్యా, ఉద్యోగం మీడియా, పత్రికారంగం, బ్యాంకింగ్, ఉపాధ్యాయ, కంప్యూటర్, రాజకీయ, సేవా, కళారంగాలలో ఉన్నతస్థానానికి చేరుకోవాలని ఆరాటపడేలా చేస్తున్నాయి.

'స్త్రీ' ఇదివరకు వండి వార్చడం అతిథి అభ్యాగతులను ఆదరించడానికి అంకితమయ్యేది. నేడు ఫాస్ట్ ఫుడ్స్, రెస్టారెంట్ల పుణ్యమా అని గెట్ టు గెదర్లు, ఫంక్షన్లు జరిపినా ఆధారపడటం కల్చర్ అయిపొయింది. స్వహస్తాలతో చేసి పెట్టకుండా తృప్తి గురించి ఆలోచించడంలేదు. దానివల్ల ఇవాళా రేపు పడతులు ఇతర వ్యాపకాలేమైనా కోరుకుంటున్నారు. కాబట్టి సొసైటీయే సొసైటీలో స్త్రీ పాత్రకే సోర్స్‌గా మారింది. అగ్నికి ఆజ్యం అన్నట్లుగా తండ్రి లేదా భర్త, ఆఖరికి పిల్లలు ఇలా స్త్రీ పాత్ర చుట్టూ ఉన్న ప్రభావిత పాత్రలు ఆడవారి అంతర్గతాన్ని బలపరుస్తున్నాయి.

'స్త్రీ' ని హోమ్ మేకర్ అని చెప్పుకోడానికి ఇష్టపడే భర్తలకంటే ఫలానా ఉద్యోగస్తురాలని చెప్పుకోవాలని అంతెందుకు పిల్లలు కూడా... బహుశా ఇదే కోరుకుంటున్నారనిపిస్తోంది. లేని పక్షంలో బయటకు వెళ్తే మనకు టూవీలర్, ఫోర్ వీలర్లలో ఎక్కడ చూసినా ఆఫీసుల్లోనూ రాజకీయాల్లో కూడా ఇంత ఎక్కువ సంఖ్యలో తారస పడరేమో!!! కాకపొతే ఈ పరంపరలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తు న్నారు. ఎంతసేపూ పురుషులతో పోటీ పడాలనే తాపత్రయంలో శారీరకంగా తమ శక్తిని పరిధిని పరిగణలోకి తీసుకునే తీరుబడి లేదు.

'స్త్రీ' వివాహానికి ముందు తండ్రి, పెళ్లి అయిన పిదప భర్త, అన్ని దశల్లోనూ ఇతర కుటుంబ సభ్యులూ... ఇలా తన చుట్టూ ఉన్న వారికి ఒకింత అన్యాయం చేస్తూనే బయట నెగ్గుకొస్తోంది.

దాన్నే బేలన్స్ చేసుకోగలిగితే ఆనందం. ఇంట గెలిచి రచ్చ గెలవమన్నట్లుగా రీ ప్లేస్‌మెంట్ లేని తన పాత్రకు కూతురైనా భార్య అయినా, కోడలైనా పూర్తి న్యాయం చేకూర్చిన రోజున మరింత ఆనందం.

'స్త్రీ' లలో మరో రకం ఉన్న డబ్బును ఎలా ఖర్చు చేయాలా అనే పనిలో నిమఘ్నమై లేడీస్ క్లబ్బులు, మహిళా మీటింగులు, అంటూ సమాజంలోకొచ్చి సమయం, డబ్బులు తనవారి అవసరాలను, ఆనందాల్నిపణంగా పెట్టి టైం పాస్ చేసుకోవడం గర్వంగా భావిస్తున్నారు తప్పనిసరైధనార్జనకు బయటకొచ్చి పనిచెయ్యడం ఎంత సబబో పైన పేర్కొన్న విషయం గర్హనీయం కాదు.

సముద్రానికి వెళ్లినపుడు పెద్ద కెరటాలు వొచ్చినపుడు ఇసుకలో బాగా పాదాలు దూర్చి స్టెబిలిటీ కోసం ఎలా స్టాండవుతామో మరి పద్ధతులను పాటించేవారిని వెనక్కు లాగాలని చూసే వారి విషయంలోనూ అదే పాటిస్తే చాలు. కాబట్టి కొసమెరుపుగా 'సమాజం-సంసారం ఒక స్త్రీ' కొద్దిమార్పులు జరిగితే అదే మూడింటికి ఏకైక రక్షణ కవచం. ❃

## అంతర్ముఖం

కిరణ్ పసునూరి

కాలచక్రము మాయా అంత అభూతకల్పనే
కాదిలే కాలంతో పాటు
కౌమారం యవ్వనం గృహస్తం వృద్ధాప్యం
వద్దంటే వచ్చే మార్పులు
పేద గొప్ప కులం బీద
ఎవ్వర్నీ వదలని కాలం
కాలంలో కలిసేదెప్పుడు
ఈ ప్రశ్నే అంతర్యుద్ధం
నీలో నాత్మలో
ఏదయితే సత్యమో దానికే దూరంగా
చంచలమైన దుర్భరమైన దుర్భిక్షమైన
ఈ జీవం మరణమే సత్యమైనప్పుడు
అలజడి ఆగేదెప్పుడు మృతువుని ముద్దాడే అప్పుడు
నా నిష్క్రమణ సత్యమైనప్పుడు
ప్రతి ఒక్కరి ఊపిరిలో శ్వాసనై
ఆలోచనలో ఆత్మ అయ్యినపుడు
ఏమో ఏదో సాధిద్దామని
నా దేహము ప్రశ్నస్తుంది
గుండెల్ని పిండేసే బాధ ఉన్న
గత కాలం జ్ఞాపకాలు అస్తమిస్తున్న
మస్తిష్కములో రేగే అలజడి
ఉస్వాశాస నిష్వాసని వదలి
దేహము పక్కనే నిల్చుని చూస్తుంటే
నా దేహమేనా ఇది నిర్జీవమైనది
బుడి బుడి నడతల నుండి ఎదిగిన శరీరం
అచేతమైనపుడు కదా చైతన్యం కలిగింది
ఆత్మకి అంతరమధనము అయ్యినప్పుడు
ఈ నిర్జీవమైన దేహములో చచ్చి
పాతిక సవత్సరాలు అయినది
ఇప్పుడీ ఎందుకు అంతర్ముఖం
ఒక్కసారి చర్నకోల్ దెబ్బ
మనసు నచ్చనిది చేసినప్పుడు ఎప్పుడో కదా
ఆత్మాభిమానం అవమానపడ్డపుడు
బ్రతుకు ఎందుకు రా శివ అని శివోహం
పంచభూతాలు నాలో అద్వితం అద్వైతం
ఉషస్సు ఇంద్రధనస్సు అన్ని వెలుగులు
నాలో నేనే
మరొక్కసారి దేహముపై మోహము
కృతజ్ఞతగా నా ఆత్మ
నా అన్నది ఎవరని నా దేహము ఎలుగెత్తి
ప్రశ్నస్తుంది
అవమానం అహం: రాగద్వేషాలు నన్ను
ఏమి చేయలేనప్పుడు
నా ఆత్మ
కాల్చే కట్టలపై కాలుస్తున్నపుడు నా
దేహం ప్రశ్నిస్తుంది
చివరకు మిగిలింది ఏమి అని
ఆత్మజ్ఞానం
అనుభవించింది ఎప్పుడు అని
ఆత్మ కొత్త కొత్త లోకాలకు అనిర్వచించని
ప్రయాణం ఒక మహా ప్రస్థానం ముగిసింది
నా నిష్క్రమణ ఒక సత్యం
నా జ్యాపకాలు నీలో నేను
ఒక నిర్వేదం
ఒక నిర్లిపతత

కథ

# మొక్కుబడి

శ్రీనివాస్ పదల్లపత్తి



"ఇంక రెండు రోజులే ఉంది సత్యనారాయణ వ్రతము, దశ దానాలకు. ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి. ఆ లాప్‌టాప్ పట్టుకుని కూర్చోకపోతే లేచి రెడీ అయితే మార్కెట్‌కు వెళ్లాలి. పెట్టుడు బట్టలు, ఆవును కొనాలి. పురోహితుడను పిలిచి కార్యక్రమానికి కావాల్సిన సామాన్ల లిస్ట్ రాయించి అవి తెచ్చుకోవాలి, వంట మనిషిని పురమాయించాలి... లెండి చాలా పనులు ఉన్నాయి," అంది సువర్చల, గంగాధరంతో.

"అరే... ఆగు ఏమిటా కంగారు. ఇది స్మార్ట్‌ఫోన్ కాలం. ఎడ్లబండి కాలం కాదు. ఇప్పుడు చూడు..." అని గంగాధరం తన సెల్‌ఫోన్ తీసి స్పీకర్‌లో పెట్టి ఇంటి పురోహితుడు అయిన విశ్వనాధంగారికి ఫోన్ చేసి వ్రతమునకు, దశదానాలకు కావాల్సిన సామాగ్రి మీరే ఏర్పాటు చేసుకోమని అడుగుతాడు, ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు గూగుల్ పే చేస్తాను అని అంటాడు. అలా కాదండి మీరే ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది అన్నా వినక పోవడంతో కాదనలేక సరే అంటారు విశ్వనాధంగారు. గంగాధరం వరసగా వంటవారికి, షామియానావారికి ఫోన్ చేసి కాంట్రాక్టు ఇచ్చేస్తాడు. తన మిత్రుడికి ఫోన్ చేసి ఆవును కొని తీసుకురమ్మని చెప్పేస్తాడు. అలా అన్ని పనులు ఫోన్‌లోనే ముగిస్తాడు.

"చూసావా ఒకరోజు అంతా కష్టపడినా అవ్వని పనులను ఒక పావుగంటలో చేసేసాను," అన్నాడు గంగాధరం గర్వంతో.

"అంత బడాయిపోకండి మన పని మనం చేసుకోవాలిగాని ఎవరికో అప్పచెప్తే వారు మనసు పెట్టి చేస్తారా?" అని అమాయకత్వంతో ప్రశ్నించింది సువర్చల.

"ఎలా చేస్తేనేమి పని అయ్యిందా లేదా అని గంగాధరం అడుగుతుండగా..."

"అమ్మా నీ చాదస్తంతో నాన్నని విసికించకు," అంటూ కాలేజీకి వెళ్తున్న స్రవంతి నాన్నకు సపోర్ట్ గా మాట్లాడింది.

"ఎప్పుడూ నువ్వు నాన్న పక్షమే కదా," అంది సువర్చల.

"అమ్మా నువ్వు 1990లోనే ఉండిపోయావు. ఇంకా నీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అవ్వలేదు."

ఈ మాటకి మూతి ముడుచుకుంది సువర్చల.

"లేకపోతే ఏమిటమ్మా ఈ కాలంలో కూడా వెళ్లటం, వెతకటం తెచ్చుకోవటం ఏమిటి? ఇప్పుడు అంతా స్మార్ట్‌మయం. నువ్వు మారాలమ్మా," అని ఉచితాసలహా ఇచ్చింది స్రవంతి. "మరి కాలేజీకి వెళ్లొస్తాను. బాయ్ నాన్న, అమ్మ... మామ్మ... వెళ్లొస్తా..." అని దగ్గర ఉన్న మామ్మ చెవిలో చెప్పింది, చెవి మిషన్ సరిచేస్తూ.

"సర్లెండి ఎప్పుడు నా మాట విన్నారు గనుక..." 'సాఫ్ట్‌వేర్ మారినా కంప్యూటర్ మారదు అన్నది వీళ్లకి ఎప్పుడు తెలుస్తుందో ఏమో,' అని మనసులో అనుకుంటూ, "రండి అత్తయ్యగారు మీరు టైంకి తినకపోతే షుగర్ తగ్గిపోతుంది."

"అయ్యో నా మతిమరపు మండా... మరి పెట్టుడు బట్టలు మాట ఏమిటి?" అంటూ

కంగారుగా వచ్చి అడిగింది భర్తను సులోచన అత్తగారి భోజనం అయ్యాక.

"కంగారుపడకు దానికీ నా దగ్గర సొల్యూషన్ ఉంది. మనం ఎక్కడకీ వెళ్లక్కర్లేదు... ఇప్పుడే బట్టలు నీ ముందే ఉంటాయి."

"ఎలా?" అని ఆశ్చర్యంగా అడిగింది సువర్చల. "మళ్లీ ఎవరికైనా ఫోన్ చేసి కదిలే బట్టలకొట్టు రప్పిస్తారా? లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేస్తారా?" అని అడిగి ఒక నిమిషం ఆలోచించసాగింది. ఎలా తెస్తారో తట్టక తనలో తానూ మాట్లాడుకోవటం మొదలు పెట్టింది.

'ఆన్‌లైన్‌లో అయితే వారం పడుతుంది మరి వెంటనే ఎలా వస్తుందబ్బా...' అని దీర్ఘంగా ఆలోచించసాగింది. కంగారు పడకోయ్ అని గంగాధరం ఏదో చెప్పబోతోంటే ఇంతలో ఫోన్ రింగ్ అయ్యింది.

"ఒరేయ్ గంగాధరం నేను రాంబాబుని. అర్జెంటు పని వచ్చి రేపు ఉదయాన్నే ఊరు వెళ్తున్నాను. నేను ఆవు విషయం తెలుసున్న వ్యక్తికి చెప్పాను. అతను వ్రతం టైంకి తెచ్చేస్తాడు. ఏమైనా సమస్య వస్తే నాకు ఫోన్ చెయ్యి. అతని నెంబర్ నీకు వాట్సాప్ చేస్తాను," అని అనటంతో సరే అన్నాడు గంగాధరం ఫోన్ పెట్టేస్తూ.

"బీరువా తాళం ఇలా ఇవ్వు," అని అడిగాడు గంగాధరం సువర్చలను. సువర్చల తన పరుపు కింద దాచిన తాళాల గుత్తి తీసి ఇచ్చింది. బీరువా తెరచి ఒక అరలో దాచిన పెట్టుడు బట్టలు, ఫాంట్, షర్టుగుడ్డలు, చీరలు, జాకెట్ గుడ్డలు తీసి పరుపుమీద పడేసాడు గంగాధరం.

"ఇదేమిటండి ఇవన్నీ మీకు,నాకు పెట్టిన పెట్టుడు బట్టలు. మీరు బాలేదు కుట్టించుకోను అంటే దేనికైనా ఉపయోగ పడతాయి అని దాచాను. ఇవే పెట్టుబడి బట్టలుగా పెట్టడం భావ్యం కాదండి. అంచు ఉన్న బట్టలు పెట్టాలి తప్పించి ఇవి పెట్టకూడదండి," అంది సువర్చల.

"మరి ఈ బట్టలు ఎవరు పెట్టారు ఎప్పుడు పెట్టారో చెప్పు," అడిగాడు గంగాధరం.

భర్తకు ఎలా నచ్చచెప్పాలో తెలియక, "కాదనను వాళ్లు చేశారని మనం చేయటం భావ్యం కాదు. మనం భక్తితో చెయ్యాలి తప్పించి మొక్కుబడిలా కాదండి. ప్రేమతో పిలిచి ఆప్యాయతతో వారికి భోజనం పెట్టి మంచి బట్ట పెట్టి ఆనందంతో పంపాలిగానీ ఏదో పిలిచాము, పెట్టాము, పంపించాము అంటే చేసుకున్న వ్రతముకు, దానముకు ఫలితము ఎలా వస్తుందండి. అది భక్తి ఎలా అవుతుందండి. మనసుతో చేసేది భక్తి గాని, ఏదో చేసాము అన్నది మొక్కుబడి అవుతుందండి."

సులోచన మాటలు విసుగ్గా ఉన్నాయి గంగాధరంకు. మనం చేసేది తంతు అవుతుంది అని ఒకింత ఆగ్రహంతో చెప్తుంది గంగాధరంకు. ఎంతో ఓపికతో విన్న గంగాధరం ఎప్పుడూ పల్లెత్తు మాట మాట్లాడని సులోచన ఎందుకు ఇంతలా చెప్తోంది అని ఆలోచించకుండా, "ఆపుతావా నీ ప్రవచనము..." అని కోపంగా అనేసి తన గదిలోకి వెళ్లిపోయాడు గంగాధరం.

"అంకుల్ 'ఆవు'ను ఎప్పుడు తీసుకువస్తారు. వ్రతం మొదలైపోయింది తొందరగా రండి," అని స్రవంతి రాంబాబు ఇచ్చిన ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి అడిగింది.

ఇంతలో టెంట్లు వేసేవాడు లేట్‌గా వచ్చి. తాడు మర్చిపోయాను వెళ్లి తీసుకొస్తాను అని అమాయకంగా అడిగాడు



స్రవంతిని. అనుకున్న పనులు అనుకున్నట్టు జరగకపోవటంతో కోపంగా ఉన్న స్రవంతి చిర్రు ఎత్తుకొచ్చి ఉన్నదానితో ముందు ఒక పందిరి వెయ్యి లేకపోతే డబ్బులు తగ్గించి ఇవ్వవలసివస్తుంది అని గర్జించటంతో వెంటనే షామియానావాడు తన సెల్‌ఫోన్ తీసి ఆ తాడు పట్టుకురారా బాబు... అని ఎవరికో పురమాయించాడు.

"అమ్మా స్రవంతి కాఫీ నీళ్లు అయినా పొయ్యవే, టిఫిన్ మాట దేవుడెరుగు. మీ మావయ్యకు బీపీ బిళ్ల వేసుకునే టైం అయ్యింది," అని స్రవంతి అత్తయ్య జాలిగా అడిగింది.

అత్తయ్యా వచ్చేస్తోంది అని వెంటనే కేటరింగ్ రామయ్యకు ఫోన్ చేసి అసహనాన్ని వ్యక్తం చేసింది. అప్పుడే అక్కడకు వచ్చిన పురోహితుడు ఆవు వచ్చిందా? అంటూ అడిగారు. వచ్చేస్తోందండి అని స్రవంతి ఫోన్ తీసి ఆవు పట్టుకొచ్చే వాడికి మళ్లీ ఫోన్ చేసింది. నీళ్లు లేవని, పాలు లేవని, కూల్డ్రింక్స్ కావాలి అని ఒకరి తరువాత ఒకరు అడగటంతో ఉక్కిరిబిక్కిరి అయ్యి పరుగులు పెడుతోంది స్రవంతి. అవధానం చేస్తున్నట్టు వుంది స్రవంతికి. లెక్కలలో 90 శాతం తెచ్చుకున్న స్రవంతికి ఇప్పుడు వస్తున్న సమస్యలను సాల్వ్ చెయ్యలేక సతమతమైపోతోంది..

వ్రతము, దశదానాలు పూర్తి అయ్యాయి. భోజనాలు టైం అయ్యింది.

"ఏమిటే అంత డల్‌గా ఉన్నావు," అంది స్రవంతి బెస్ట్ ఫ్రెండ్ అప్పుడే అక్కడికి వస్తూ.

"ఓపిక లేదు. పైపెచ్చు కడుపు నకనకలాడిపోతోంది. వచ్చిన గెస్ట్స్ భోజనం చేస్తేగాని చెయ్యకూడదు అని నాన్న చెప్పారు. కోల్పోతున్న శక్తిని మంచినీళ్లతో నింపుతున్నాను. పొద్దున్న నుండి పనివాళ్ల క్రమశిక్షణారాహిత్యాన్ని తలచుకుంటూ ఉంటే ఆవేశం వస్తోంది," అని రాని చిరునవ్వును తెచ్చుకుని చెప్పింది స్రవంతి తన స్నేహితురాలికి, మనసులో, తన అమ్మ మీద తనకు ఉన్న అభిప్రాయాన్ని మార్చుకుంటూ.

"ఏమే స్రవంతి ఇటురా..." అని మామ్మ పిలిచింది.

"ఏమైంది మామ్మ..." అని గదిలోవున్న మామ్మ దగ్గరకు వెళ్లింది.

"ఏమైయింది అని అడుగుతావేమిటే. నాకు షుగర్ తగ్గుతున్నట్టుగా ఉంది భోజనం తీసుకువస్తావా..." అని అడిగింది విపరీతమైన ఆకలి తట్టుకోలేక గంగాధరం తల్లి.

"ఒక్క పదినిముషాలు.. అయిపోయింది...' అని మామ్మను సమాధానపరచి అక్కడినుండి భోజనాల దగ్గరకు వెళ్లింది స్రవంతి. వచ్చిన అతిథుల భోజనం ముగిసింది కానీ అన్ని ఆకుల లోనూ చాలా పదార్థాలు వదిలేశారన్నది గమనించింది స్రవంతి.

వచ్చిన ముఖ్యమైన అతిధులకు, బంధువులకు బట్టలు, గిఫ్ట్ పాకెట్స్ ఇస్తూ వారికి నమస్కారం చేస్తున్నాడు గంగాధరం. కొంత మంది బంధువులు, అతిధులు బయలుదేరి వెళ్లిపోతూ స్రవంతి ఇచ్చే తాంబూలము తీసుకుని వంటలు చాలా బాగున్నాయి అని చెప్పి వెళ్లిపోతున్నారు. వారు మొహమాటంతో అలా చెప్పారు అని గమనించింది స్రవంతి. ఇంతలో స్రవంతి ప్రాణ స్నేహితురాలు భోజనం చేసి తాంబూలం తీసుకోటానికి వచ్చి స్రవంతి చేతిలో ఉన్న కిళ్లీ తీసుకుని ఒక్కసారి ఇలా రా అని స్రవంతిని ప్రక్కకు తీసుకుని వెళ్లి, "వంటల్లో కారము, ఉప్పు, మసాలా ఎక్కువగా ఉన్నాయి నువ్వు చూసుకు తిను. అసలే నీకు కారము ఎక్కువ అయితే తట్టుకోలేవు," అని చెప్పి వెళ్లిపోయుంది.

ఇంకా గంగాధరం కుటుంబం, కొంతమంది బంధువులు భోజనానికి ఉన్నారు. వారికి భోజనము వడ్డిస్తున్నారు కేటరింగ్ సిబ్బంది. బాగా ఆకలి మీద ఉన్న స్రవంతి బామ్మగారు, స్రవంతి కారము, ఉప్పు, మసాలాలు ఎక్కువగా ఉన్నాయి అని గమనించక ఏమీ మిగల్చకుండా గబగబా తినేశారు. భోజనము అయ్యాకా ఉన్న బంధువుల్లో సగంమంది వెళ్లిపోయారు. ఇంక గంగాధరం చెల్లెలు, బావగారు, పిల్లలు, గంగాధరం వరసకు పెద్దనాన్నగారు, సువర్చల అన్నయ్య, వదినగారు ఉన్నారు. సాయంత్రం వెళ్లటానికి నిర్ణయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు.

"అమ్మా... కడుపు ఉబ్బరంగా ఉంది నడవలేకపోతున్నాను," అని బాధపడుతున్న స్రవంతిని చూసి సువర్చల జీలకర్ర తెచ్చి నమలమని ఇచ్చింది. నమిలిన స్రవంతికి ఏమి తగ్గలేదు.

"నొప్పి కూడా వస్తోంది అమ్మ," అని అంటుండగా వెంటనే గంగాధరం తన దగ్గర ఉన్న ఈనో ప్యాకెట్ చింపి నీళ్లలో కలిపి తాగిస్తాడు స్రవంతికి.

కొంచంసేపటికి బ్రేవ్... బ్రేవ్... అని త్రేన్చి పెద్ద వాంతు చేసుకుని స్థిమిత పడుతుంది స్రవంతి.

ఇంతలో గంగాధరం చెల్లెలు కంగారుగా అక్కడకు వచ్చి, "అమ్మకు తల తిరిగిపోతోంది అని అంటోంది అన్నయ్యా..." అని కంగారుపడుతూ చెప్తుంది గంగాధరానికి.

వెంటనే గంగాధరం తెలిసివున్న ఆటో అతనికి ఫోన్ చేసి రమ్మని చెప్తాడు.

ఆటో గుమ్మంలో ఆగుతుంది. గంగాధరం బావగారు, గంగాధరం, తల్లిని తీసుకుని ఆటోలో ఆసుపత్రికి తీసుకువెళ్తారు. వెనక్కాలే మిగితావారు హాస్పిటల్‌కు బయలుదేరుతారు.

"ఏమి పర్వాలేదండి కొంచం బీపీ ఎక్కువైయింది. గ్యాస్ట్రిక్ ప్రాబ్లెమ్ కూడా తలెత్తింది. ఈరోజు ఆబ్సెర్వేషన్‌లో ఉంచుతాను," అని సిస్టరుకు ఏమేమి మందులు వాడాలో రాసి వెళ్లిపోతాడు డాక్టర్.

అందరూ ఊపిరి పిలుచుకుంటారు. సరే మేము ఉంటాము అని మిగితా బంధువులు తమ ఊర్లకు బయలుదేరుతారు పెద్దావిడ జాగ్రత్త అని చెప్తూ.

రాత్రి 11 గంటలకు రూమ్ బయట ఒంటరిగా కూర్చుని ఉంది సువర్చల. తల్లికి కావాల్సిన పాలు, పళ్లు తీసుకుని వచ్చాడు గంగాధరం. సిస్టర్ చెప్పిన మందులు తీసుకువచ్చింది స్రవంతి డిస్పెన్సరీ నుండి.

ఒంటరిగా కూర్చున్న సువర్చల చేతిమీద గంగాధరం, స్రవంతి చేతులు పడ్డాయి. సువర్చల పైకి చూసింది. మేము తప్పు చేశాము అన్న భావన గంగాధరం, స్రవంతి ముఖములో కనబడింది సువర్చలకు. చిన్న చిరునవ్వుతో వారి తప్పులను క్షమించింది సువర్చల.



## కవిత్వం-నేను

డా॥ మాదిన రామకృష్ణ

మనిషి తనకు అందే కంటే
ఎక్కువ అందడానికి
ప్రయత్నం చెయ్యాలి
లేకుంటే స్వర్గం ఎందుకు?
నూతి చుట్టూరా చెట్లు
పాత వాసనల రహస్య నిద్రల్ని తట్టి
పాతస్మృతుల సుడిగుండాల్ని గాలించి
ఆ తపించే వర్తమానం,శైతల్యాన్నీ
తెస్తాయి చెట్టూ, బావీ
నా అహంకారం పెరిగీ పెరిగీ
పైకి పోతూ ఉంది ఎంతో ఎత్తుకి
నేను కూడా కవినే అనే భ్రమ
పెరగక ముందే ఈ నా సంజాయిషీ
'నేను' అనే వంటరితనం
అందరి మధ్యలోనూ సాగే
వంటరి ప్రయాణం!
కవిత్వం నాకందులో దొరికిన
ఒయాసిస్సులో నీరదమ్
నా సాహితీ బూరను ఊదాలంటే
దానికి అవుపడని ఎన్నో చిల్లులు
శక్తివంచన లేకుండా ఊదుతున్నా
పైకి లేపే 'హీలియం' లేదట నా ఊపిరుల్లో
బూరల్లా గాలిలోకి వదిలేస్తే నా కవిత్వం
వాటిల్లానే ఎక్కడికో కొట్టుకుపోతుంది
రంగు రంగుల దారాలున్న
పత్రికల వాళ్ల ఆధారంతోనో
లేకుంటే నాచేతుల్తోనే వాటిని ఆడిస్తే రచ'యిత''గాడ్ని అవుతా
తుస్సుమంటున్న నా కవితా ఊరువు
నా నిట్టూర్పు గాలులతో పైకి లేవగలదా?
అవకాశపు పంక్చర్లు వేసే వాళ్ల దగ్గర
నా కవితాభక్తికి 'మాట్లు' వేయించనా?
వ్యాసుడికి ఇలాంటి డౌటే వస్తే
నా(దు)రదుడు వచ్చి తీర్చాడట
తాతలు తాగిన నేతులు
నా  వాతం తగ్గిందుకైనా దొరకవు
ఏదో రాసి పారెయ్' మనోప్రభోదం
'సంథింగ్ ఈజ్ బెటర్ దేన్ నథింగ్' ఆంగ్ల ప్రలాపం
'నథింగ్ ఈజ్ బెటర్ దేన్ నాన్‌సెన్స్' నా అంతర్మథనం
దాహం అంతా తీరకపోయినా
ఒయాసిస్సు నీరు మళ్లీ ఊపిరిచ్చింది
ఆలోచనల బాటసారి
వంటరి ప్రయాణమే కవిత్వం

## కొత్త కోణం

శ్రీదేవి సురేష్ కుసుమంచి

ఎన్నాళ్లు..ఇంకెన్నేళ్లు
నీకు నువ్వే
సంకెళ్లు వేసుకుని సంపూర్ణమనుకుని
శూన్య కోణంలో ముడుచుకు కూర్చుంటావు...

నీ జీవిత కోణం
సంపూర్ణం చేయుటకై
అరుణారుణ కాంతులతో
నూతన ఉత్తేజంతో
నీలో చైతన్యం నింపుటకై
నీలో సమాధి చేసుకున్న
చైతన్యశక్తిని మేల్కొలుపుటకై
అశ్వాలపై పరుగులు తీస్తూ
వస్తున్న భానుడి కిరణాలను
నీ సంకెళ్లూ తెంచి ఆహ్వానించు...

నీలో దాగివున్న మేధస్సుతో
సరికొత్త కోణంలో ఆలోచించు...
ఆ కోణం నలుగురికి ఆదర్శమైనట్టు...
నిన్ను... నువ్వు
ఉన్నతంగా మలుచుకో...
నలుగురూ హర్షించేటట్టు...

# పూజ, భక్తి - జీవితం మీద ప్రభావం

అనీల్ కుమార్ ఉప్పల



మన సనాతన ధర్మంలో దేవునిపూజకి విశేష ప్రాధాన్యం ఉంది. ప్రతీ రోజు పూజ చెయ్యడంవల్ల భక్తి భావన ఏర్పడుతుంది, అంటే సద్భావన అని. భక్తిని వివిధ రకాలుగా అంటే సంకీర్తనలతో, మంత్ర / శ్లోక పఠనలతో, గానకచేరీలతో, ప్రవచనాలు వింటూ పరమాత్మని భక్తితో ఆరాధిస్తారు.

పరమ భక్తిభావంలో ఉన్నప్పుడు మన మనస్సు పరమాత్మ లోకి లీనమై తన ఆధీనంలోకి వెళ్లి ఆత్మదర్శనం సులువుగా సిద్ధిపొంది దేవుని కృపకి పాత్రులమయ్యి మన ఇంద్రియాలు, మనస్సు ప్రాపంచిక విషయాలకి, సుఖదుఖాఃలకి అతీతంగా ప్రవర్తించి మనకు మోక్షం సాధనకు దారిచూపిస్తుంది. నిజమైన, నిర్మలమైన భక్తి భావం మనసులోకి రావాలేగాని మానత్వం నిండు కుండలాగా ఉండి సత్య, ధర్మనిష్ఠతో, సుఖశాంతులతో ప్రపంచం నడియాడుతుంది.

పెద్దల మీద భక్తిని గౌరవం అని, భార్య/భర్త మీద ప్రేమ అని, పిల్లల మీద మమకారం ఇలా వివిధ ధర్మాల్లో ఉంటుంది. అందుకే ధర్మో రక్షతి రక్షితః అని శాస్త్రం ఘోషిస్తుంది.

హనుమంతుడికి సీతారాముల మీద నిరుపమాన భక్తి పరాకాష్ఠకి చేరి సర్వకాలాల్లో తను శ్రీరామ నామజపంతో తరించారు. అలాగే ఒక రాజు శ్రీరామ భక్తి పారవశ్యంలో మునిగి తన రాచరికాన్ని త్యజించి రాముడికి దాసుడయ్యాడు. అతనే రామదాసుగా మారిన గోపరాజు. అదేవిధంగా తిరుమలలో హాదీ రామ్ బాబా భక్తికి మెచ్చి వెంకటేశ్వరస్వామి ప్రత్యక్షమయ్యి అతనితో పాచికలాడారు. తదనంతర పరిణామాలచేత, ఆ దేవ దేవుని కార్యనిర్వాణసేవలన్నీ కూడా హాథిరామ్ బాబా చేతుల మీదుగా భక్తి, శ్రద్ధలతో జరగబడ్డాయి. నిజమైన భక్తి మన నిర్మల మైన సద్బుద్ధిని, ఆత్మ చైతన్యాన్ని ప్రసాదించి మంచి నడవడికలోకి దారిచూపిస్తుంది. ఆత్మ చైతన్యం ఉంటే మనం చెయ్యవలసిన స్వకర్మలు, సత్కార్యాలు నిర్విఘ్నంగా ధృడ సంకల్పబలంతో కొనసాగబడతాయి.

మనం కావాలంటే మందు తాగి వ్యసన పరులమవుతాము గాని రోజు కనీసం దీపారాధన చెయ్యాలని తోచదు. శ్రీకృష్ణ పరమాత్మ పత్రం, పుష్పం, ఫలం, తోయం... ఉద్బోధన చేశారు. అంటే ఆకులు, పువ్వులు, పండ్లు, నీరు భక్తితో సమర్పించండి. పంచభక్ష పరవాన్నాలు అక్కరలేదు మన మనస్సు దేవునికి భక్తితో అర్పితంకావాలి. మన చేసిన పాపాలు నివృత్తి చేసుకోవడానికి దాన ధర్మాలు చెయ్యము కానీ కష్టాలు వచ్చినప్పుడు నాకెందుకు రావాలి దేవుడిని నిందిస్తాము. కానీ సుఖసౌఖ్యాలు, లాభాలు వచ్చి నప్పుడు నాకే ఎందుకిచ్చావు దేవుడిని అడగం. మన పూర్వజన్మ వాసనలు బట్టి మన కర్మ ఫలాలు ముడిపడివున్నాయి.

భక్తి పేరు చెప్పి మనం వెయ్యి కొబ్బరికాయలు కొట్టి మూఢ భక్తిని చూపిస్తాం. కానీ మన హింస, మోసం, దగాలన్నీ చేస్తూ ఎవ్వరికీ సేవ చెయ్యం సరికదా చేసేవాళ్లని చెడకొడదాము, ఇంకా మనకి సహాయం చెయ్యనివారిని దూషిస్తాం.

పూజలో ధ్యాన, మంత్ర, జపాలు, హోమాలు ఉండవు పాప ప్రక్షాళన గావించే క్రియలు ఉండవు కానీ పుణ్యఫలం, కార్యసిద్ధి వచ్చితీరాలి. ఇంద్రియాలు నిగ్రహం లేకుండుట చేత మనస్సు చంచలమైన స్థితిలో ఉంటుంది.

ఇంకా సనాతన ధర్మంలో పండగల విషయానికి వస్తే, ప్రతీ పండగకి ఒక విశిష్ఠత ఉంది అది తెలుసుకొని భక్తి శ్రద్ధలతో పాటిస్తే మన జీవితం సార్థకమవుతుంది.

ప్రతీ దేవుని విశిష్ఠత గురుంచి తెలుసుకొని మనలో మంచి లక్షణాలు, గుణాలని పెంపొంచుకొని మన జీవన ఉద్ధతికి ఉప యోగించి మన జీవనగమ్యాన్ని త్వరితంగా చేరుకోవాలి. అంతే గాని మూఢంగా వాదిస్తూ ఇతరుల వృద్ధిని, ఉన్నతిని చూసి ఓర్వ లేక అసూయాద్వేషాలతో బతుకుతూ కాలం వెళ్లబుచ్చకూడదు. ఇతరుల ఉద్ధతికి తోడ్పాటు ఇస్తే మీకు ఏదోక రోజు ఇతరుల నుంచి తోడ్పాటు లభిస్తుంది. ఆపత్కాలంలో ఇతరులకి సహాయం చెయ్యండి, మీ ఆపత్కాలంలో ఇతరుల సహాయం దొరుకుతుంది. దీన్నే కర్మగా నిర్వచిస్తారు. సాధ్యమైనంతవరకు మన కార్యాల న్నిటినీ నిష్కామకర్మలుగా చెయ్యాలి.

మనం ఏదైనా సాధించినా కూడా భక్తితో వినమ్రంగా ఉంటూ దైవకృపకూడా తోడైయ్యిందంటాం. దైవకృప లేకుండా సాదించామనుకున్నా కూడా అది మనకి కలకాలం నిలవనీయ నటువంటి పరిస్థితికి దారితీస్తుంది.

పండగలు. శుభతిథుల్లో, నోముల్లో, ప్రత్యేక రోజుల్లో చేసే భక్తి చింతనలో భాగంగా పూజలు, సంకీర్తనలు, గానకచేరీలు, ఉపవాసాలు. ఆ ఉపవాసాలు మన శారీరక ఆరోగ్యం, మానసిక శుద్ధి, మనో దృఢత్వం ఏర్పరచుకోవడమే కాకుండా మనోదుర్లభం నశించి, శరీరం నుంచి విషతుల్యాలు విసర్జించడం జరిగి మన జీవనం ఆరోగ్యంగా సాగడానికి ఆస్కార్ అవార్డు లాంటి ఆస్కారం లభిస్తుంది. భక్తి అనేది మనకే కాకుండా మనతో సాన్ని హిత్యంగా ఉండేవాళ్లకి కూడా ప్రశాంతంగా ఉంచి, సత్సాం గత్యాన్ని ప్రోత్సహిస్తుంది. గ్రంథపఠన ద్వారా జ్ఞానాన్ని ప్రసాదించే విధంగా జీవితం గడిపేటట్టుగా చేస్తుంది.

కష్టకాలంలో భక్తిచింతన అనేది చెడుదారుల్లో నడవకుండా మంచి దారుల్లో వెళ్లడానికి, సానుకూల నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహి స్తుంది. ఎలాగంటారా ప్రశాంత చిత్తంతో గుడిలోని దేవుడిని దర్శించు కున్న తరువాత ఆ దేవుని విశేష గుణాలు, విశిష్టతలు మన మనసు సానుకూల దృక్పథంతో ఉన్నతంగా ఆలోచించేటట్లు చేస్తుంది. అప్పుడు మన కార్యాలు, కర్మలు కూడా ఉన్న తంగా ఉండడం వలన ఉన్నత కార్య సిద్ధి లభిస్తుంది.

దైవ పారవశ్యంలో మునిగినప్పుడు మనం దేవుని విశిష్ఠతలు తెలుసుకోవాలనే ఆతృత పెరిగి, తెలుసుకొన్న తరువాత సమయం వచ్చినప్పుడు మనజీవితంలోకి అన్వయించుకొంటాం.

మన ఆత్మని పరమాత్మలో లీనం చేసుకోవడం ద్వారా ఆ దేవుడు మనల్ని సదా రక్షిస్తాడు. ఆత్మా, పరమాత్మా ఒక్కటే అని జగద్గురు శంకరాచార్యులు అద్వైతాన్ని నిర్వచించారు.

మన సనాతన ధర్మంలో అన్నీ దేవుళ్లకి విశేష ప్రాముఖ్యత ఎంతైనా ఉంది. ఒక దేవుణ్ణి ప్రార్థించి ఇంకో దేవుణ్ణి ప్రార్థించలేదనే భావన నిషిద్ధం. ఎందుకంటే పరమాత్ముడు ఒక్కడే అతను సర్వాంతర్యామి, నిర్గుణుడు, నిరాకారుడు. మన జ్ఞానార్జన, సౌలభ్యం కోసం వివిధ రూపాల్లో కొలుస్తున్నాము. ఉదాహరణకి మనకి గణితశాస్త్రం, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం, వృక్ష శాస్త్రం, జీవశాస్త్రం అన్నీ కలగలిపి శాస్త్రం అని ఎలా పిలవబడు తుందో. అన్నీ శాస్త్రాలు వివిధరకాలుగా జ్ఞానాన్ని ప్రసాదించి మనజీవితానికి ఏ విధంగా ఎలా ఉపయోగమో మీరు అర్థం చేసుకో గలరు. అదే విధంగా వివిధ దేవుళ్లని కలగలిపి పరమాత్మా అని పిలవబడుతుంది. ఆ వివిధ దేవుళ్ల యొక్క ప్రాముఖ్యత ఒక్కొక్క విధంగా ఉంటుంది. రోజూ ఒకే దేవుడుని ఆరాధించినా కూడా మనకి ఒకే గుణం మన మనసుకి ఆవాహన చేసుకొనే కంటే, బహు దేవతా రాధన వల్ల బహు గుణాలు ప్రాప్తించి జీవన ఉద్ధతికి తోడ్పడు తుంది. ఇందుకు ఉత్కృష్టమైన ఉదాహరణలు శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలలో వివిరించబడ్డాయి.

విఘ్నేశ్వరుని ఆరాధన సకల విఘ్నాలని తొలిగించమని, మన కార్యాలు నిర్విరామంగా, అప్రతిహతంగా కొనసాగాలని వేడుకుంటాం.

పరమేశ్వరుడు లయకారుడు తనకి శివారాధన చేస్తే అకాల మరణాన్ని నివారిస్తాడు.

శ్రీమన్నారాయణుడి అనేక అవతారాలలో ప్రతీ అవతా రానికి ఒక విశిష్టత ఉంది.



విశేష ప్రాధాన్యం ఉన్న శ్రీ రాముడు సకలగుణాభిరాముడు. ఆ అవతారం గురుంచి క్లుప్తంగా విశదీకరిస్తే ఆ శ్రీరాముడు పితృ సత్యవాక్పరిపాలకుడు, ఏకపత్నీవ్రతుడు. తను కష్టాల్లో ఉన్నా కూడా ధర్మనిష్ఠ, ధీరత్వం ప్రదర్శించిన ధీరోదాత్తుడు మొదలగు గుణాలన్నిటినీ మన జీవితానికి అలవరచుకోవాలి.

ఇంకో ముఖ్య అవతారం శ్రీకృష్ణుడి చరిత్రను రసరమ్యంగా వివరించిన ముక్తి కావ్యం భాగవతం. కురుక్షేత్ర సంగ్రామంలో నిరాశానిస్పృహలో, అచేతన స్థితిలో ఉన్న అర్జునుడికి శ్రీకృష్ణుని గీతోపదేశం. మన ధీరబుద్ధిశాలి సీతారామ వినయవిధేయుడు భక్తితత్పరుడు, మనకి నిర్భయాన్ని కలిగించే హనుమంతుడ్ని ప్రార్థించని వారుండరు.

కలియుగ దేవుడు మన దేవదేవుడు లక్ష్మీసమేత వెంకటేశ్వర స్వామి మన ఆపదలను తీర్చే ఆపదమొక్కులవాడు.

మాఘమాసంలో వచ్చే సరస్వతీదేవి పూజ విద్యాప్రాప్తి కోసం ఆరాధిస్తాము. కానీ పూజతో పాటుగా అమ్మవారు ధరించిన విశేష వస్తువుల విశిష్టత కూడా తెలియాలి. ఎంత లక్ష్మీకటాక్షం ఉన్నా కూడా అజ్ఞాన జీవనం సుఖవంత జీవనం కాజాలదు. అందుకే ఆ దేవి విగ్రహరూపాన్ని జ్ఞప్తికి చేసుకొని ఆమె విశేషధారణ వస్తువులని పరిశీలిస్తే మొదటిది పుస్తకం అనేది జ్ఞానానికి సంకేతం, రెండవది వీణ అనేది సంగీతానికి ప్రతిరూపం, మూడవది రుద్రాక్ష మాల అనేది ఆత్మచైతన్యాన్ని, నాల్గవది హంస వాహనం అనేది పాలలో నీటిని వేరుచేసి కేవలం పాలను మాత్రమే స్వీకరించే గుణం అంటే ఉత్తమ జ్ఞానముగల వ్యక్తి చెడుని వదిలివేసి మంచిని స్వీకరిస్తాడని, ఐదవది కమలం. పుట్టుక బురదలోనైనా అది వికాసానికి మరియు పవిత్రతకి చిహ్నం, ఆరవదైన చివరిది ధవళవస్త్ర ధారణ అనేది స్వచ్ఛతకి చిహ్నం.

దేవతల్లో లక్ష్మీదేవిని లక్ష్మీకటాక్షం పొందాలని ప్రార్థిస్తాం. అందువల్ల దేవుని విగ్రహారాధన పరమ శ్రేష్టం.

అందువల్ల ప్రతీ దేవుని విశిష్టత తెలుసుకొని భక్తిని పెంచుకొని ఆ సకలగుణాలు పాటించి అలవరచుకొని మనందరి మానవ జీవితాలని ఉద్ధరించి సార్ధకం చేసుకొని సుఖశాంతులు సౌఖ్యాలతో బ్రతుకుదాం బ్రతికిద్దాం.

**ఆయురారోగ్య అష్టైశ్వర్యాభివృద్ధిరస్తు.**
**దిగ్విజయమస్తు.**
**మనోభీష్ఠ ఫలసిద్ధిరస్తు.**
**శుభం భూయాత్.**
**సర్వేజనాః సుఖినోభవంతు.**

❈

# సంక్రాంతి జ్ఞాపకాలు

## రాజ్ కోసర

పండగకు పది రోజుల ముందే పంట ఇంటికొచ్చేది
పండగ అప్పాలకు పాత బియ్యం నానబెట్టి
పూసమడుగూల కోసం పక్కవీధి మిల్లు కాడ పప్పులు పట్టిచ్చేది

వంతులు వంతులుగా ఇంటెనక రాళ్లపొయ్యి
అప్పాల పిండి కలిపి, పాత చెద్దర్లు పరిచి సకినాలు సుట్టెటోళ్లు
సీకటి పడేలోగా అన్ని చేసుడయ్యేది
అవిన్ని ఇవిన్ని అప్పాలు పెట్టి సాయం చేసినోళ్లకు
ఇచ్చి రమ్మని పంపేది అమ్మ
ఎంత సంబురంగ ఉండేదీ పంచుకుంటుంటే

ఇంతలోనే రానే వచ్చే సంకురాతిరి

అమ్మ ఆత్రానికి కోడి కూడ తృప్తిగా కునుకు తీసేది
కాదేమో తనకంటె అమ్మే ముందు లేస్తుందని
లేసి లేవంగానే పొయ్యంటుబెట్టి కొప్పెరలో నీళ్లు పోసెదమ్మ
ఆ కొప్పెరకే తెలిసేది ఎన్ని తలంట్లు పోసింది ఆరోజు

ఆకసాన సుక్కలన్ని తీరుతోటి ఏరుకొచ్చి రాతిరే దాసిందేమో అమ్మ
తెల్లారేసరికల్లా వాకిలంత పరిసింది.
కుటుంబమంతా పట్టాలని పెద్ద రథం ముగ్గే వేసేది.

ఓ పక్క చలిమంట, దాని సుట్టూ పెద్దా చిన్న
ఇరికి ఇరికి కూసునేటోళ్లం
ఆవు పెండ , రేగు పండు, గరికపోస
తలోటి తెచ్చి అరుగు మీద పెడితే,
కడిగిన పీట మీద గొబ్బెమ్మలు కొలువయ్యేవి
నేనంటే నేనంటూ పోటీలు పడుతూ
గొబ్బెమ్మలు, రేగుపండ్లు, ధాన్యాలు
ముగ్గును ముద్దాడతాయి

తలస్నానం, కొత్త బట్టలు, వేడి వేడి చాయ్ తోటి సకినాలు
సిక్కుడు కూర పలహారాలయ్యాయో లేదో
పల్లెంతా కోలాహలం నిమ్మకాయ, కొబ్బరికాయ ఇసిరేసి
పంద్యాలు కోడిపంద్యాలకు తోట కాడ ఏర్పాట్లు

ఒకటా రెండా పండగ తెచ్చే సంబరాలు,
పల్లెలిచ్చె జ్ఞాపకాలు
పక్కన ఉన్నా లేకున్నా పండగకున్నా లేకున్నా
ఈ యాల్లకు ఊళ్లో ఇలా జరుగుతుంటూ ఉంటుందేమోననే
ఊహ ఇయాల ఎంత హాయినిస్తుందో

# Distinguished Service Award presented to Dr. Bapuji Rao, Consultant Psychiatrist

Dr. V. Bapuji Rao, Consultant Psychiatrist, from the Ty Siriol unit, County Hospital was presented with an award for distinguished services for NHS and community by Hon. Alun Cairns, MP, secretary of state for Wales on 23rd March 2019.



The ceremony was held in presence of other distinguished guest including First Minister Wales Hon. Mark Drakeford anc Health cabinet secretary Hon. Vaughan Gething. The presentation was made at a conference in Cardiff City Hall organised by BAPIO in conjunction with the University of South Wales, Academy of Royal Colleague and HEIW. Dr Rao also received the NHS 70 award for Excellence. His colleagues would like to express how very proud of his achievements.

Dr. Bapuji Rao is the adviser of Telugu Association of London (TAL). TAL Congratulates Bapuji Rao garu for this achievement.

## కాలం

పరిమి కేదారనాథ్

శ్రీరామ
శివాయగురవే నమః
కాలాయ తస్మైన్నమః

కాలం... ఎక్కడ ఉంటుంది...?

క్షణంలో ఉంటుంది
యుగంలో ఉంటుంది

రెప్పలో ఉంటుంది
రెక్కలో ఉంటుంది

చిటికెలో ఉంటుంది
చిగురులో ఉంటుంది

సమీపంలో ఉంటుంది
సుదూరంలో ఉంటుంది

గుండెలో ఉంటుంది
గోడపై ఉంటుంది

కాలం ఎలా ఉంటుంది.......

కళ్లతో చూస్తూ ఉంటుంది
కాళ్లల్లో నడుస్తూ ఉంటుంది

యవ్వనంలో నచ్చేట్టు ఉంటుంది
వృద్ధాప్యంలో బాధించేట్టు ఉంటుంది

సూర్యోదమై వెచ్చగా ఉంటుంది
చంద్రోదమై నలుపుగా ఉంటుంది

గెలుపుతో కలిసొచ్చేట్టు ఉంటుంది
ఓటమితో భరించేట్టు ఉంటుంది

సహనంలో నిద్రపోతుంటుంది
స్వగతంలో వెనక్కెళ్తుంటుంది

కాలం ఎందుకు ఉంటుంది...

జననంతో గుర్తించి
మరణంతో మరచిపోతాం  కాబట్టి

మధ్యలో మనం బ్రతికామని
చెప్పటానికి కాలం ఉంటుంది

# సౌత్ ఇండియన్ అవర్స్ (దక్షిణభారత స్మృతులు)

కౌండిన్య (రమేష్ కలవల)




నాకు నచ్చిన ఈ చిత్రం "సౌతిండియన్ అవర్స్" లోని గోదావరి వొడ్డున తల్లి కోసం నిరీక్షిస్తున్న ఒక చిన్నారి చిత్రానికి నకలు.

శ్రీ ఆస్వాల్డ్ జెన్నింగ్ కూల్డ్రే ఆధునిక ఆంధ్ర చిత్రకారులకు ఆదిగురువు వంటి వారు.

ఆక్స్‌ఫర్డ్ సమీపాన గల అబింగ్టన్‌లో జన్మించిన కూల్డ్రే, 1909లో రాజమండ్రిలో అప్పట్లో ప్రారంభించిన గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీలో ప్రిన్సిపల్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. రాజమండ్రిలో నివసించిన తొమ్మిదేళ్ల కాలంలో కూల్డ్రే ఆంధ్రదేశానికి చేసిన సేవ మరువరానిది.

భారతదేశం గర్వించదగ్గ చిత్రకారులలో శ్రీ దామెర్ల రామారావు ఒకరు. కూల్డ్రేగారితో పరిచయమయ్యే నాటికి, దామెర్ల రామారావు వయస్సు పద్నాలుగేళ్లు. ఆ బాలునిలోని చిత్రకళా ప్రతిభను, పిపాసను గుర్తించి, అతడికి ప్రేరణ యిచ్చి, సొంత డబ్బులతో కూడా సహాయం చేసి, ఎనలేని ప్రోత్సాహం అందించి, ఒక ఉత్తమ పరిణత చిత్రకారునిగా తీర్చిదిద్దారు కూల్డ్రే.

పాశ్చాత్య చిత్రకళా ప్రభావంతో భారతదేశంలో సంప్ర దాయక చిత్రకళ శైలులు మరుగున పడిపోతున్న సమయంలో, 1920 దశాబ్దంలో భారతీయ చిత్రకళ పునరుద్ధరణకు ఉద్యమాలు బయలుదేరాయి. అవనీంద్రనాథ్ టాగోర్, నందలాల్ బోస్ వంటి బెంగాలీ చిత్రకారులు బెంగాల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌ను స్థాపించగా, త్రినడే, శారదా వకీల్, ధురంధర్, చుగతాయ్ వంటి ముంబాయి చిత్రకారులు బాంబే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌ను నెలకొల్పారు. కూల్డ్రే నాటిన జాతీయతా భావబీజాలతో దామెర్ల రామారావు ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ స్థాపించాడు.

కూల్డ్రే ఒక్క దామెర్ల రామారావుకే కాదు, వరదా వెంకటరత్నం, అడవి బాపిరాజు, కవికొండల వెంకటరావు, దామెర్ల వెంకటరావు వంటి పలువురికి మార్గదర్శకుడైనారు. అతని ప్రేరణ తోనే అడవి బాపిరాజు అజంతా చిత్రాలను, అమరావతి శిల్పాలను అధ్యయనం చేసి, తన కళకు మెరుగులు దిద్దుకున్నారు. ఆదివారా లలో సెలవు దినాల్లో కూల్డ్రే సాహిత్య, చిత్రకళాభిమానులను తన బంగళాకు ఆహ్వానించి, అనేక విషయాలపై చర్చలు జరిపిస్తూ వుండేవారు. రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో అప్పుడు జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఆ చర్చల్లో పాల్గొనేవారు.

కూల్డ్రే కేవలం విద్యాధికారేకాక, గొప్ప చిత్రకారుడు. అంతకు మించి గొప్ప సంస్కార హృదయుడు. ఆంధ్ర విద్యార్థులు ఆ రోజులలో వ్రాస్తున్న కవిత్వాలు, చిత్రిస్తూ వచ్చిన బొమ్మలు, కావిస్తూ వున్న ఉపన్యాసాలు, ఆడుతూ వచ్చిన నాటకాలను మిక్కిలి ఆసక్తిగా అవలోకిస్తూ వారందరినీ ప్రోత్సహించిన ఆచార్య శేఖరుడు. ఆంధ్రదేశంలో ఉన్నంతకాలం ఆయన మన జీవన విధానంతో మమేకం చెందిన వ్యక్తి.

అనారోగ్య కారణంగా ఆకస్మికంగా ఇంగ్లండు తిరిగి వెళ్ళాక రచించిన 'సౌత్ ఇండియన్

అవర్స్' (దక్షిణభారత స్మృతులు) అనే పుస్తకంలో తనకు భారత దేశంలో గడిపిన కాలమంతా, మధుర స్మృతిగా మిగిలిపోయిందని పేర్కొన్నాడు. ఆ పుస్తకంలో ఆయన చిత్రించిన మొత్తం పంతొమ్మిది నీటివర్ణ చిత్రాలను కూడా జత పరిచారు. కూర్డే చిత్రాలు ఎంతో పొందికగా, జీవం ఉట్టిపడుతూ, ఫోటోగ్రాఫిక్ ప్రెసిషన్‌తో ఉంటాయి.

పల్లె జీవితపు అందాలను తన రచనలలోనే కాక, చిత్రాలలో కూడా అందంగా చూపించారు. కుప్పనూర్పిళ్లు, మోటబావి నుండి నీళ్లు తోడడం, చెట్టు కింద పశువులు విశ్రమించడం, గోదావరి గట్టున మెట్ల మీద ఒ పాప తన తల్లి కోసం నిరీక్షణ చేస్తున్న దృశ్యం, ఓ సన్యాసి, జాలరి, నటరాజు, కృష్ణుడు, విజయనగర దేవాలయ శిథిలాలు, అలాగే దక్షిణ భారతదేశంలోని దేవాలయాలు, వాటి పరిసరాలు- ఇవన్నీ అతనికి ప్రియమైన దృశ్యాలు.

"ఆంధ్రచిత్రలేఖనం సాంప్రదాయం సుమండి. ఇది భారతీయ సంస్కృతికి మకుటాయమానమైన విధానం," అంటూ కూర్డే ఉత్సాహంతో పొంగిపోయి, ఆ అభిప్రాయాలు, ఆయన హృదయంలో నాటుకుపోయిన చిత్రాలు శాశ్వతంగా గ్రంథరూపం చేశారు.

కూర్డే తన పుస్తకంలో ఆంధ్రదేశంలోని తోలుబొమ్మలాటను ఎంతగానో మెచ్చుకొన్నాడు. అది ఎంతో సృజనాత్మకమైన కళాప్రక్రియ అని అతడు పేర్కొన్నారు.

ఈ 'సౌత్ ఇండియన్ అవర్స్' పుస్తకం దామెర్ల రామారావు, అడవి బాపిరాజు మరియు కవికొండల వెంకటరావుకు అంకితం చేశారు ఆస్వాల్డ్ జెన్నింగ్ కూర్డే. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కూర్డ్ మాత్రం తనను చిత్రకారుడిగా కాకుండా కవిగా, రచయితగానే చెప్పుకుంటారు. ఆయన 1924లో విడుదల చేసిన 'సౌత్ ఇండియన్ అవర్స్' పుస్తకంతో పాటు 'ది మిస్టేకెన్ ఫ్యూరీ' (1914), 'థేమ్స్ అండ్ గోదావరి' (1920), 'ట్రియోలెట్స్ అండ్ ఎపిగ్రామ్' (1948) 'ది ఫాంటమ్ వాటర్ఫాల్' (1949), 'సోనెట్స్ ఆఫ్ ఈస్ట్ అండ్ వెస్ట్' (1951) 'వెర్సెస్ ఓవర్ ఫిఫ్టీ ఇయర్స్' (1958) ప్రచురించారు. వీటిలో ఆయన చిత్రాలతో పాటు కవితలు, చిన్నకథలు కూడా ఉన్నాయి.

ఆంధ్ర చిత్రకళారంగ పునరుజ్జీవనానికి ఎంతో దోహదం చేసిన, ప్రాచీన జీవనవిధానాన్ని చిత్రీకరించి, గ్రంథస్థం చేసిన ఆస్వాల్డ్ జెన్నింగ్ కూర్డేకు ఆంధ్రులు ఎంతో ఋణపడి ఉంటారు.

*సేకరణ వికిపీడియా, శ్రీ అడవి బాపిరాజు 'అస్వాల్డు కూర్డ్ గురువు" భారతీ పత్రికలో ప్రచురించమైన వ్యాసం, శ్రీ కవికొండల వెంకటరావు రాసిన 'తెనుఁగు బిడ్డవు! ఎవరికిఁ దీసిబోదు?' వ్యాసం నుండి.*

## నా దేశం

### కౌముది రాపాక

ఆ తారలే ఇలపై వాలి, నా దేశమై మెరిసేనే..
ఆకాశమే భారతావనిలో అందాల సీమాయేనే..

త్యాగాల నేల మన దేశమే
దాస్య సంకెళ్లు తెంచిందిరా..
స్వాతంత్ర్య భూమే ఈ భరతమే
ఆ తెల్లోళ్లనణచిందిరా...

తన లోగిలే ప్రేమే కదా
సందేశమే శాంతే సదా...
జయభేరినే తిలకించిన
తల వంచని ఈ నేల రా...

ముందు చూపేగా మా మనుగడే
వెన్ను చూపేనా ఏ శత్రుకే?
ధర్మాన్ని బోధే ఈ భరతమే
శాస్త్రీయ గురువే నా దేశమే...

లోకాలు పొగిడే హిందుస్థాన్నే
ఓ ధృవ తారై వెలిసిందిరా...
జయహోలు పాడే ప్రతి గుండెలో
ఘన చరిత అయినదీ ఝుండరా...

గెలుపే తన ధ్యేయం
ప్రేమే తన వేదమంటూ
శాంతే తన మంత్రం
యువతే తన అస్త్రమంటూ

చరితే ఈ క్షేత్రమైనది
కళలే ఇల సొంతమన్నది
ఎగిరే తిరంగానికి
ఇదే మా వందనం...



# వొంపుల ముక్కెర

ఆశారాజు

నీడ చింపులైన చెట్టు కింద
గడ్డి మేస్తున్న బర్రెమీద
దిక్కులు చూసే కొంగలాగ
పెళ్లకూలిన గట్టు మీద
విత్తనాన్ని హెచ్చు వేస్తూ
కలలు మోస్తున్న బక్క రైతు

మేఘాల మెడలోంచి
గలగలా తెగిపడిన హారంలా
భూమ్మీద కాంతులీనే
తెల్లతెల్లని ముత్యాల చినుకులు

పారుతున్న వాగులోన
పెళ్లికూతురు సొగసులాగ
సిగ్గులొలికే పైరు నీడ

తుమ్మకొమ్మల మీద పట్టుకుచ్చుల్లా
ఋతువులుతో ఆటలాడే పిట్టగూళ్లు
పొద్దు పొద్దున పొలం చుట్టూ
మట్టికాళ్ల మధుర స్పర్శ

దూరాన వుండుండీ
పూలరేకులు ఎగిరి సవ్వడైనట్టు
షెహనాయి రాగంలా
పారుతూ వచ్చే మోటబావి నీళ్లగానం

బంతిపువ్వులు వింత రంగులు
దొర్లుతున్న లేత ఉదయాలు
కడుపునిండా నీళ్లు తాగి
పట్టపగలే మిరపచేలో తిరుగుతుంటే
చిమ్మచీకట్లో దీపాలు పెట్టినట్టు
రేగడి మట్టిలో నిలబడిన పండు మిరప గుంపులు

కంటి తడితో పరవశించిన
కర్షకుని కడుపులో తీపి ఆశలు

కళ్ల ముందు పిల్లలు
చందమామల్లా నవ్వుతుంటే
దారం లేని కోరికలు
గాలిపటాలై లాగుతుంటే
నిద్రపట్టని మెత్తమనిషి
అర్ధరాత్రి వరిచేనుకు మొక్కుతాడు
నిండుగా వొంగిన వడ్లగొలుసుల మీద
జరీ వెన్నెల రాలుతుంటే
అరచేతితో నిమిరి
అమ్మ ముక్కెరను తాకినట్టు
పొద్దు పొడిచేదాకా మురిసిపోతాడు

ఏ కాలం ఏ పంటనో
నూలుపోగు నాగరికత కోసం
పత్తిపూలు విచ్చుకున్నప్పుడు
పసుపు సంధ్యల తెరలు
దసరా పండుగ నిండుదనంలా
ఇంటింటి దర్వాజాలకు శోభనిస్తాయి
బట్టల్లేని బుట్టబొమ్మల
పరువు కాపాడుతాయి

కాలాలు ఎదురు తిరుగకుండా
కడగండ్లుదీరి గట్టెక్కితే
కల్లం మీద పడి దళారులు
ధాన్యాన్ని దారి మళ్లించకుంటే
బస్తాల్లో మిగిలిన స్వప్నాలకు
ప్రాణమంత కొంత ధర పలికితే
రైతు ఒక్కపూట తినైనా
దేశానికి కడుపు నింపుతాడు



# నగర ముద్ర

నందిని సిధారెడ్డి

పువ్వులేనా
చూపులు పరిమళిస్తాయి
మనసులేనా
మీనార్లు పలకరిస్తాయి

ఇప్పుడు
ప్రపంచం పూలగుత్తిగా మారి
నీ చేతికొస్తుంది
నవనాడులు మీటుకుంటూ
గల్లీ గల్లీ సంగీత కచేరి చేస్తుంది
ఉన్నచోటా లేనిచోటా ఒకే హుషారు
ఆకాశం రాల్చిన
ఆనందబాష్పమీ నగరం
పువ్వూ తుమ్మెదా
పులకించిన తరుణం
ముచ్చటపడిన కాలం
గడ్డకట్టి కొండయి మిగిలిన దృశ్యం
గోలుకొండ
రాత్రి పెయి మీద పాకుతున్నప్పుడు
లేపి నడిపించిన కాగడా
మెట్లెక్కుతున్నప్పుడెప్పుడైనా
హయహేష రోషం
వినవచ్చు
యుద్ధభూమిలో
ముంగాళ్లు పైకెత్తినప్పుడు
రాలిపడిన నాడా ఈ నగరం

ఎవరు నేర్పగలరు?
ఇక్కడి రాళ్లు గజళ్లు పాడుతాయి
రాత్రి లేదు పగలు లేదు నిద్ర లేదు
నువు గుర్తించవు
లాలనగా నీ భుజం మీద
ప్రేమలు వాలుతాయి
కంటిమీద ఒంటిమీద
ఇన్ని సొగసులు కురుస్తుంటే
వెళ్లాలనుకొన్నా వెళ్లలేవు

ఎన్ని తీరాల చిలుకలు
ఎన్ని రేవుల పావురాలు
ఎన్ని బ్యానర్లు ఎన్ని అక్షరాలు
కవులేనా
విగ్రహాలు రోజుల తరబడి
కవిత్వం చెపుతాయి
అలలు ఆలకిస్తాయి
అలలు అలలుగా స్పందిస్తాయి
పండితులేనా
ఇరానీ టేబుళ్లు గంటలకొద్దీ ప్రసంగిస్తాయి
మధ్య మధ్య కప్పులు చప్పట్లు కొడతాయి

రోదసిలో అప్సరస ఆడితే
జారిపడిన కాలిగజ్జె
శతాబ్దాలుగా నాట్యం చేస్తుందిక్కడ

ఎవరి వేగం వారు
ఎవరి రోగం ఎవరి భోగం వారు
ఏ రాగమైనా హోరు
గూగుల్ మ్యాప్‌లో గోదావరి
ఒలుకుతుందా...
నదిలో తానమాడి
కురులారబోసుకునే నగరం ఊహ
ఊహే -
నుదుటిమీంచి జారే బిందువులో
పొద్దు మెరుస్తున్న
మహా సౌందర్యం
ఏమో-
దోసిట్లో కాసిని బిందువులు
కాసిని మెరుపులు పట్టుకొని
ప్రపంచం మీద ఉదయించేది
కవే కావచ్చు

కథ

# క్విల్ట్

సాయిబ్రహ్మానందం గొర్తి



అభిప్రాయ భేదాలు కనిపించని అగ్నిజ్వాలలు.

ఆప్తుల్ని కూడా దహించి వేస్తాయి.

గత రెండ్రోజులుగా నాకూ, రాజ్‌కి ఒకటే యుద్ధం.

ఇద్దరమూ ఏకాభిప్రాయానికి రావడం లేదు. రాజ్ వాదన చూస్తే నాకు చికాకుపుడుతోంది.

ఈసారి క్రిస్మస్‌కి బోస్టన్ వెళదామని అన్నాను. తను వద్దంటాడు. ఎంత కన్విన్స్ చేసినా వినడు.

బోస్టన్ దగ్గర బిల్లెరికా దగ్గర మామీ (అమ్మమ్మ) ఉంటుంది. తను ఎప్పట్నుండో రమ్మంటోంది. చూసి రెండేళ్లు దాటింది. తను ఎప్పట్నుండో రమ్మంటోంది. చూసి రెండేళ్లు దాటింది. ఎమిలీ పుట్టినప్పుడు వద్దామని అనుకుంది కానీ, ఆరోగ్యం సరిగా లేక రాలేదు. ఎమిలీ పుట్టగానే ఫొటోలు పంపాను. తనకి చూడాలని ఉందని ఎప్పుడూ అంటూ వుంటుంది.

“జెన్నీ, బోస్టన్‌లో వింటర్ భరించలేం. విపరీతమైన స్నో పడుతుంది కూడా. అంత చలిలో ఎమిలీని తీసుకెళ్లాలా? కావాలంటే ఏప్రిల్ తరువాత వెళదాం...'' అన్నాడు రాజ్.

కాదు, ఈసారి వెళ్లి తీరాలని నేను పట్టు పడుతున్నాను.

ప్రతీ క్రిస్మస్‌కి ఫీనిక్స్ వెళ్లడం అలవాటు. క్రితంసారి రాజ్ కూడా వచ్చాడు.

మా అమ్మా, నాన్నలిద్దరూ దాదాపు పదేళ్ల క్రితం విడాకులు తీసుకున్నారు. చాలాకాలంగా మా అమ్మ పెళ్లి చేసుకోకుండానే ఉంది.

మా అమ్మ ఒక ఇన్స్యూరెన్స్ కంపెనీలో పనిచేస్తుంది. తమ ఆఫీసులో కొత్తగా చేరిన హోసే అనే ఒక స్పానిష్ అతన్ని రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకుంది. ఎమిలీ పుట్టినప్పుడు ఒక వారం శలవు పెట్టుకొని వచ్చింది.

ఇప్పుడైతే ఈ కాలిఫోర్నియాలో ఉంటున్నాను కానీ, నా బాల్యం అంతా బిల్లరికాలోనే గడిచింది. అదీ మామీ దగ్గర. నా పెళ్లికి మామీ వద్దామనుకుంది కానీ అప్పుడూ సుస్తీ చేసి రాలేక పోయింది.

“నరకం ఎక్కడో లేదు - బ్రతికుండగానే ఇదే. ఓపికున్న ప్పుడు వెళ్లాలన్న ఆలోచనుండదు. వెళ్లలనుకున్నప్పుడు ఓపి కుండదు'' అంటూంటుంది, ఎప్పుడూ మాట్లాడినా.

నా పెళ్లి రెండుసార్లు జరిగింది. ఒకసారి ఇక్కడా. ఇంకోసారి ఇండియాలో.

మామీ ఇండియా ఎలాగూ రాలేదు. ఇక్కడికయినా వద్దా మని అనుకుంది. మరీ కదల్లేని పరిస్థితుల వల్ల రాలేకపోయింది. తరువాత నేనూ, రాజ్ వెళదామనీ అనుకున్నాం. వర్క్ హడావిడి లో పడి వీలు చిక్కలేదు. ఈలోగా నాకు ప్రెగ్నెన్సీ. అలా వెళ్లడం కుదర్లేదు.

“రాజ్! ప్లీజ్ నాకోసం... మామీకి ఎమిలీని చూడాలని వుంది. తను రాలేదు. ఈ క్రిస్మస్‌కి వెళితే సంతోషిస్తుంది...'' అని ప్రాధేయపడ్డాను.

“మా అమ్మా, నాన్నల్ని ఇక్కడ వదిలేసి ఎలావస్తాను...? పైపెచ్చు మా నాన్నకి డ్రైవింగ్ కూడా రాదు...''

"మనం అక్కడేం నెలలు ఉండడం లేదు. జస్ట్ ఫైవ్ డేస్. అయినా మీరు క్రిస్మస్ ఎలాగూ జరుపుకోరు కదా...?"

"జరుపుకోవడం కాదు సమస్య. మా అమ్మా, నాన్నల్ని వదిలి రావడం నాకిష్టం లేదు. వాళ్లు ఫీల్ అవుతారు...!"

"ఇందులో ఫీల్ అవడానికి ఏముంది? నాలుగు రోజులు ఉంటామంతే... అయినా వాళ్లేమీ కిడ్స్ కాదు..."

"కావాలంటే నువ్వు వెళ్లు, నేను ఎమిలీని చూసుకుంటా..."

ఇది విని నాకు చిర్రెత్తుకొచ్చింది.

"రాజ్! ఆర్ యూ స్టుపిడ్? వెళ్లేదే ఎమిలీనీ చూపించడానికి. నేనొక్కత్తినీ వెళ్లడానికి నీ పర్మిషన్ అవసరం లేదు..." చికాగ్గా లేచి వెళ్లిపోయాను.

ఆ తరువాత మామధ్య మాటలు సాగలేదు. ఎదురుపడినప్పుడల్లా నా కోపాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాను.

ఓ రోజు మా మదర్-ఇన్-లా నన్ను మెల్లగా అడిగింది - నువ్వు బోస్టన్ వెళ్లాల్ట కదాని. వెళ్లాలి కాదు - వెళుతున్నామని గట్టి గానే చెప్పాను. రాజ్ చెప్పే వుంటాడు వాళ్ల భాషలో. ఎందుకైనా మంచిదని ఆవిడకి అర్థమయ్యేటట్లు వివరంగానే చెప్పాను. ఆవిడేం మాట్లాడలేదు. వెళ్లడం ఇష్టంలేదని మొహంలో కనిపిస్తూనే ఉంది. ఐ డోంట్ కేర్!

రాజ్ తల్లితండ్రులు అతన్ని వదిలిపెట్టరు. వాళ్లొచ్చాక మా మధ్య ప్రైవసీ పోయింది.

ఒకసారి సినిమాకి వెళదాం అన్నాను. ఎమిలీని అమ్మా, నాన్న దగ్గర వదిలి వెళదాం అన్నాడు. నాకిష్టం లేదు. మనతో తీసికెళదాం అన్నాను. ఇద్దరి మధ్యా ఆర్గ్యుమెంట్.

చివరకి వాళ్ల దగ్గరే వదిలివెళ్లాను. వెళ్లేముందు ఎమిలీ గురించి వంద జాగ్రత్తలు చెప్పి మరీ వెళ్లాను. రాజ్ విసుక్కున్నాడు.

రాజ్ అమ్మా, నాన్నా వచ్చి మూడు నెలలు దాటింది.

నేను వర్క్‌కి వెళ్లాల్సి వచ్చిందని సాయం కోసం రాజ్ ఇండియా నుండి పిలిపించాడు. సరే అన్నాను కానీ, వాళ్లు వచ్చాక రాజ్‌కి నాకూ మధ్య తరచూ మాటల యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి.

రాజ్ వాళ్లమ్మకీ, నాకూ కాస్త చుక్కెదురు. ముఖ్యంగా ఎమిలీని హ్యాండిల్ చేసే విధానంలో. రాజ్ అమ్మ పేరు జయా.

ఆవిణ్ణి పేరు పెట్టి పిలవద్దని రాజ్ విసుక్కుంటాడు. నాకు వరసలు పెట్టి పిలిచే అలవాటు లేదు.

ఇద్దరి మధ్యా పెద్ద యుద్ధం. నేను మాత్రం జయా అనే పిలుస్తాను. రాజ్ చెప్పి చెప్పి ఊరుకున్నాడింక.

ప్రతీసారీ తన తల్లి తండ్రులు తననెంత గొప్పగా పెంచిందీ చెప్తాడు. తనని అమెరికా పంపడానికి అతని తల్లితండ్రులు ఆర్థికంగా ఎంతో కష్టపడ్డారనీ అంటాడు.

ఏదైనా అంటే - అతని తల్లితండ్రులు పైసా పైసా కూడబెట్టి మరీ తనని చదివించారంటాడు. ముఖ్యంగా నేను ఎం.ఎస్ చదువు కోసం లోన్ పేమెంట్ చేసినప్పుడల్లా.

"మీ కుటుంబాలన్నీ విచిత్రంగా ఉంటాయి. మీ పేరెంట్స్ నీ చదువుకి కట్టగలిగి ఉండీ నిన్ను లోన్ తీసుకోమనడం..." అంటూ వెటకారంగా నవ్వుతాడు.

"ఇవ్వలేక కాదు, నాకూ ఒక బాధ్యత గుర్తుచేయడం కోసం..." అని చెప్పినా వినడు.

వాళ్ల ప్రతీదీ పట్టించుకుంటారు. గట్టిగా అంటే అదే ప్రేమ అంటాడు.

"మీ ప్రేమలన్నీ డబ్బు చుట్టూ తిరుగుతూ ఉంటాయి. అంతెందుకూ - మీ అమ్మా, నాన్నా నీ బేబీ షవర్‌కి వచ్చినప్పుడు మనమందరం లంచ్‌కి వెళ్లాం గుర్తుందా? ఎవరి లంచ్‌కి వాళ్లే డబ్బులిచ్చారు. అక్కడెందుకుండదు ప్రేమ? అదీ మీ కల్చర్!" అంటూ దెబ్బలాడాడు.

"అందరూ సంపాదించుకుంటున్నారు కదా? అందరూ కలిసున్నామన్నది ప్రధానం. ఎవరు డబ్బు కట్టారన్నది కాదు... యూ నీడ్ టు గ్రో..." అనేసి అక్కణ్ణుండి లేచి వెళ్లిపోయాను.

రాజ్‌తో మా ఫ్యామిలీ విషయాలు షేర్ చేసుకోను. మావన్నీ మెటీరియలిస్టిక్ జీవితాలంటాడు ఎప్పుడూ. ఇలా ప్రతీ చిన్న విషయానికీ ఒక రాద్ధాంతం ఉంటుంది.

రాజ్‌తో పరవాలేదు కానీ, వాళ్లొచ్చాక ఒకరకమైన సఫకేషన్ నాకు.

ప్రతీ విషయమూ పదే పదే అడుగుతారు. ఏదైనా ఒకసారి చెబితే అర్థం కాదు.

మధ్యలో రాజ్ కలగ చేసుకొని చెబుతాడు.

నాకు ఎమిలీని ఆ చేత్తో, ఈ చేత్తో ముట్టుకోవడం ఇష్టం ఉండదు.

జయాకి ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాదు. వాళ్ల అలవాట్లూ, పద్ధతులూ నాకూ కొత్త. రాజ్ వరకూ పరవాలేదు కానీ వాళ్లతో నాకు ఇబ్బందిగానే ఉంది. కానీ పైకి అనను. రాజ్ ఏమైనా ఫీల్ అవుతాడని.

బోస్టన్ వెళడానికి టిక్కట్లు కొంటానని రాజ్‌కి చెప్పాను.

తనేమీ మాట్లాడలేదు. నన్ను కన్విన్స్ చెయ్యడానికి రెండు మూడుసార్లు టెక్స్ట్ మెసేజిలు పెట్టాడు.

నేనయితే వెళ్లడానికే నిశ్చయించుకున్నాను.

అభిప్రాయభేదాలు కవుకుదెబ్బల్లాంటివి.

పైకి కనిపించవు. చిన్నగా సలుపుతూనే ఉంటాయి.

★ ★ ★

రాజ్ బోస్టన్ రాడని నిర్ధారించుకున్నాను.

ఎమిలీ కోసమని ఫస్ట్ క్లాస్ టిక్కట్లు తీసుకున్నాను, కాస్త ఖరీదయినా.

కొన్ని తరువాత రాజ్‌కి ఆ ప్రయాణం వివరాల ఈమెయిల్ పంపాను.

రాజ్ దానికి జవాబివ్వలేదు. తరువాత టెక్స్ట్ మెసేజ్ పంపాను.

మా అమ్మకి మెసేజ్ ఇస్తే కాల్ చేసింది. నేను వెళ్లడం తనకి సంతోషంగా ఉందని చెప్పింది. ముఖ్యంగా మామీ కోసం. తనకీ

రావాలని ఉంది కానీ, రాలేననీ, తను మెక్సికో వెళుతున్నాననీ చెప్పింది.

సర్ప్రైజ్ ఇవ్వాలని, మామీకి చెప్పొద్దనీ అమ్మకి చెప్పాను. క్రిస్మస్ దగ్గరకొచ్చాక చెప్పాలన్నది నా ఆలోచన.

ఇంటికొచ్చాక ఎందుకిలా చేసావని? - రాజ్ మాటల యుద్ధం మొదలు పెడతాడనీ అనుకున్నాను. ఫస్ట్ క్లాస్ టిక్కట్లు ఎందుకు అంటాడనుకున్నా.

ఏమీ ఎరగనట్లే ఉన్నాడు. నేనే ఉండబట్టలేక అడిగాను - బోస్టన్ ప్రయాణం మెయిల్ చూసావా అని.

చూసానన్నట్లు తలూపాడు కానీ ఏమీ మాట్లాడలేదు. అతని బాడీ లాంగ్వేజ్‌లో అసహనం కనిపిస్తూనే వుంది.

మరలా బోస్టన్ ప్రసక్తే రాజ్ నా ముందర ఎత్తలేదు.

అభిప్రాయ భేదాలు చాపక్రింద నీరుల్లాంటివి.

ఈగో ట్రిప్‌ని కనిపించకుండా తడుపుతూ వుంటాయి.

★ ★ ★

ప్రయాణం ఇంకో వారం ఉందనగా - మామీకి క్రిస్మస్ గిఫ్ట్ ఏం కొనిస్తే బావుంటుందని రాజ్‌ని అడిగాను. ఏమో అన్నట్లు భుజాలు ఎగరేసాడు. మరలా రెట్టించాను.

"ఆవిడకేం ఇష్టమో నాకేం తెలుసు? నన్నడిగితే ఓ అమేజాన్ గిఫ్ట్ కార్డ్ కొనియ్యి. ఆవిడకి నచ్చినవి ఆర్డర్ చేసుకుంటుంది. కదలక్కర్లేకుండా ఇంటికి డెలివర్ చేస్తారు..." అన్నాడు.

మామీకి ఆస్తమా వుంది. బ్లూ యెయిర్ ఫిల్టర్ కొనిస్తే బావుంటుందనిపించింది.

ఇంటర్నెట్‌లో ఆర్డరిచ్చి, క్రిస్మస్ ముందు రోజు డెలివరీ చెయ్యాలని ఆర్డర్ పెట్టాను.

ప్రయాణం దగ్గర పడింది. రాజ్ నన్నూ ఎమిలీనీ శాన్‌ఫ్రాన్ సిస్కో ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కించాడు. తను కూడా వస్తే బావుండేదనిపించింది. అదే అన్నాను. తను నవ్వేశాడు తప్ప జవాబివ్వలేదు. నేనెక్కిన ఫ్లైట్ మధ్యాన్నం నాలుగు గంటలకి చేరుకుంటుంది. వెళుతూ వెళుతూ ఎమిలీ జాగ్రత్తని పదే పదే చెప్పాడు రాజ్!

నాకు క్రిస్మస్ ముఖ్యమైన పండగ. నాకెన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. ముఖ్యంగా మామీతోనూ, మా అమ్మా, నాన్నలతోనూ. క్రితం సారి ఫీనిక్స్ నుండి మా అమ్మ ఇక్కడికే వచ్చింది.

ముఖ్యంగా ఈ క్రిస్మస్‌కి రాజ్ రాకపోవడం బాధ కలిగింది.

మొదటిసారి నాకు తెలిసింది - కల్చరల్ డిఫరెన్స్ అంటే.

వెళ్లేటప్పుడు మామీకి ఒక అయిదొందల డాలర్ల అమేజాన్ గిఫ్ట్‌కార్డ్ కొనిచ్చాడు రాజ్. మామీకి తప్పకుండా ఇస్తానని చెప్పాను.

నన్ను చూడగానే మామీ ఎంతో సంతోషించింది. ఎమిలీని చూశాక ఆమె ఆనందానికి అవధుల్లేవు. మామీ ఇల్లు చూడగానే నాకు ప్రాణం లేచొచ్చినట్లయ్యింది. నేను హైస్కూల్ వరకూ బిల్లిరికాలోనే చదివాను. ఆ ఇంటితో నా అనుబంధం మాటలతో చెప్పలేను. ఒక్కసారి ఇల్లంతా కలియతిరిగాను.

ఇంటి వెనుక యార్డ్‌లో చిన్నప్పుడు మాకోసం మామీ కట్టించిన ఊయల ఇంకా అలాగే ఉంది.

నేను వస్తున్నానని తెలిసి ఓపిక లేకపోయినా క్రిస్మస్ ట్రీ అలంకరించింది.

ఇల్లంతా రంగు రంగు దీపాలు పెట్టింది. ఎందుకు ఇదంతా అనంటే - ఇవన్నీ తను చేయలేదనీ, పని వాళ్ల చేత చేయించాననీ అంది.

మామీకి సాయంగా ఒక నానీ వస్తుంది రోజూ. ఒక్కోసారి అక్కడే ఉంటుంది కూడా. నానీ పేరు నాన్సీ. నాకూ ఇంతకు ముందు పరిచయమే. మామీ ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉందనీ, ఆస్థమా ఎక్కువగా ఉంటుందనీ చెప్పింది. మామీని చూస్తే బాధ కలిగింది. బక్క చిక్కిపోయింది. కళ్లల్లో ఇదివరకటి కాంతి లేదు.



రాజ్ రాలేదని మామీ కాస్త చిన్నబుచ్చుకుంది.

పని వల్ల రాలేకపోయాడనీ, వాళ్ల పేరెంట్స్‌ని వదిలి రాలేక పోయాడనీ చెప్పాను.

మాటల్లో నా మ్యారేజ్ లైఫ్ ఎలా వుందని అడిగింది మామీ.

ఏం చెప్పను? - బావుందీ; అప్పుడప్పుడు లేదు. ఇదే చెప్పాను.

బలంగా నిట్టూర్చింది మామీ. కాసేపు ఏమీ మాట్లాడలేదు.

చెప్పడం ఇష్టం లేకపోతే మామీ పొడిగించదు.

నాకు చిన్నప్పటినుండీ అలవాటే.

మా అమ్మకీ, నాన్నకీ మధ్య గొడవలు జరుగుతున్నప్పుడు కూడా మామీ ఏమైందని అడగలేదు. ఆ వ్యవహారంలో తలదూర్చ లేదు. మౌనంగా బాధపడడం తప్పించి.

"మామీ! రాజ్, నేనూ ప్రేమించుకున్నాం. మనిషి మంచి వాడే. కానీ పెళ్లికి ముందు కనిపించని ఒక తెర పెళ్లయ్యాక పెద్దగా గ్లోరిఫై అయ్యింది. అది కల్చరల్ డిఫరెన్స్.

"రాజు వెజిటేరియన్! చికెన్, ఫిష్ తింటాడు. నా గురించి నీకు తెలుసు కదా!

"ఎమిలీ పుట్టాక సాయంగా వాళ్ల పేరెంట్స్ వచ్చారు. వాళ్లు పూర్తి వెజిటేరియన్స్. వాళ్లున్నంత కాలం మీట్ వండద్దని చెప్పాడు. అలాగే అని అక్కడికీ సర్దుకున్నాను. వాళ్ల పద్ధతులూ అవీ కొంచెం విచిత్రంగానే ఉన్నాయి. చాలా ఇబ్బందిగా ఉంది నాకు. అలా అని పైకి చెప్పలేను. ఎమిలీకి గెర్బర్ ఫుడ్ పెట్టేదాన్ని. ఓ రోజు వర్కుకెళుతూ ఆవిడకి గెర్బర్ ఫుడ్ పెట్టమని ఇచ్చాను. ఆవిడకి ఇంగ్లీషు అంతగా రాదు. ప్రతీదీ ఒకటికి రెండుసార్లు చెప్పాలి. ఇంటికొచ్చాక రాజ్ నామీద చికాకుపడ్డాడు - వాళ్లమ్మకి మీట్ ఫుడ్ ఇచ్చి ఎందుకు ఎమిలీకి పెట్టమన్నావని.

"అది ఎమిలీకి పెట్టే ఫుడ్. ఆవిడకేమీ నేను తినమని చెప్పలేదుగా?

"మెల్లగా మాటల యుద్ధం మొదలయ్యింది. తన పేరెంట్స్‌ని నేను గౌరవించడం లేదంటాడు. ఇదీ అని చెప్పలేను కానీ, వాళ్లకి నాతో కంఫర్ట్ జోన్ లేదు. నాక్కూడా. ఇదొక్కటే కాదు. చాలా వున్నాయి. రాజ్‌తో గొడవపడడం ఇష్టంలేదు. తనే మన్నా వాదించను. ఈ ప్రయాణం కూడా వద్దని అన్నాడు. అందుకే రాలేదు..." చెప్పకూడదనుకున్నా ఆపుకోలేకపోయాను.

మామీ ఏమీ అనలేదు. గట్టిగా నవ్వేసింది.

నన్ను దగ్గరగా తీసుకుంది. "యిట్ విల్ బి ఆల్ రైట్...!" అని మాత్రం అంది.

నాలో నేను సతమవుతున్న బాధకి మామీ వెంట్లా ఎదురొచ్చిందనిపించింది.

మనసులో ఉన్నదంతా కక్కేశాను.

క్రిస్మస్ ఈవ్ రేపనగా ఓ రోజు రాత్రి డోర్ బెల్ మోగింది.

ఇంత రాత్రి ఎవరా అని తలుపు తీసి చూస్తే రాజ్.

రాజ్ వస్తాడని నేను కల్లో కూడా ఊహించలేదు.

నా ఆనందానికి అవధుల్లేవు. రాజ్‌ని చూసి మామీక్కూడా.

అభిప్రాయభేదాలు చిన్న చిన్న గాయాలు. ప్రేమే దానికి లేపనం.

★ ★ ★

ఆ ఉదయం మామీకోసం ఆర్డరిచ్చిన బ్లూ ఎయిర్ ఫిల్టర్ డెలివరీ వచ్చింది.

అంత పెద్దది క్రిస్మస్ ట్రీ దగ్గర పెట్టడం ఇష్టం లేక, నేను గరాజులో పెట్టించాను.

క్రిస్మస్ ట్రీ దగ్గర ఇంకేదయినా గిఫ్ట్ పెడితే బావుంటుందనీ, అదీ ఎమిలీ పేర మామీకి పెట్టించాలనీ నాకనిపించింది. మామీకి క్విల్టులంటే ఇష్టం.

క్రిస్మస్ ఈవ్ ఉదయం మామీకి క్విల్ట్ కొనిద్దామని రాజ్‌కి చెప్పాను.

మాకు కొంచెం దూరంలో నాషువా మాల్ ఉంది. వెళదా మని అడిగాను.

తను ఎమిలీని చూసుకుంటాననీ, నన్నే వెళ్లమన్నాడు.

నాతో పాటు వస్తాననీ మామీ కూడా సిద్ధమయ్యింది. ఆమెకి ఓపిక లేదు.

పరవాలేదు ఎలక్ట్రిక్ వీల్ చెయిర్లో కూర్చుంటాననీ, నానీ తోడుగా ఉంటుందనీ అంటే సరే నన్నాను.

రాజ్ - మామీకి ఇవ్వడానికి నీ పేర ఏదైనా కొననా అని అడిగితే గిఫ్ట్ కార్డ్ ఉంది కదా, ఇంకేం వద్దని చెప్పాడు.

మాల్‌కి వెళ్లే దారిలో మామీ నా చిన్నప్పటి విశేషాలు గుర్తు చేసింది.

"జెన్నీ, నీకో విషయం తెలుసా... బిల్లరికా మాల్ మూసే స్తారట. ఈ మధ్య అందరూ ఇంటర్నెట్లో కొనుక్కోవడంతో మాల్స్‌లో సేల్స్ పడిపోయాయట. అయినా ఒక వస్తువుని చూడకుండా ఎలా కొనుక్కుంటా చెప్పు? నీకు గుర్తుందా...? క్రిస్మస్ వస్తే మాల్స్ ఎంత కళ కళలాడుతూ ఉండేవో కదా?

"ఈ షాపింగ్ అనేదే ఒక పెద్ద పండగ నిజంగా. నీకు గుర్తుందో లేదో తెలీదు - నీ చిన్నప్పుడు గిఫ్ట్లు కొనడానికని నెల్లాళ్ల ముందునుండీ ప్లాన్ చేసుకునే వాళ్లం. ఇంకొకళ్లకి తెలీకుండా వాళ్లకి ఇష్టమైన గిఫ్ట్లు కొనడం, క్రిస్మస్ ఈవ్ నాడు అవి విప్పి చూసి మురిసిపోవడం...ఇవన్నీ నాకు కళ్లకు కట్టినట్లున్నాయి. మీ అమ్మా, నాన్నా క్రమం తప్పకుండా వచ్చేవారు. నువ్వు సరే సరి. ఇక్కడే ఉన్నావు.

"వారం క్రితం పక్కింటి లోరా చెబుతోంది - మాల్స్ అన్నీ వెల వెలబోతున్నాయనీ. అందరూ ఇంటర్నెట్‌లోనే కొంటున్నారనీ. ఏమో నావరకూ అది ఊహక్కూడా అందదు. ఒకటికి రెండు వస్తువులు చూసుకోవడం, అదీ పట్టుకు చూసి ఫీల్ అవ్వడం, ఇవన్నీ రిలేషన్స్లో భాగం.

నీ పుట్టినరోజుకని నీ కిష్టమైన డ్రెస్ కొనాలని మీ నాన్న తిరగని షాపు లేదు. గిఫ్ట్ కంటే కూడా అది కొనడం కోసం పడే శ్రముందే - అదే ప్రేమంటే జెన్నీ. అక్కడ గిఫ్ట్ ఏదన్నది అనవ సరం. ఒకరి కోసం ఇంకొకరు తాపత్రయపడటం...మీరందరూ

వెళిపోయాకా మీరిచ్చిన గిఫ్ట్ చూసినప్పుడల్లా నా కళ్లు చెమర్చేవి.

"మీ అమ్మ రాలేనని నాకోసం ఒక గిఫ్ట్ పంపింది... అది చూశాక మీ అమ్మ వచ్చుంటే బావుండేది అనుకున్నాను..." అని చెబుతూ మామీ కళ్లు తుడుచుకుంది.

ఆమె ఫీలింగ్స్ అర్థం చేసుకోగలను. ఏం చెప్పగలను? నేనూ ఈ బేలో పని చేస్తాను.

హైస్కూల్లో ఉండగా నా మొదటి డేట్‌ని తరచూ కలిసిందీ ఇక్కడే. షాపింగ్, లంచ్, ఆ తరువాత మూవీకి- ఇవన్నీ ఈ మాల్ చుట్టూనే ఉండేవి.

మామీ చెప్పినట్లు - మాల్ అనేది మా జీవితాల్లో ఒక భాగం. ఒక మెమరీ.

మనుషులూ, వస్తువుల్లాగే స్థలాలకీ లైఫ్ ఉంటుందేమో?

★ ★ ★

మామీకి ఒక రంగు రంగుల క్విల్ట్ కొన్నాను. అది కొనేటప్పుడు మామీని ఫుడ్ కోర్ట్ దగ్గరకి తీసుకెళ్లమనీ నానీకి చెప్పాను. మామీ నాకూ, ఎమిలీకీ, రాజ్‌కి గిఫ్ట్ కొంది. అవేమిటో నాకు తెలీకూడదని నన్ను దూరంగా వెళిపోమనీ చెప్పింది.

ఆమె చాదస్తం చూస్తే నవ్వొచ్చింది. చాదస్తం అనలేను. అనుబంధం అనుకోవాలి అని సర్ది పెట్టుకున్నాను. చిన్నప్పుడు క్రిస్మస్ ఈవ్ నాటి రాత్రి గిఫ్ట్ ఓపెన్ చెయ్యడం ఒక థ్రిల్. క్రిస్మస్ ట్రీ కొనడం దగ్గర్నుండీ, అలంకరించడం వరకూ అన్నీ మధురమైన జ్ఞాపకాలు. ఈ క్రిస్మస్ నెల్లాళ్లూ మా ఇంట్లో పెద్ద సందడే!

ఎమిలీకి ఇటువంటి జ్ఞాపకాలు ఉంటాయో లేదో అన్న ఆలోచనే భయంగా ఉంది, ముఖ్యంగా రాజ్ ఫ్యామిలీతో ఉన్న కల్చరల్ డిఫరెన్సెస్ చూస్తే.

ఎప్పుడూ ఒక కిడ్ మించి వద్దని రాజ్ అస్తమానూ హెచ్చరిస్తూనే ఉంటాడు.

★ ★ ★

క్రిస్మస్ పండగ మామీతో గడపడం నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది.

ముఖ్యంగా ఎమిలీ, రాజ్‌లతో కలిసి ఈ రెండ్రోజులూ నాతో ఉండడం.

రాజ్ మీద అపారమైన ప్రేమ కలిగింది. ఐ యామ్ లక్కీ అనుకున్నాను. క్రిస్మస్ ఈవ్ నాడు గిఫ్ట్ అన్నీ తెరిచి చూశాం. ఎమిలీకి మామీ డైమండ్స్ సెట్ కొనిచ్చింది. అవి కాకుండా కనీసం పది జతల ఫ్రాక్సూ, లెక్కలేనన్ని బొమ్మలూ.

రాజ్‌కి టిఫనీ వాచ్ బహుమతిగా ఇచ్చింది.

నిజంగా ఈ క్రిస్మస్ నాకు మరపురానిది.

"థాంక్స్ రాజ్! - ఐ లవ్ యూ! " మనసులోనే అనుకున్నది పైకి అన్నాను.

రాజ్ నవ్వేశాడు.

ఆ రాత్రి మామీ నేనిచ్చిన క్విల్ట్ కప్పుకునే పడుకుంది.

మేం వచ్చేస్తుంటే - ఎమిలీని చూస్తానని అనుకోలేదనీ అంటూ మామీ కళ్లనీళ్లు పెట్టుకుంది. రాజ్‌కి పదే పదే థాంక్స్ చెప్పింది. రాజ్ పేరెంట్స్ కూడా వచ్చుంటే బావుండేదని, వాళ్లకి ఇవ్వమని రెండు గిఫ్ట్ ఇచ్చింది.

క్రిస్మస్ అయిన రెండ్రోజులకి నేనూ, ఎమిలీ కాలిఫోర్నియా బయల్దేరాం.

ఇంటికొచ్చాక ఎందుకో రాజ్ పేరెంట్స్ కాస్త అసహనంగా ఉన్నట్లు అనిపించింది.

వచ్చినప్పటి నుండీ చాలా ముభావంగా వున్నారు.

మామీ ఇచ్చిన గిఫ్ట్ ఇచ్చినప్పుడు మాత్రం - ఆమె ఎలా వుందని అడిగారంతే.

అభిప్రాయ భేదాలు అంటువ్యాధి.

ఆప్తులకి సునాయాసంగా అంటుకుంటాయి.

★ ★ ★

క్రిస్మస్ వెళ్లిన నాలుగు వారాల తరువాత మామీకి సీరియస్ అయిపోయిందన్న వార్త వచ్చింది. నేను, ఎమిలీని తీసుకొని వెళ్లాను. రాజ్ రిలీజ్ వర్క్ వుందని రాలేకపోయాడు.

మా అమ్మా, ఆమె భర్తా - మా నాన్నా కూడా వచ్చారు.

తను పోయేముందు తన కాఫిన్‌లో బంధువులందరి ఫొటోలూ పెట్టాలనీ, వాళ్ల గుర్తుగా తన దగ్గరున్న వస్తువులు పెట్టమనీ నానీకి చెప్పిందట.

ముఖ్యంగా నేనిచ్చిన క్విల్ట్.

కేథోలిక్ సాంప్రదాయ ప్రకారం బిల్లరికాలో బంధువులూ, స్నేహితుల మధ్య మామీ అంత్యక్రియలు ముగిసాయి.

మామీ మమ్మల్ని ఎంత ప్రేమగా చూసుకుందీ మెమోరియల్ సమయంలో మాట్లాడాను. మా అమ్మా, నాన్నా కూడా మాట్లాడారు. చివరిసారిగా మామీకి వీడ్కోలు చెప్పాను. నా దుఃఖానికి అంతులేదు.

నేనొచ్చేస్తుంటే - నాన్సీ ఒక చిన్న చీటీ ఇచ్చింది. అది మామీ నాకోసం రాసిందట.

"డియర్ జెన్నీ - నువ్వు క్రిస్మస్‌కి ఎమిలీ, రాజ్‌లతో రావడం నా చివరి క్షణాలకి ఒక అర్థం మిగిల్చింది.

మీరిద్దరూ కలిసుండాలి.

అభిప్రాయభేదాలుంటాయి. ఉండాలి కూడా. లేకపోతే జీవితానికి అర్థం లేదు.

"అన్నింటినీ హరించేది ఆలింగనం ఒక్కటే!

గివ్ హిమ్ ఎ హగ్!

ఐ లవ్ యూ, రాజ్ అండ్ ఎమిలీ.

థాంక్యూ ఫరెవర్!

విత్ లవ్ --- మామీ"

చదువుతూంటే కళ్లు చెమర్చాయి.

★ ★ ★

తిరిగొచ్చాక - మామీ అంత్యక్రియలు అన్నీ ఆమె కోరుకున్నట్లుగానే జరిగాయనీ, మా అమ్మా, నాన్నా అందరూ వచ్చారనీ వివరంగా రాజ్‌కి చెప్పాను.

తన తదనంతరం మామీ ఇల్లు ఒక చారిటీకి రాసిచ్చిందని చెప్పాను.

"అదేంటి...? నీకివ్వచ్చు కదా...? నీ లోన్ అయినా తీరేది..." అన్నాడు.

రాజ్‌తో వాదించడం ఇష్టంలేదు. అతని ఆలోచన గ్రహించ గలను. ఆమె ఆస్తి, ఆమె ఇష్టం అని మాత్రం అన్నాను.

తన బంధువుల గుర్తుగా కాఫిన్‌లో వస్తువులు పెట్టాలని కోరుకుందనీ, ఎమిలీ పేర మామీకిచ్చిన క్విల్ట్ ముక్క ఒకటీ, నా చిన్నప్పుడు మామీ కొన్న డైమండ్ ఇయర్ రింగ్స్ ఇవన్నీ కాఫిన్‌లో పెట్టామని చెప్పాను.

"అందరివీ ఉన్నాయి, నీ తరఫునుండే లేదు..."

నాకేసి కళ్లు చిట్లించి చూశాడు.

"చివర్లో చటుక్కున గుర్తొచ్చింది... ఆమె రూమంతా వెతికితే దొరికింది. ఆమె తలగడ క్రింద. అదే పెట్టాను."

ఏవిటన్నట్లు ఆశ్చర్యంగా  చూశాడు.

"నువ్వు మామీకిచ్చిన గిఫ్ట్ కార్డ్!" మాటలు పెగల్లేదు నాకు.

"అది ఆవిడ క్యాష్ చేసుకుందా...?"

లేదన్నట్లు తలాడించాను. మామీ రాజ్ ఇచ్చిన గ్రీటింగ్ కార్డ్ కవర్లోనే తలగడ క్రింద ఉంచుకుంది.  అప్పుడేం మాట్లాడలేదు రాజ్.

ఆ సాయంత్రం ఎమిలీని ఈవెనింగ్ వాక్‌కి తీసుకెళ్లి ఇంటి కొచ్చాను. రాజ్ అమ్మా, నాన్నలతో వాళ్ల గదిలో ఉన్నాడు.

లోపలికి వెళ్లబోతూ రాజ్ ఇంగ్లీషులో అంటున్న మాటలు విని ఒక్కసారి అవాక్కయ్యాను.

"అంతగా ఏదో ఒకటి ఆ కాఫిన్‌లో పెట్టాలంటే గ్రీటింగ్ కార్డ్ పెట్టొచ్చుగా... వాళ్లందరి పేరునా అంటే అర్థముంది. నే కల్పిందే ఒకసారి. ఆ అయిదొందల డాలర్ల కార్డ్ పెట్టాలా... షీ ఈజ్ స్టుపిడ్. ఆ మామీ ఆస్తంతా చారిటీకి రాసిందట. అది జెన్నీకి ఇవ్వచ్చు కదా...? ఇలాగే ఏడుస్తాయి వీళ్ల రిలేషన్స్..."

ఒక్కసారి పీక నులిమేయాలన్నంత కోపం వచ్చింది.

ఎమిలీ చదువుకోసం మామీ తన సేవింగ్స్ ఇచ్చిందని ఇంత వరకూ చెప్పలేదు.

ఇక ముందు చెప్పను కూడా.

నేను వచ్చినట్లు గమనించి బయటకి వచ్చాడు రాజ్.

"జెన్నీ! నీకో సర్‌ప్రైజ్!" అంటూ ఒక ప్యాకెట్ ఇచ్చాడు.

దాని మీదున్న ముసుగు తీసి చూశాను.

అందమైన ఫొటో ఫ్రేములో, 'నేనూ, మామీ, ఎమిలీ'!

బిల్లరికా వెళ్లినప్పుడు రాజ్ తీసిన ఫొటో అది.

నోట మాట లేదు.

అభిప్రాయభేదాలు గాలి బుడగల్లాంటివి.

చిన్న సూది మొన చాలు...

లోపలి మనిషిని పేల్చేయడానికి. ❋



## తెలుగోడు

**రమణరావు, బి.**

వాడు సూటూ బూటూ వేసుకున్నా
నాకు పంచకట్టులానే అనిపిస్తుంది
మోడ్రన్ డ్రెస్సులో వున్న చిన్నది
నాకు లంగా వోణీలో వున్నట్టే కనిపిస్తుంది!
షేక్ హాండ్ హాయ్ నమస్కారంలా!
స్నికర్ చాక్లెట్ బెల్లం చెక్కలా
క్రిస్పీ క్రీమ్ డోనట్ పుల్లారెడ్డి బాదుషాలా!
పిజ్జా ఉప్పుకారం తగ్గిన ఊతప్పంలా
స్కాటిష్ యాక్సెంట్ తెలంగాణ యాసలా
ఐరిష్ యాస ఉత్తరాంధ్ర తెలుగులా
థేమ్స్ నది మా వూరి ఏరులా
బకింగ్‌హామ్ ప్యాలెస్ గోల్కొండ కోటలా
లండన్ బ్రిడ్జి ప్రకాశం బ్యారేజ్‌లా
ఫ్రెడ్ మెర్క్యురీ పాట ఘంటసాల గానంలా
షేక్స్‌పియర్ ప్లే చింతామణి నాటకంలా
మార్గరెట్ థాచర్ ఇందిరీగాంధీలా
రూబీ ఆట కబాడీలా
పౌండ్ రూపాయిలా
హెలో ఏరా, ఒరేలా
టాటూ పచ్చబొట్టులా
నాటింగ్ హిల కార్నివాల్ మా వూరి తిరనాళ్లలా
రేసిజం కులవివక్షలా
మారకుండా వున్న వలలా
పసిపాప, ముసలితాత బోసినవ్వు
ఆకలి, ఆవేశం, భయం, స్వార్థం, పొగరు
కోపం, ద్వేషం, ప్రేమ
ఆమె
నేను
మరి మా
తెలుగోడు

కథ

# గుడ్ న్యూస్

రాజేష్ తోరేటి



యథావిధిగా శనివారం ఇంటికి ఫోన్ చేశా. అమ్మ అందుకుంటూనే, "ఒరేయ్! నీకో గుడ్‌న్యూస్" అంటూ ఒక గావు కేక పెట్టింది.

ఒక్కసారి ఉలిక్కిపడ్డా, నాకు పెళ్లిచూపులు ఏర్పాటు చేసారేమోనని.

వెంటనే నా సాఫ్ట్‌వేర్ సహేలి (అదే కొలీగు) 'భార్గవి' గుండెల్లో తన్నినట్లు అనిపించింది.

"నీ మరదలు లలిత పెళ్లి కుదిరిందిరా. మే పదహారున పెళ్లి, అంది అమ్మ.

హమ్మయ్య అనుకుని, "నాకు గుడ్‌న్యూస్ ఏంటే, దానికి పెళ్లి కుదిరితే!"

"అదేలేరా, అందరికి మంచిదే కదా!"

అసలు ఈ 'గుడ్‌న్యూస్' అనే పదప్రయోగమే నాకు నచ్చదు. దానికో కాగడాలాంటి కారణం ఉంది. ఒక అరడజన్ రింగులు వేసుకుంటే...

ఆ రోజుల్లో, నా ఎంసీఏ స్నేహితురాలు సంధ్య హైదరాబాద్‌లోనే ఉండేది. మా ఆఫీస్‌కి దగ్గరే వాళ్ల ఇల్లు. రెండేళ్ల క్రితమే పెళ్లయ్యింది. పెళ్లయ్యాక సంధ్య ఉద్యోగం, సద్యోగం ఏమి చెయ్యలేదు. అప్పుడప్పుడు వాళ్లింటికి లంచ్‌కూ డిన్నర్‌కూ వెళ్లేవాడిని గాబట్టి సంధ్య వాళ్ల ఆయన కిరణ్ కూడా బాగానే పరిచయం. ఎప్పుడైనా సంధ్య సాయంత్రం మా ఆఫీసుకి వస్తే ఏ కాఫీడేకో, బేకరికో వెళ్లేవాళ్లం. కిరణ్‌కి చెబితే అయిష్టంగానే ఒప్పుకోనేవాడు అని ఒకసారి చెప్పింది.

ఒక ఆదివారం సాయంత్రం ఫోన్ చేసింది.

మంచి ఉత్సాహంగా "నీకో గుడ్‌న్యూస్" అంది.

నాకు గుడ్ న్యూస్ అయితే ముందు సంధ్యకి ఎలా తెలిసింది అబ్బా అని తెగ ఆశ్చర్యపోతూ, త్వరగా చెప్పు అన్నా.

కొద్దిగా సిగ్గుపడుతూ "I am going to have baby in 6 months time" అంది.

నిజం చెప్పాలి అంటే అది విని కొద్దిగా బుర్ర తిరిగి, వాళ్ల ఆయనికి చెప్పినట్టు చెప్పింది ఏమిటి రా అనుకున్నా.

తర్వాత తెలిసింది ఏంటి అంటే, ఆ ఫోన్ చేసినప్పుడు ప్రక్కనే వున్న కిరణ్‌కి కూడా అలాగే అనిపించి, వాళ్లిద్దరి మధ్య కొద్దిపాటి డిస్కషన్ కూడా జరిగింది అని. అప్పటినుంచి ఎప్పుడు కిరణ్‌ని కలిసినా నన్ను కొద్దిగా అనుమానంగా చూస్తున్నట్లు నాకు అనిపించేది.

అందువలన, ఎవడికి పడితే వాడికి, ఏది పడితే అది 'నీకో గుడ్ న్యూస్' అని చెబితే వాడికి, మీకు కూడా బాగా బాడ్ న్యూస్ అయిపోవచ్చు.

ఏమంటారు?

# శ్రద్ధాంజలి

## శాస్త్రీయ, లలిత సంగీతగాయని
## వింజమూరి అనసూయాదేవి



ప్రముఖ సంగీత దర్శకురాలు, శాస్త్రీయ లలిత సంగీత గాయని వింజమూరి అనసూయాదేవి (99) అమెరికాలోని హ్యూస్టన్‌లో మార్చి 23న కన్నుమూశారు.

1920 మే 12న కాకినాడలో జన్మించిన అనసూయాదేవి, ప్రఖ్యాత కవి దేవులపల్లి కృష్ణశాస్త్రికి మేనకోడలు. ప్రముఖ గాయని వింజమూరి సీతాదేవి సోదరి అయిన అనసూయాదేవికి ఐదు గురు సంతానం ఉన్నారు. జానపద గేయాలు రాయడంలో, బాణీలు కట్టడంలో, పాడడంలో అనసూయా దేవి ప్రావీణ్యం సాటిలేనిది. ఆలిండియా రేడియో ద్వారా తెలుగు జానపద గీతాలకు ఆమె ప్రాచుర్యం కల్పించారు. బాల మేధావి అయిన అనసూయ పాట ఆమె ఎనిమిదవ ఏటనే రికార్డ్ అయింది. ఆమె సంగీత దర్శకురాలిగా, రచయితగా, హార్మోనియం వాద్య కళాకారిణిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు గడించారు. తొమ్మిదవ ఏటనే జానపదాలకు, భావగీతాలకు బాణీలు కట్టి ప్రాణప్రతిష్ట చేసిన అపర బ్రహ్మ. మేనమామ కృష్ణశాస్త్రి రచించిన 'ప్రభాత ప్రాంగణాన' గీతాన్ని ఒకే రోజు ఆరు వేదికల్లో ప్రత్యక్షంగా పాడిన దివ్యగాయని. గాంధీజీ సమక్షంలోనూ అనసూయ గీతాలాపన చేశారు.

ఆమె రాసిన భావగీతాలు, జానపద గేయాలు అనే రెండు పుస్తకాలను వింజమూరికి 90 సంవత్సరాలు నిండిన సందర్భంగా చెన్నైలో 2008 ఏప్రిల్ 12న జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. వీటితో పాటు ఆమె జానపద సంగీతం మీద దాదాపు ఏడు పుస్తకాలను రాశారు. 1977 లో ఆమె సేవలను గుర్తించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ, డాక్టరేట్‌లతో సత్కరించింది. అమెరికాలో జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా వింజమూరి అందుకున్నారు. ప్యారిస్‌లోనూ ఆమెకు 'క్వీన్ ఆఫ్ ఫోక్' అనే బిరుదును ప్రదానం చేశారు.

అనసూయాదేవి తెలుగులో 'బంగారుపాప', 'అగ్గిరాముడు', 'కనకదుర్గ మహత్యం', 'పెంకి పెళ్లాం', 'ఒక ఊరి కథ', తమిళంలో 'పంజికోట వాలిబన్' తదితర చిత్రాలకు సంగీతం అందించారు.

స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, సమక్షంలో పాడిన అనుభవం ఆమె సొంతం. దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన దేశభక్తి గీతం 'జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్యధాత్రి' పాటకు బాణీ కట్టింది అనసూయాదేవే.

తొమ్మిది దశాబ్దాలు పూర్తయినా కూడా కూడా పసి పిల్లలకు ఉండే ఉత్సాహం పోగొట్టుకోని చిన్ని శిశువు వింజమూరి అనసూయాదేవి. ❃

*Youth Section*

# My Journey Through Medical School

*Pooja Dhavala*
5th year MBBS



So, I'll start off by formally introducing myself. My name is Pooja Dhavala and I'm currently a final year medical student at Kings College London. I'll be graduating this July after what feels like a very quick 5 years. I wanted to share a few of my university experiences with you all so here I am.

Right from quite a young age I'd say, going into the medical field was always something that truly interested me. I would imagine myself wearing a fancy white coat and saving lives with a magical touch of my stethoscope against the patient's chest! How incredibly fascinating! I had my naanamma and ammamma often tell me "thalli, nuvvu peddha ayyaaka medicine chadhivi oka manchi doctor ayyi maa health ni nuvve chusukovali amma" and of course me being a buddhimanthuraalu I promised them exactly that. 10 years later, there I was checking my emails to see if there were any updates regarding my medical school applications. A message from Kings college London had come through and I felt my heart thumping hard against my chest. The very next minute I was downstairs screaming ecstatically to my parents and sister about my offer letter and we were jumping for joy. First doctor-to-be in a family of engineers.

The first 2 years of university consisted mainly of lectures based on physiology, anatomy of the human body and pathophysiology of various diseases and conditions. The volume of content was a massive jump from school. You can no longer just study a week before exams and expect to pass. No no, you had to put in your blood, sweat and tears to pass with an average score. Those amazing images about university life being like 'Happy days' - especially after hearing my parents' university life soon began to dissipate, and I started to see the reality of it all. You go from being one of the best academic students in your school to being surrounded by highly intelligent students who can balance their endless hours of studying with their page-long list of extracurricular activities and social life. Definition of a perfect student? I started to get thoughts about whether medicine was the right career path for me. "What if I did a degree that focussed on maths and physics? I should've just done engineering man! I could've graduated in 4 years with a masters and I would be having an office job- living the 9am -5 pm life!" … *sigh*.

Coming into clinical medicine (3rd, 4th and 5th year), my opinion began to change slowly. A lot of our learning stemmed from talking to patients on hospital wards and receiving bed-side teaching given by doctors. As cliché as it sounds, hearing patients tell me why they came into hospital and their life stories in general was something I really enjoyed and felt privileged about. In contrast to our speaking/ practical exams, I was able to converse with them freely with no time ticking away. Carefully listening to their concerns, picking up on their cues and just speaking in a friendly tone I felt were the key principles to building a good rapport with them. I would leave for home with a sense of satisfaction waiting to tell my family about how my day went by. Things were beginning to fall in place and I felt like I was finally getting into my element.

The next part of my journey involves me embarking on an elective placement in India. I'm really looking forward to experiencing working in a new environment and being able to speak to patients in Telugu! As of now the field of Obstetrics and Gynaecology is what I'm drawn to, but I still have many years ahead of me to decide what specialty I want to focus on.

All the talks you hear about medicine being a tough course are spot on. Of course, there are long shifts, night shifts, on-calls and angry patients, but having a good network of people who continuously support you makes all the difference! Looking back at the past few years, some of my best moments revolve around the close friends I made (who can probably recite my whole life back to front)!

A little note of appreciation for my family; Thank you dad for all the pick-ups and drop offs to the train station, thank you mom for all those times you have hand-fed me (everyday) and thank you chelli for helping me out with my last-minute essays (you will always be the mature medical student out of the both of us haha). Love you guys.

## Friends

*Eliana Massey*
*9 years*

*Friends are Rad*
*Friends are Mad*

*Friends are a Mystery*
*Friends are History*

*Friends are Tight*
*Friends are Bright*

*Friends are Fighters*
*Friends are Biters*

*But most Friends are Supporters*
*And they make you Happy*



## Sometimes

*Eliana Massey*
*9 years*

*Sometimes I say Hi*
*Sometimes I say Bye*

*Sometimes I say Go*
*Sometimes I say No*

*Sometimes I Sleep*
*Sometimes I Weep*

*Sometimes I am Sad*
*Sometimes I am Mad*

*But I always SMILE*

# ACHIEVEMENTS



**Sejal Bobba** is 11 years old, currently studying in year 6 and is a class councillor at Marish Primary School, Langley. He had been accepted for admission into Year 7 at Queen Elizabeth's School, Barnet after achieving top marks in the school's entrance test. Sejal had represented his school this year at the St John's Beaumont maths challenge, a prestigious annual academic event, competing against 52 teams from different schools and came at 2nd place- an outstanding result. Sejal has a passion for music and is pursuing his grade 5 exam in Piano. Besides this, he has several hobbies: reading books, learning about history, playing cricket and watching Telugu movies. Sejal enjoys his weekly chess competition with his brother Pothan.



**Ritvik Vuppala** is 11 years old, studying year 6 in the Clarendon Primary School, Ashford. He secured seat in prestigious Wilson's School, Sutton. Ritvik loves to read books and play tennis



**Rajashree Murki** is a 2nd year medical student at UCL. She is pursuing her degree in Medicine (MBBS, BSc) with a cohort size of 320. Next year she is going to be doing an intercalated BSC in Cardiovascular Sciences. She says, she owes her achievements to her parents, Suresh and Madhavi Murki, who have helped her immensely for her to achieve her goals. She came from a small village, Bavupet, in Telangana which situated near Karimnagar. Until year 4, she spent her days studying at English Union High School in Hyderabad. She moved to London in early 2007 with her family, as her father was offered a job in central London. She continued her studies by attending Alexandra Junior School in Hounslow. She went to Lampton School, from the years 2009 - 2016. In the summer of 2014 (Yr 11), she achieved 8A*s and 2As and decided to further education by studying her A-levels, at Lampton Sixth Form. In 2016 (Yr 13), she applied to study medicine at universities based in London. She received conditional offers. Her first choice was UCL, and King's College London was her second. The conditional offer from UCL stated that if she achieved the grades A*AA, her place at medicine would be secured likewise King's College London's offer consisted of AAA. After relentless and demanding months, she successfully obtained A*A*A* and her place at UCL was confirmed. In 2017, she started her studies as a medical student at UCL. She says, she found her first year quite difficult because she had to change her methods of learning and had to adapt to the way university works. However, she sat her 1st year medicine exams in May 2018 – When she received her results, she says, she was completely shocked. She got 3rd prize for overall performance - The Paraskevaides, Brookes and Windham Baring Prize which rewarded her with £300. In her 2nd year, she was chosen for the Wolfson scholarship which will fund £5000 towards her BSc research project in the 3rd year. She is so grateful and humbled to have an amazing family who have supported her through out her academic journey for her to reach up to these remarkable heights.



**Sahana Pabathi** is 11 years old, and is currently studying at Uplands Manor Primary School, Birmingham. Recently she was offered a place at King Edward VI Camp Hill School for Girls in Birmingham, after writing the eleven plus entrance exam for various secondary schools. She offered in all the best schools including a heavy discount from UK's top independent school (KEHS). Her hobbies include playing musical instruments, including the flute and piano, as well as reading books more importantly she relaxes watching videos on a tablet. She enjoys spending time with her friends, and creating art pieces in her free time. We and all of her teachers have praised her as being diligent and exceptional.



## ఊరి తడి

వఝల శివకుమార్

మెడచుట్టూ మూలవాగు నగ
సిగపువ్వు గుడిచెరువు
వాడ వాడల గుళ్లు వాసిగ దేవతలు
రాజన్న కొలువైన రాజ్యం
సబ్బండవర్ణాల పబ్బతులు
తీరొక్క మొక్కులు తీరైన సేవలు
గుండంల సరిగంగలాడిస్తూ
గుడిచుట్టూ మూగకోడెలా తిరిగిన బాల్యం
గుడిమీది రాగిచెట్టూ గుళ్లో ఆకాశమల్లె
గంపెడేసి కలలు పోగేసుకున్న గతం
మంటపాలు మునిగే నీళ్లూ, మత్తడి దుంకుళ్లు
మాలగడ్డ ఈతలూ మామిళ్ల భోజనాలూ
వరమిస్తే గోకుల్ టాకీస్ సినిమా
జరమొస్తే సుబ్రమణ్యం కషాయం

జంగుకిడిసిన గోద పరుగు
భద్రయ్య బడి నుంచి పెద్దబడి దాంక
సాగిన చదువు సంకనెక్కిన బరువు
తిప్పూరం సవుడు పొలం తిప్పలు
నక్కిదువ్వ ఆటైన ఎవుసం
బడికీ చేనుకూ మధ్య నాన్న
కీళ్లు అరిగిన 'ఫిలిప్సు' సైకిల్

ఊరంటే బతుకును శృతి చేసిన
తమ్మళిసొన్నాయి చప్పుడు
మాటకు మంత్రశక్తినిచ్చిన గాలి గంధం
మాయమర్మం చూపిన తీర్థాల శివరాత్రి
బతుకు భయాల మీద సిగమూగే
శివపార్వతుల గంటగయాసూలాల మోత
బద్దిపోచవ్వకిచ్చిన కోడిపిల్ల గిలగిల
నాంపల్లి గుట్ట జారుడుబండ తత్వ విచారం
మనాది మాలిమైన ఆప్తుల ప్రేమ
మిత్రుల సాహచర్యం

సమస్త వృత్తుల సమిష్టి జీవన లయ
పోరాటస్పృహ నిచ్చిన
పోరుబాటల దారి దివిటీ

నాదైన నడకకు
ఊపిరి పోసిన ఊహల ఉయ్యాల
పన్నెండేళ్లకే పద్యంజేసి
అక్షరయానం నేర్పిన ఆదిగురువు

ఊరిప్పుడు మిగిలిన యాది
ఆవిరైన కన్నీటిపొర
వేడినిట్టూర్పుల బోరింగు గొంతు, కేబుల్ గంగ
అభివృద్ధి తంత్రాల క్రింద
పెచ్చరిల్లుతున్న పునాది
జారవిడుచుకున్న తొలివాక్యం సోయి
కన్న పేగుల మధ్య తల్లి పరాయితనం
అడగ నేర్పిన మట్టి
పానం బోసుకోవాల్సిన ఆరాటం

# Pappadums

## Indian Fine Dining Restaurant

- Contemporary Riverside Location
- North Indian Cuisine and
- Exotic Regional Dishes
- Function Room
- Light Business Lunches
- Home Delivery
- Takeaway  Service available









Ferry Lane, Ferry Quays
Brentford TW8 0BT

**Tel: 020 8847 1123**

**www.pappadums.co.uk**




SAKTHI

Cash & Carry

Specialists in

INDIAN AND SRILANKAN

GROCERIES

245-247 High Street North,
Manor Park, London, E12 6SJ
Phone: 020 8471 4713 / 5577

639-643 Cranbrook Road,
Ilford Gants Hill, IG2 6SX
Phone: 020 3876 7999